తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

శనివారం 27.12.2025 | సంపుటి : 12 సంచిక : 158 | పేజీలు : 12 వెల : రూ. 4/-

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698






## రైతు భరోసా కొనసాగుతుంది

- పథకాన్ని నిలిపివేయలేదు
- ఆ దుష్ప్రచారాన్ని నమ్మొద్దు
- ఖండించిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో రైతు భరోసా పథకాన్ని నిలిపివేస్తున్నారంటూ సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతోన్న ప్రచారాన్ని ప్రభుత్వం ఖండించింది. ఇందులో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఇలాంటి వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం, దురుద్దేశంతో కూడినవేనని పేర్కొంటూ తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. "రైతు భరోసా కింద తెలంగాణలో దాదాపు 65 లక్షల మందికి పైగా రైతులు లబ్ధి పొందుతున్నారు. ఈ పథకాన్ని ప్రభుత్వం నిలిపివేయడంలేదు. ప్రస్తుతం సంబంధిత జిల్లా కమిటీలు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూసేందుకు క్షేత్రస్థాయి వెరిఫికేషన్ నిర్వహిస్తున్నాయి. అలాగే, ఆర్థిక శాఖ సైతం లబ్ధిదారులకు చెల్లింపులు చేసేందుకు వారి జాబితాను సిద్ధం చేసి తిరిగి తనిఖీ కూడా నిర్వహిస్తోంది. రైతు భరోసా నిలిపివేస్తున్నారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. ఇది లబ్ధిదారులను తప్పుదోవ పట్టించేదిగా ఉంది" అని పేర్కొంది. "వాణిజ్య వినియోగంలో ఉన్న భూములకు సంబంధించి రైతు భరోసా ప్రయోజనాలు పొందుతున్న వారిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ఆచార్య

మిగతా 2లో..



# ఢిల్లీలో సీఎం రేవంత్ పర్యటన

నేడు కీలక భేటీలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

**సీడబ్ల్యూసీ సమావేశం, కార్పొరేషన్లు, నామినేటెడ్ పోస్టుల భర్తీ,బోర్డులు, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై అధిష్టానంతో చర్చించే అవకాశం**

- దేశ రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతంపై సమాలోచనలు
- ఉపాధి హామీ చట్టం పేరు మార్పుపై పోరాట కార్యాచరణ
- ఢిల్లీకి చేరుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి
- రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, పాలనపై అధిష్టానానికి నివేదిక అందజేత

హైదరాబాద్, డిసెంబర్ 26 (జనంసాక్షి) : దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు తదితర అంతర్గత అంశాలపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) నేడు కీలక భేటీ కానుంది. ఢిల్లీలో కొత్తగా నిర్మించిన ఏఐసీసీ కార్యాలయం 'ఇందిరా భవన్' వేదికగా ఉదయం 10:30 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుండగా.. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరగనున్న మీటింగ్‌లో దేశవ్యాప్త రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతంపై చర్చించనున్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి

మిగతా 2లో..



మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మొదటి వర్ధంతి సందర్భంగా జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో

# తెలంగాణకు అన్యాయం



- ఎదురొడ్డి పోరాడాలి
- ప్రభుత్వంపై సమరశంఖం మోగిద్దాం
- నిధులు, నీళ్లు, నియామకాలపై మళ్లీ పోరు

- పాలమూరు-రంగారెడ్డికి అన్యాయంపై నిలదీద్దాం
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభలు
- ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రంలో బీఆర్ఎస్ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం

**గజ్వేల్(జనంసాక్షి):** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు సమరశంఖం పూరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయిన నేపథ్యంలో, మళ్లీ 'నీళ్లు-నిధులు-నియామకాలు' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచే సమరం పూరించాలని చూస్తున్నట్లుగా తెలుస్తోంది. శుక్రవారం ఎర్రవల్లిలోని తన నివాసంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల ముఖ్య నేతలతో ఆయన సుదీర్ఘంగా సమావేశమై పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేశారు. ప్రధానంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ నీటి కేటాయింపు లకు అంగీకరించడం ద్వారా దక్షిణ తెలంగాణ రైతాంగానికి తీరని అన్యాయం చేస్తోందని కేసీఆర్ మండిపడ్డారు. ఈ అన్యాయాన్ని ఎండగట్టడమే కాకుండా, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచడానికి మూడు ఉమ్మడి జిల్లాల్లో మూడు భారీ బహిరంగ సభలను నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగిలో ఒక సభను, నల్గొండ జిల్లాలోని దేవరకొండ లేదా కొండమల్లేపల్లిలో రెండో సభను, మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యంత భారీ స్థాయిలో మూడో సభను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.రాబోయే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే

మిగతా 2లో..

## బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులను ఖండించిన భారత విదేశాంగశాఖ ప్రతినిధి

హింసాత్మక ఘటనలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోందని : రణధీర్ జైస్వాల్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో అస్థిర పరిస్థితులు నెలకొన్నాయి. ఆ దేశంలో మైనార్టీ ప్రజలను లక్ష్యంగా చేసుకొని జరుగుతోన్న హింసాత్మక ఘటనలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం

మిగతా 2లో..



## హెచ్-1బీ ఇంటర్వ్యూల ఆకస్మిక రద్దు సరికాదు

- అంశాన్ని అమెరికా దృష్టికి తీసుకెళ్లాం
- జాప్యంపై అనేక ఫిర్యాదులు అందాయి
- విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** అమెరికా హెచ్-1బీ వీసా అపాయింట్‌మెంట్ల షెడ్యూలింగ్‌లో జరుగుతున్న విపరీతమైన జాప్యం, ఆకస్మిక రద్దులపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది.

మిగతా 2లో..



# ప్రశ్నిస్తే బూతులు తిడతారా?

రేవంత్ పేమెంట్ కోటా ముఖ్యమంత్రి

- ఢిల్లీకి సంచులు మోయడం కాదు
- దమ్ముంటే హామీలు అమలు చేసి చూపండి
- రెండేళ్లుగా రాష్ట్రంలో కూల్చివేతలు, పేల్చివేతలు
- బీఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు?
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

**హైదరాబాద్(జనంసాక్షి):** కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు

మిగతా 2లో..

# అది మీరు నేర్పిన విద్యే..



## రేవంత్ పేమెంట్ కాదు.. మెరిట్ కోటా సీఎం


- కేటీఆరే మేనేజ్‌మెంట్ కోటా మంత్రి
- కేసీఆర్ పిట్టకథలు చెప్పి రాష్ట్రాన్ని సర్వం దోచుకున్నాడు
- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌లో ప్రజలు బుద్ధి చెప్పారు
- కేటీఆర్ ఇకనైనా విమర్శలు మాని నిర్మాణాత్మకంగా పనిచేయాలి
- ఎంపీ చామల ఎద్దేవా

**హైదరాబాద్(జనంసాక్షి):** రేవంత్ రెడ్డి మెరిట్ కోటాలో సీఎం అయితే... నువ్వు మేనేజ్‌మెంట్ కోటాలో రాజకీయాల్లోకి వచ్చావంటూ కేటిఆర్‌ను ఉద్దేశించి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. అదే కోటాలో వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే అయి.. మంత్రి అయ్యావంటూ వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా జడ్పీటీసీ, ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా గెలిచి.. ప్రస్తుతం సీఎం అయ్యారని వివరించారు. మెరిట్ కోటా,పేమెంట్ కోటా, మేనేజ్‌మెంట్ కోటా ఎవరిదో తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి అయిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ఎప్పుడు అధికారం తమకే ఉంటుందని బీఆర్ఎస్ హయాంలో నియంత

మిగతా 2లో..

ఫోన్ ట్యాపింగ్ కేసులో..

# ఆరా మస్తాన్ విచారణ



## రెండోసారి విచారించిన 'సిట్' అధికారులు

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో భాగంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, 'ఆరా' పోల్ స్ట్రాటజీస్ సంస్థ వ్యవస్థాపకుడు ఆరా మస్తాన్‌ను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక దర్యాప్తు బృందం శుక్రవారం విచారించింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన నూతన సిట్ ఈ విచారణ ప్రారంభించింది. ఈ విచారణ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే రెండు సార్లు పోలీసులు ఆరా మస్తాన్‌ను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈసారి విచారణలో భాగంగా ఆయన గతంలో ఇచ్చిన స్టేట్‌మెంట్లను తిరిగి పరిశీలించి, కన్ఫర్మేషన్ కోసం అదే ప్రశ్నలను మరోసారి అడిగినట్లు తెలుస్తోంది. సిట్ అధికారులు 2020 సంవత్సరం నుంచి ఆరా మస్తాన్ వివిధ కీలక రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో మాట్లాడిన ఫోన్ కాల్స్ రికార్డింగ్స్‌ను సమగ్రంగా పరిశీలించారు. ఈ కాల్ డేటా ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందా? జరిగితే ఎవరి ఆదేశాల మేరకు జరిగింది? అనే అంశాలపై సిట్ అధికారులు దృష్టి

మిగతా 2లో..

## జలాంతర్గామిలో ప్రయాణించనున్న రాష్ట్రపతి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించనున్నారు. డిసెంబరు 28న కర్ణాటకలోని కర్వార్ హార్బర్ నుంచి సీ సార్టీ చేయనున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం రాష్ట్రపతి భవన్ ప్రకటించింది. శనివారం నుంచి నాలుగు రోజుల పాటు ఆమె గోవా, ఝార్ఖండ్, కర్ణాటకలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలోనే జలాంతర్గామిలో ప్రయాణించనున్నారు. రెండు నెలల క్రితం కూడా

మిగతా 2లో..



# వికసిత్ భారత్ జెన్-జీతోనే సాధ్యం

**వారు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారు: ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** జెన్ జీ యువత ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వారి సామర్థ్యాలు, క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో వికసిత్ భారత్ లక్ష్యాన్ని నెరవేరుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎవరు చిన్న, ఎవరు పెద్ద అనే విషయాన్ని వయసు నిర్ణయించదని.. మనం చేసే పనులు, సాధించే విజయాలే నిర్ణయిస్తాయని అన్నారు. చిన్న వయసులో కూడా ఇతరులు మన నుంచి ప్రేరణ పొందేలా అనేక పనులు చేయవచ్చని 'ప్రధా నమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమానికి హాజరైన బాలలకు ప్రధాని సూచించారు.తాత్కాలికంగా వచ్చే ఆకర్షణలు, పాపులారిటీకి లొంగిపోకుండా..దేశాభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తుల జీవితం నుంచి మంచి విషయాలు నేర్చుకోవాలని

మిగతా 2లో..

## ప్రపంచ చరిత్రలోనే ఓ మైలురాయి

- కనీవినీ ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మ మహా జాతర
- శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా గద్దెల పునర్నిర్మాణం
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు
- ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..
- ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు
- ఆలయ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం
- పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం
- 30 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంధాల్లోని విశేషాలకు శిల్ప రూపం
- అధికారులతో కలసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

3లో..

# సాహస బాలలకు బాల పురస్కార్

**రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న చిన్నారులు**

**క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి పురస్కారం**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు. ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను

మిగతా 9లో..



## పర్యావరణవేత్తలే పరిష్కారం కనుగొనాలి

**ఢిల్లీ కాలుష్యంపై సుప్రీం చీఫ్ జస్టిస్ ఆందోళన**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. శుక్రవారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచిక ప్రమాదకర స్థాయిలో నమోదైంది. అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగా నమోదయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని నగరంలో తీవ్ర కాలుష్యంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలుష్య సంక్షోభానికి పర్యావరణ నిపుణులు సమర్థవంతమైన పరిష్కారాన్ని కొనుగొంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఓ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. 'ఢిల్లీని పీడిస్తున్న వాయు కాలుష్య సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ఉపశమనం కలిగించే విధానాల కంటే.. దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు అవసరం. ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారుతున్న ఈ వాయు కాలుష్య సమస్యకు నిపుణులు పరిష్కారం కనుగొంటారని నాకు నమ్మకం ఉందని అన్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శుక్రవారం ఉదయం రాజధాని నగరంలో గాలి నాణ్యత గణనీయంగా క్షీణించింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో

మిగతా 2లో..

## మైనర్లకు సోషల్‌మీడియా నిషేధాన్ని పరిశీలించండి

కేంద్రానికి మధురై బెంచ్ సూచన

2లో..

## ఎయిర్ ప్యూరిఫైయర్లపై జీఎస్టీ తగ్గిస్తారా? లేదా?

కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు 10 రోజుల గడువు

జనంసాక్షి www.janamsakshi.org | శనివారం 27.12.2025

# బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులను ఖండించిన భారత విదేశాంగశాఖ ప్రతినిధి

చేసింది. "అతివాద శక్తులు కొనసాగిస్తోన్న ఇలాంటి చర్యలను ఖండిస్తున్నాం. రాజకీయ హింస, మీడియా ప్రచారం అని చెప్పి ఆ ఘటనలను మేం విస్మరించలేం" అని విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు యువ నాయకుడు, ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యతో ఇటీవల బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఆ ఘర్షణల్లోనే బంగ్లాదేశ్‌లోని మయమన్‌సింగ్ జిల్లాలో 25 ఏళ్ల దీపూ చంద్ర దాస్‌పై మూకదాడి, హత్య జరిగింది. అది మరవకముందే మరో మైనారిటీ యువకుడిని గ్రామస్థులు కొట్టి చంపారు. రాజ్‌బరి జిల్లా పంగ్షా సర్కిల్‌లో బుధవారం రాత్రి ఆ ఘటన చోటుచేసుకుందని స్థానిక మీడియా వెల్లడించింది. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున అతడు మృతి చెందాడు. ఈ ఘటనలకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతారని భావిస్తున్నట్లు జైస్వాల్ వెల్లడించారు.

ఆర్థిక నేరగాళ్లను వెనక్కి రప్పించేలా..

బ్యాంకులకు రూ. వేల కోట్లు మోసగించి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరగాళ్లను వెనక్కి రప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని జైస్వాల్ వెల్లడించారు. ఆర్థిక నేరగాళ్లు విజయ్ మాల్యా, లలిత్ మోదీ ఒక ప్రైవేట్ పార్టీలో పాల్గొన్న వీడియో ఇటీవల నెట్టింట్లో చక్కర్లు కొట్టింది అందులో వారు భారత్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ.. వారిని వెనక్కి రప్పించేందుకు ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందని పునరుద్ఘాటించారు.

# అది మీరు నేర్పిన విద్యే..

పాలన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని రేవంత్ రెడ్డి ఓడించి ఇంటికి పంపారని చెప్పారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేతిలో మీకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఛాలెంజ్ స్వీకరించాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఐరెన్ లెగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అభివర్ణించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీకి గుండుసున్నా వచ్చిందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో తాను ఏదో పొడిచానని చెప్పుకున్న కేటీఆర్‌ను కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారని గుర్తు చేశారు. పిచ్చి ఆలోచనలు మానుకోవాలంటూ కేటిఆర్‌కు ఆయన హితవు పలికారు. నిర్మాణత్మక ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించాలంటూ బిఆర్‌ఎస్ నేతలకు సూచించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకుని రావాలంటూ కేటీఆర్‌కు తెలిపారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాను కేటీఆర్ తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇవ్వాలని కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. తాను బూతులు మాట్లాడతానంటూ కేటీఆర్ అంటున్నారన్నారు. కట్టే, కొట్టే, తెచ్చే అనేది మీ కుటుంబానికి వర్తిస్తుందంటూ కేటీఆర్‌కు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను మీరు వంచించ లేదా? అని కేటిఆర్‌ను సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమకారుడి అవతారం ఎత్తి, పిట్ట కథలు కట్టి, సీఎం పదవిని అధికారాన్ని చేపట్టి.. రాష్ట్రాన్ని అప్పుల చేసి మీ కుటుంబానికి సంపద తెచ్చారని విమర్శించారు. హైడ్రా చేస్తున్న పనుల పట్ల హైదరాబాద్ నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో నాలాలను కబ్జాలు చేసి ఇళ్ళు నిర్మించారని.. దాంతో వానాకాలం వస్తే ఇళ్లనీ మునిగి ప్రజలకు ఆస్తి నష్టం వాటిల్ల లేదన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో కాలనీలు, పార్కులను కబ్జాలు చేసి దండుపాళ్యం ముఠాలా దోచుకున్నారని మండిపడ్డారు. మీరు కబ్జాలు చేసి దోచుకున్న వాటిని హైడ్రా కూల్చివేస్తుందని హెచ్చరించారు. ప్రజల కోసం హైడ్రా కూల్చివేతలు చేపడుతోందని వివరించారు. బీఆర్‌ఎస్ హయాంలో సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇళ్ళు ప్రజలకు ఇచ్చారా..? అని కేటీఆర్‌ను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం అంటే నగదు ఇవ్వడం కాదని.. మహిళలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం ద్వారా కోటి మంది మహిళలు కోటీశ్వరులు అవుతారని కేటీఆర్‌కు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సోదాహరణగా వివరించారు.

## పర్యావరణవేత్తలే పరిష్కారం కనుగొనాలి

నగరంలో ఓవరాల్ ఏక్యూఐ లెవెల్స్ 305గా నమోదైంది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచిక 390గా నమోదైంది. బవానాలో 379, నరేలా ప్రాంతంలో 356, ఆర్కే పురంలో 320గా ఏక్యూఐ నమోదైంది. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగ్గా నమోదైంది.

# మైనర్లకు సోషల్‌మీడియా నిషేధాన్ని పరిశీలించండి

### కేంద్రానికి మధురై బెంచ్ సూచన



మధురై(జనంసాక్షి): చిన్నారుల సామాజిక మాధ్యమాల వినియోగంపై మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఆస్ట్రేలియా తరహాలో 16 ఏళ్లలోపు చిన్నారులు సోషల్‌మీడియా నిషేధించే అంశాన్ని పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. ఎస్ విజయ్ కుమార్ అనే వ్యక్తి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.ఇంటర్నెట్‌లో యథేచ్ఛగా అశ్లీల చిత్రాలు లభిస్తున్నాయని, వీటిని ఎవరైనా చూసే వీలుందని పిటిషనర్ తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. ఇవి చిన్నారుల జీవితాన్ని ప్రమాదంలో పడేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా ఎవరిపడితే వారు అశ్లీల చిత్రాలు, వీడియోలు చూడకుండా సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. దీనిపై జస్టిస్ జి.జయచంద్రన్, జస్టిస్ కేకే రామకృష్ణన్‌తో కూడిన ధర్మాసనం కీలక ఆదేశాలు ఇచ్చింది. పోర్నోగ్రఫీ కంటెంట్ చూడకుండా సాఫ్ట్‌వేర్ తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడింది. అలాగే, ఆస్ట్రేలియా తరహాలో 16 ఏళ్లలోపు వారు సామాజిక మాధ్యమాలు వినియోగించకుండా నిషేధం అంశాన్ని పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. అప్పటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బాలల హక్కుల కమిషన్ దీనిపై అవగాహన కల్పించే బాధ్యతను తీసుకోవాలని ధర్మాసనం పేర్కొంది.

# ఢిల్లీలో సీఎం రేవంత్ పర్యటన



హామీ పథకం పేరు మార్పు చేయడంపై కాంగ్రెస్ తన నిరసనను వ్యక్తం చేయడంతో పాటు, భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేయనుంది. రానున్న ఎన్నికల వ్యూహాలు, వివిధ రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితులపై కూడా చర్చ జరగనుంది. ఈ పర్యటన రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.రానున్న ఐదు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల వ్యూహాలపై చర్చించనున్నారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు, 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పేరుతో జరుగుతున్న ఓట్ల తొలగింపుపై సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలోని నామినేటెడ్ పోస్టుల భర్తీ, కేబినెట్ విస్తరణ వంటి అంశాలపై పార్టీ హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉంది. సమావేశంలో రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ వంటి అగ్రనేతలు పాల్గొననున్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, పాలనపై అధిష్టానానికి నివేదిక అందజేయనున్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో తెలంగాణకు అన్యాయం

ఈ బహిరంగ సభలను ప్రారంభించాలని కేసీఆర్ నేతలకు దిశానిర్దేశర చేశారు. సంక్రాంతి పండుగ కంటే ముందే ఒక సభను నిర్వహించి, పండుగ తర్వాత మిగిలిన రెండు సభలను పూర్తి చేయాలా? లేక మూడు సభలను సంక్రాంతి తర్వాతే వరుసగా నిర్వహిం చాలా అనే అంశంపై తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ముఖ్యంగా ఈ మూడు సభలకు కేసీఆర్ స్వయంగా హాజరై ప్రసంగించబోతుండటంతో అటు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గత పదేళ్ల తమ పాలనలో చేసిన అభివృద్ధిని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పోలుస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో వెనకడుగు వేయకూడదని ఆయన నేతలకు స్పష్టం చేశారు. ఈ సభల ద్వారా దక్షిణ తెలంగాణలో బీఆర్‌ఎస్ తన పట్టును తిరిగి నిరూపించుకోవాలని చూస్తోంది.



# రైతు భరోసా కొనసాగుతుంది

జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం జర్మన్ టెక్నాలజీ సాయంతో 'శాటిలైట్ మ్యాపింగ్' నిర్వహిస్తోంది. 2024లో చేపట్టిన ఒక గ్రౌండ్ సర్వే ప్రకారం దాదాపు నాలుగు లక్షల ఎకరాల భూమి.. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టుపక్కల, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ పరిధిలో వాణిజ్య వినియోగంలో ఉంది. ఈ మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా ప్రతి లబ్ధిదారుడి వద్ద ఎంత భూమి సాగు విస్తీర్ణంలో ఉందో నిర్ధారించొచ్చు. రైతు భరోసా పొందుతున్న భూమి రియల్ ఎస్టేట్ వెంచరా?; కొండా, రోడ్డా, ఫాంహౌసా అనే విషయాన్ని ధ్రువీకరించేందుకు కూడా ఈ మ్యాపింగ్ ఉపయోగపడుతుంది. మ్యాపింగ్ ప్రక్రియ అనేది ఫీల్డ్ డేటాను రికార్డులతో ధృవీకరించడానికి మాత్రమే.రైతు భరోసా పథకం కింద గతేడాది దాదాపు రూ.8,500 కోట్ల నుంచి రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. రైతు భరోసా విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి షరతులు విధించలేదు. రైతులు రబీ/ఖరీఫ్ కాలాల్లో పంటలు పండించవచ్చు. అలాంటి వారు కూడా ఈ పథకానికి అర్హులే. ఒక సీజన్‌లో ఒకే పంట పండించిన రైతులకూ ఆర్థిక సహాయం అందిస్తున్నాం. లబ్ధిదారులందరికీ రెండు సీజన్లకు ఎకరానికి రూ.12 వేలు చొప్పున అందుతుంది.

ఏవైనా అభ్యంతరాలుంటే..

ఒకవేళ జాబితా నుంచి పేర్లు తొలగించినా, అభ్యంతరాలు ఉన్నా వివరణ కోసం రైతులు జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులను సంప్రదించవచ్చు. గతేడాది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం 90 రోజుల వ్యవధిలో పూర్తి చేయాల్సిన రైతు భరోసా పంపిణీ కార్యక్రమాన్ని కేవలం 9 రోజుల్లోనే పూర్తి చేసి రికార్డు సృష్టించింది. నిజమైన లబ్దిదారులకు నష్టం జరగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ప్రజలు ఎవరూ రైతు భరోసాపై దుష్ప్రచారాలు, అసత్య వార్తలను నమ్మొద్దు" అని విజ్ఞప్తి చేసింది.

# ప్రశ్నిస్తే బూతులు తిడతారా?



చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కళ్యాణలక్ష్మీ కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బ్జడెట్ సరిపోతుందా అని ప్రశ్నించారు. బ్యాగులు మోసి జైలుకెళ్లి.. పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు వేశారు. ఢిల్లీకి సంచులు మోసి పదవులు కాపాడుకుంటున్నాడని ఆరోపించారు. మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎక్కడపోయాయని అడిగితే నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా అంటున్నాడని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమంటే నీ లాగుల తొండలు ఇడుస్తా అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లుపొల్లు తిడతానని స్పష్టం చేశారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి ఇష్టారీతిన మొరుగుతున్నాడని అన్నారు. అమ్మ గీతమ్మ రేవంత్ రెడ్డిని కట్టేయ్.. లేదంటే ఎవరినన్న కరిచేలా ఉన్నాడని విమర్శించారు. కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రాకుండా చేస్తానని రేవంత్ రెడ్డి శపథం చేస్తున్నాడని తెలిపారు. జనవరి 1 నుంచి మహిళలకు రూ.2500 ఇస్తానని శపథం చేయాలని రేవంత్ రెడ్డికి సూచించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్‌ఎస్‌లోనే ఉంటే.. అనిల్ రెడ్డి పార్టీలో చేరినప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని అరికెపూడి గాంధీకి సవాలు విసిరారు. ఎమ్మెల్యే పేరులో గాంధీ మాత్రమే ఉందని.. కానీ చేసేది భూకబ్జాలు అని విమర్శించారు. అల్విన్ కాలనీలో సమావేశం పెడతామంటే ఫంక్షన్ హాలు యజమాని బెదిరించాడని తెలిపారు. హైదరాబాద్ చరిత్రలో ఎవరితో సంబంధం లేకుండా బీఆర్‌ఎస్‌కు జీహెచ్‌ఎంసీ కార్పొరేషన్‌ను అప్పజెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని 23 ఎమ్మెల్యేలను గెలిపించారని అన్నారు. హైదరాబాద్ వాసులందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టారని తెలిపారు. 40శాతం సర్పంచ్‌లను బీఆర్‌ఎస్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో సరైన నాయకులకు అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. స్థానిక నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో కొట్లాడి పనులు చేయిస్తామని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు గెలిస్తే కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేస్తారంటా అని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌ను ఎన్ని ముక్కలు చేసినా ఓట్లు వేసేది ప్రజలే అని అన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు భూకబ్జాలు చేస్తున్నాడని కేటీఆర్ అన్నారు. మంత్రి కొడుకుపై కేసు పెట్టిన అబీబుల్లాఖాన్‌ను బదిలీ చేశారని తెలిపారు. గన్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కూతురే స్వయంగా చెప్పిందని గుర్తుచేశారు.

## జలాంతర్గామిలో ప్రయాణించనున్న రాష్ట్రపతి

రాష్ట్రపతి ఇలాంటి సాహసమే చేశారు. రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరం నుంచి రఫేల్ లో ప్రయాణించిన సంగతి తెలిసిందే. ఇక, 2023 మే 8న ద్రౌపదీ ముర్ము అస్సాంలోని తేజ్‌పూర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానంలో విహరించారు. ఈ ప్రయాణం చేసిన రెండో మహిళా రాష్ట్రపతిగా ఆమె గుర్తింపు సాధించారు. అంతకుముందు 2009లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఇదే ఫైటర్‌జెట్‌లో గగనయానం చేశారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా 2006లో పుణె వాయుసేన స్థావరం నుంచి సుఖోయ్-30 యుద్ధ విమానంలో విహరించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరా మస్తాన్ విచారణ

సారించినట్లు సమాచారం.సిట్ అధికారుల విచారణ అనంతరం ఆరా మస్తాన్ మీడియాతో మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ తనను ఈరోజు విచారణకు రావాలని పిలిచిందని అన్నారు. అధికారుల పిలుపు మేరకే తాను హాజరయ్యానని తెలిపారు. గతంలో అడిగిన ప్రశ్నలనే మరోసారి అడిగి, తన వాంగ్మూలాన్ని నిర్ధారించు కున్నారని వెల్లడించారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను స్పష్టమైన సమాధానాలు ఇచ్చానని చెప్పుకొచ్చారు. తన ఫోన్ ట్యాపింగ్ 2020 సంవత్సరం నుంచే జరుగుతోందన్న అనుమానం ఉందని తెలిపారు. అప్పటి నుంచి తన కాల్స్, కమ్యూనికేషన్‌పై నిఘా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని విచారణలో సిట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిందని ఆరా మస్తాన్ అభిప్రాయపడ్డారు. గతంతో పోలిస్తే ఇప్పుడు విచారణ మరింత సమగ్రంగా, స్పష్టంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. నూతన సిట్ దర్యాప్తు ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ కేసు త్వరలోనే ఒక స్పష్టమైన దశకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని సిట్ అధికారులు తనకు చెప్పారని అన్నారు. తాను చట్టపరమైన పక్రియలకు పూర్తిగా సహకరిస్తానని, నిజాలు బయటకు రావాలన్నదే తన ఆకాంక్ష అని ఆరా మస్తాన్ స్పష్టం చేశారు.ఈ కేసులో సిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తోండటంతో రానున్న రోజుల్లో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశవ ఋందని రాజకీయ, న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది ఫలితం రాష్ట్ర రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# 'హెచ్-1బీ' ఇంటర్వ్యూల ఆకస్మిక రద్దు సరికాదు




వేలాది మంది భారతీయ నిపుణులు, విద్యార్థులు ఈ సమస్య వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అమెరికా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. ఢిల్లీ, వాషింగ్టన్‌లోని అమెరికా అధికారులతో ఈ విషయంపై చర్చించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా వీసా పక్రియలో నెలకొన్న అనిశ్చితి వల్ల భారతీయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా డిసెంబర్ 15 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం.. వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్ చేయాల్సి రావడం, క్షుణ్ణమైన తనిఖీల వల్ల పక్రియ నెమ్మదించింది. దీనివల్ల గతంలో కొన్ని వారాల్లో పూర్తయ్యే స్టాంపింగ్ పక్రియ ఇప్పుడు ఏకంగా 2026 వరకు రీషెడ్యూల్ అవుతున్నాయి. ఈ జాప్యం వల్ల వందలాది మంది టెక్కీలు సెలవులపై భారత్‌కు వచ్చి, తిరిగి వెళ్లలేక ఇక్కడే చిక్కుకుపోయారు. కేవలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే కాకుండా వారి కుటుంబ సభ్యులు ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు కూడా ఈ జాప్యం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. అనేక మందికి ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉండగా, విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా అయ్యే పరిస్థితి నెలకొంది. గూగుల్, ఆపిల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా తమ భారతీయ ఉద్యోగులకు వీసా స్టాంపింగ్ లేనిదే ప్రయాణాలు చేయవద్దని ఇప్పటికే అంతర్గత హెచ్చరికలు జారీ చేశాయి. అమెరికా వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమకు అనేక ఫిర్యాదులు వచ్చినట్లు భారత విదేశాంగశాఖ పేర్కొంది. ఈ అంశం అమెరికా సార్వభౌమాధికార పరిధిలోనిదే అయినప్పటికీ.. తమ ఆందోళనలను అమెరికా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. కెనడాలో గుండెపోటు కారణంగా భారత సంతతి వ్యక్తి ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఘటనపైనా భారత్ స్పందించింది. ఆయన భారత సంతతి వ్యక్తే అయినప్పటికీ.. అతడికి కెనడా పౌరసత్వం ఉందని స్పష్టం చేసింది. ఆ విషయంలో కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొంది. తీవ్ర ఛాతీనొప్పితో తన భర్తను ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ చికిత్స కోసం దాదాపు ఎనిమిది గంటలు వేచిచూడాల్సి వచ్చిందని, చివరకు ప్రాణాలు కోల్పోయారని బాధితుడి భార్య నిహారికా శ్రీకుమార్ ఆరోపించిన విషయం తెలిసిందే.

# ఆళ్లగడ్డ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- కారును ఢీకొన్న ట్రావెల్ బస్సు
- ఘటనలో నలుగురు హైదరాబాదీల మృతి

**నంద్యాల(జనంసాక్షి):** ఆళ్లగడ్డ మండలం నల్లగట్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ట్రావెల్స్ బస్సు ఢీకొని నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో వేగంగా దూసుకెళ్లిన కారు.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న సీజీఆర్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. దీంతో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మృతులంతా హైదరాబాద్ వాసులుగా తెలుస్తోంది. మృతిచెందిన వారిని గుండురావు(60), శ్రావణ్ (22), నరసింహ, బన్నీగా గుర్తించారు. తోటి ప్రయాణికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బాధితులను రక్షించి స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలిస్తున్నారు. మరోవైపు ఘటనా స్థలాన్ని డీఎస్పీ ప్రమోద్ కుమార్ సైతం పరిశీలించారు. ఈ ప్రమాదంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నలుగురు మృతిచెందడం అత్యంత దురదృష్టకరం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు తక్షణమే వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తరచూ రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్న క్రమంలో ప్రయాణికులు, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి జనార్దన్ రెడ్డి సూచించారు.

# ఐసిస్ లక్ష్యంగా నైజీరియాలో దాడులు చేస్తున్నాం: ట్రంప్

వాషింగ్టన్(జనంసాక్షి):నైజీరియా వాయవ్య ప్రాంతంలో ఐసిస్ ఉగ్రవాదులు లక్ష్యంగా అమెరికా భారీ దాడులు చేపట్టినట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. "నిరపరాధ క్రైస్తవులను దారుణంగా హతమార్చుతున్న ఐసిస్ ఉగ్రవాదులపై శక్తివంతమైన, ప్రాణాంతక దాడులు నిర్వహించాం" అని ట్రంప్ తెలిపారు. క్రిస్మస్ వేళ ఈ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.కమాండర్ ఇన్ చీఫ్‌గా నా ఆదేశాల మేరకు నైజీరియా వాయవ్య ప్రాంతంలో ఐసిస్ ఉగ్రవాదులపై అమెరికా సైన్యం ఖచ్చితమైన దాడులు చేసిందని ట్రంప్ తన సోషల్‌మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా వెల్లడించారు. ప్రధానంగా క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు ఇది తమ ప్రతిస్పందన అని తెలిపారు. రాడికల్ ఇస్లామిక్ టెర్రరిజం ఎదగడానికి తమ పాలనలో అవకాశం ఉండదని స్పష్టం చేశారు. అమెరికా సైన్యానికి ఆ దేవుడి ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు. చనిపోయినా ఉగ్రవాదులకు కూడా మెరీ క్రిస్మస్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# వికసిత్ భారత్ జెన్-జీ తోనే సాధ్యం

ప్రధాని మోదీ సూచించారు. ఏ విషయంలో అయినా అను మానాలు, సందేహాలు వచ్చినప్పుడు పెద వారిని సంప్రదించాలని సూచించారు. యువతే దేశానికి చోదక శక్తి అని.. దేశాభివృద్ధిలో రానున్న 25 సంవత్సరాలు చాలా కీలకమని పునరుద్ఘాటించారు. వారి కలలు, ఆకాంక్షలే భారతదేశ దశ, దిశలను నిర్ణయిస్తాయని అన్నారు. వాళ్ల అభిరుచులే దేశాభివృద్ధికి మార్గం చూపిస్తాయని చెప్పారు. యువత తాము సాధించే విజయాన్ని తమ విజయంగా కాకుండా దేశం సాధించిన విజయంగా భావించాలన్నారు. అదే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. యువత అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే విధంగా తమ ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.

# ఎయిర్ ప్యూరిఫైయర్లపై జీఎస్టీ తగ్గిస్తారా? లేదా?

### కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు 10 రోజుల గడువు

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఎయిర్ ప్యూరిఫైయర్లపై జీఎస్టీ తగ్గించే అంశంపై వివరణాత్మక స్పందన తెలియజేసేందుకు కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు 10 రోజుల గడువు విధించింది. దేశ రాజధానిలో గాలి నాణ్యత క్షీణిస్తున్నందున ఎయిర్ ప్యూరిఫైయర్లను వైద్య పరికరంగా పరిగణించి.. వాటిని 5శాతం జీఎస్టీ శ్లాబులోకి తీసుకొచ్చేలా ఆదేశాలివ్వాలంటూ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైన సంగతి తెలిసిందే. దీనిపై నేడు మరోసారి విచారణ జరిపిన న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వానికి ఈ ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 9వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది.నేటి విచారణ సందర్భంగా కేంద్రం తీరుపై న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఎయిర్ ప్యూరిఫైయర్ల ధర రూ.10-15వేలు ఉందని.. సామాన్యులు అంత డబ్బు పెట్టి ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నించింది. దీనిపై నిర్ణయం తీసుకోవడంలో జీఎస్టీ మండలికి ఇబ్బందేంటని ఆగ్రహం వ్యక్తం చేసింది. అనంతరం కేంద్రం తరఫు న్యాయవాది వాదిస్తూ.. పిటిషనర్ తన వ్యాజ్యంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖను ప్రస్తావించకపోవడాన్ని తప్పుబట్టారు. ఈ పిటిషన్ ద్వారా ఎవరికి ప్రయోజనం చేకూర్చాలనుకుంటున్నారో తెలియట్లేదని.. పిటిషనర్ ఉద్దేశం గురించి తెలుసుకోవడానికి అనేక విషయాలపై దర్యాప్తు చేపట్టాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు.అంతేగాక, జీఎస్టీ తగ్గింపు అంశంపై చర్చించాలంటే జీఎస్టీ కౌన్సిల్ వ్యక్తిగతంగా సమావేశమవ్వాలని.. వీడియో కాన్ఫరెన్స్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేయడం సాధ్యంవీడియో కాన్ఫరెన్స్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేయడం సాధ్యం కాదని కేంద్రం తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. దీనిపై స్పందించేందుకు సమయం ఇవ్వాలని అభ్యర్థించారు. దీంతో న్యాయస్థానం కేంద్రానికి పది రోజుల సమయం ఇచ్చింది.



# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి

- కనివిని ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్వహణ....
- శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులు...
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..
- ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..
- ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు..
- సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం..
- పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం..
- 930 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంధాల్లోని విశేషాలకు శిల్ప రూపం..



**ములుగు బ్యూరో,డిసెంబర్26(జనం సాక్షి):** ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ, నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు.4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు.శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో,వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు.పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు.పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు.సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని,తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని,నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు.జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు.చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు.ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

చరిత్రలోనే కనివీని ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తు న్నామని 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు.వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు,30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి అని వివరించారు గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

**శిలలపై ఆదివాసీల సంస్కృతి పెద్దపీట వేస్తున్నాం..**

శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా,బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారనీ, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారనీ చెప్పారు సమ్మక్క-సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు,140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు.

**పనుల వేగ పంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష..**

మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది.పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.ఏది అవసరం పడిన వెంటనే తెప్పిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాజిరెడ్డి, మైపథి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి

- టెక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**మెదక్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించాలని మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. టేక్మాల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఐపీ, ఫార్మసీ, ల్యాబ్, టాయిలెట్స్, పరిశీలించారు. వైద్యులు, అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరికి అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నామని తెలిపారు. వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మగ్దుంపురం గ్రామశివారులో మొసలి ప్రత్యక్షం!



**చెన్నారావుపేట, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** మగ్దుంపురం గ్రామ శివారులోని పంట కాలువలో శుక్రవారం మొసలి ప్రత్యక్షమైంది. అటువైపుగా వెళ్లిన కొందరు రైతులు గమనించి మొసలిని పట్టుకొని గ్రామంలోకి తీసుకువచ్చారు. వెంటనే స్థానిక ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. నర్సంపేట ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సుధాకర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ యోగిలు గ్రామానికి చేరుకొని మొసలిని పట్టుకొని వెళ్లి ఖానాపురం మండలంలోని పాకాల సరస్సులో వదిలారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకన్న, బేస్ క్యాంప్ చందు, డ్రైవర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో మహిళ మృతి!

- తల్లి మృతితో పెద్దదిక్కును కోల్పోయిన కూతుళ్లు
- లింగాపురంలో చోటుచేసుకున్న సంఘటన





**చెన్నారావుపేట, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన పల్లాటి సబిత (35) అనే మహిళ తన ఇంటి ఆవరణలో ఉన్న విద్యుత్ మోటార్ నడవకపోవడంతో నీటి లెవెల్ ను పోస్తుంది. ప్రమాదవశాత్తు విద్యుత్ మోటార్ కు ఉన్న తీగ ద్వారా విద్యుత్ ప్రసారం కావడంతో విద్యుత్ షాక్ కు గురైంది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త లింగమూర్తి, దేవిక, సహస్ర ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విద్యుత్ షాక్ తో తల్లి మృతి చెందడంతో ఇద్దరు కుమార్తెలు తల్లి మృతదేహం పై పడి రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. అసలే వీరిది రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం. కూలీ పనులకు వెళితేనే జీవనం గడిచేది. పెద్ద కూతురు దేవిక 2వ తరగతి చదువుతుంది. చిన్న కూతురు సహస్ర అంగన్వాడి సెంటర్ కు వెళ్తుంది. ఆలనా పాలనా చూసుకునే కన్నతల్లి విద్యుద్ఘాతంతో మృతి చెందడంతో ఇద్దరు కూతుళ్లు పెద్దదిక్కును కోల్పోయారు. నిరుపేద కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విమానాశ్రయం పనులు త్వరలో ప్రారంభిస్తాం

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలో విమానాశ్రయం పనులు త్వరలోనే ప్రారంభించి ఆదిలాబాద్ జిల్లా వాసుల చిరకాల ఎయిర్పోర్ట్ కల సాకారం చేస్తామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, పెండింగ్లో ఉన్న ఎయిర్పోర్ట్ (విమానాశ్రయం) నిర్మాణ పనులను త్వరలోనే పట్టాలెక్కిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక ఎయిర్పోర్ట్ మైదానాన్ని సందర్శించి, విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ, నిర్మాణ స్థలం యొక్క మ్యాపింగ్, ఇతర సాంకేతిక అంశాలను వారు ఈ సందర్భంగా అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు సంబంధించిన భూమి యొక్క సరిహద్దులు, అందుబాటులో ఉన్న విస్తీర్ణంపై అధికారులు మ్యాపింగ్ను మంత్రికి చూపించి, వివరాలను నివేదించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, ఈ విమానాశ్రయం నిర్మాణం ఆదిలాబాద్ జిల్లా ప్రజల చిరకాల స్వప్నం. ఈ ప్రాజెక్టు పూర్తి కోసం కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. తెలంగాణలోని మారుమూల ప్రాంతాలన్నింటినీ దేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధానించాలనే ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న భూసేకరణ, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభమయ్యేందుకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా ఈ ప్రాజెక్టుకు పూర్తి సహకారం ఉంటుందని ఆశిస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తే, ఈ ప్రాంత ప్రజల రవాణా, వ్యాపార అవసరాలు తీరుతాయన్నారు. ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ నిర్మాణ ప్రక్రియలో మరింత వేగం పుంజుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ విమానాశ్రయం భవిష్యత్తులో ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి, పర్యాటక రంగానికి ఊతమిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎస్పీ అఖిల్ మహాజన్, విమానాశ్రయాల అథారిటీ ఆఫ్ ఇండియాకి చెందిన ఇంజినీర్లు, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాష్ డ్రైవింగ్తో టెక్కీ మృతి

**హైదరాబాద్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** అతివేగం ఓ యువకుడి ప్రాణాన్ని బలి తీసుకుంది. నగరంలోని గచ్చిబౌలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువ సాఫ్ట్వేర్ ప్రాణాలు కోల్పోయాడు. వరంగల్ జిల్లాకు చెందిన పునీత్ యాదవ్ (23) గౌలిదొడ్డిలోని ఓ హాస్టల్లో ఉంటూ గచ్చిబౌలిలోని ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. గత అర్ధరాత్రి ద్విచక్ర వాహనంపై పునీత్, అతడి స్నేహితుడితో కలిసి గౌలిదొడ్డి నుంచి గచ్చిబౌలికి వస్తున్నాడు. అయితే పునీత్ వేగంగా బైక్ను నడపడంతో అదుపు తప్పి డివైడర్ను ఢీకొట్టింది. ఈ క్రమంలో పునీత్, అతడి స్నేహితులు కిందపడిపోయారు. బైక్ నడుపుతున్న పునీత్ యాదవ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న అతడి స్నేహితుడు మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు గచ్చిబౌలి పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని గాయపడ్డ వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే పునీత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## టీఆర్పీలో చేరిన రిటైర్డ్ ట్రెజరీ, పంచాయతీ రాజ్ అధికారులు

- టౌన్ అధ్యక్షురాలు జింక లావణ్య ఆధ్వర్యంలో చేరికలు
- కండువాలు కప్పి ఆహ్వానించిన రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు



**కరీంనగర్ (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా టీఆర్పీ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ మహిళా టౌన్ అధ్యక్షురాలు జింక లావణ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ఖజానా శాఖ కరీంనగర్ రిటైర్డ్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ భోగ భాస్కర్, పంచాయతీ రాజ్ శాఖ రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ భూమయ్య మరియు మొహమ్మద్ ఖాలీద్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరారు. వారికి ఆన్లైన్ లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసిన అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా, జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ మండల మరియు గ్రామ కమిటీల నిర్మాణం వేగంవంతం చేయాలని అన్నారు. జనవరి ఒకటవ తేదీలోపు కమిటీల నిర్వహణ పూర్తి చేయాలని, ఆ దిశగా పార్టీ శ్రేణులు ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా నూతన సభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. గత కొన్నేళ్లుగా అగ్రవర్ణాలు పెత్తనం చేలాయించి ప్రభుత్వ ఉద్యోగాలు పేదలైనటువంటి బిసిలకు దక్కకుండా కుట్రలు చేసారని ఈడబ్ల్యూఎస్ కోటా అక్రమ పద్దతిలో తయారు చేసి ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఉద్యోగాల నుంచి దూరం చేసారని మండిపడ్డారు. టీఆర్పీ పార్టీ అధికారంలోకి రాగానే మొట్ట మొదట ఈడబ్ల్యూఎస్ కోటను రద్దు చేయిస్తామని చెప్పుకొచ్చారు. ఇన్నేండ్ల అగ్రవర్ణాల పాలన బిసిలకు ఏరోజు కూడా ఎలాంటి రంగాలలోనైనా న్యాయం చేయలేదని అన్నారు. బీసీ రాజ్యాధికారం సాదించుకోవడం టీఆర్పీ పార్టీ తోనే సాధ్యమైతుందని, దానికి గాను పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులంతా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరి, బీసీ రాజ్యాధికార నిర్మాణానికి మీ వంతు కృషి చేయాలని కోరారు. మేమెంతో మాకంత అనే నినాదంతో ప్రజా క్షేత్రంలోకి పార్టీ వెళుతుందని, అగ్రవర్ణాల దోపిడీని అరికట్టేలా పార్టీ శ్రేణులు కష్టపడాలని తెలిపారు. పార్టీలో చేరిన నూతన సభ్యులు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు పార్టీ బలోపేతానికి ముందు వరుసలో ఉండాలని అఖిల్ పాషా సూచన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ, మహిళా టౌన్ ప్రెసిడెంట్ జింక లావణ్య, జిల్లా కార్యదర్శి షేక్ చాంద్ పాషా, జిల్లా మహిళ కార్యదర్శి ఇశ్రత్ శావాళి తదితరులు పాల్గొన్నారు.

## సిరాల ప్రాజెక్ట్ ద్వారా 600 ఎకరాలకు సాగునీరు అందిస్తాం

- సాగు నీటి విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**భైంసా డిసెంబర్26 (జనం సాక్షి) :** సిరాల ప్రాజెక్టు ద్వారా 600 ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ముధోల్ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శుక్రవారం సిరాల ప్రాజెక్ట్ కాలువ ద్వారా రబీ పంటకు సాగునీటిని విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భారీ వర్షాలకు గత రెండు సంవత్సరాల క్రితం ప్రాజెక్టు కట్ట తెగిపోతే, ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రాజెక్టు పునర్నిర్మాణానికి 12 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి పూర్తి చేయడం జరిగిందన్నారు. నిధులు మంజూరు చేసిన సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కృతజ్ఞతలు చెప్పారు. నిధులు మంజూరైనా ఏడాది కాలంలోనే కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడాన్ని ఆయన అభినందించారు. నియోజకవర్గంలో రైతాంగానికి సాగునీరు అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ఈ క్రమంలోనే చెరువుల నిర్మాణానికి, లిఫ్ట్ ల పునః ప్రారంభానికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమం లో ఇరిగేషన్ ఇ. ఇ. అనిల్ కుమార్ సిరాల, ఇలేగాం, దేగాం గ్రామ సర్పంచ్ లు కదం సునంద, సిరం రాజమణి శ్రీనివాస్, సిరం సుష్మరెడ్డి, చింతల్ బోరి సర్పంచ్ పండిత్ రావ్ పటేల్,మాజీ ఎంపిపి రజాక్, సీనియర్ నాయకులు సొలంకే భీంరావ్, నాయకులు కాంబ్లె సుభాష్ చంద్రకాంత్ పటేల్, బాలాజీ పటేల్, వెంకట్ రావ్ పటేల్ ఉపసర్పంచ్ లు శివాజీ,శ్రీనివాస్, గ్రామ పెద్దలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను విభజించడం కాంగ్రెస్ పార్టీ కుట్ర

- మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర



**హైదరాబాద్ (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం నూతన అక్రిడేషన్ల జారీ కోసం ఇచ్చిన జీవో నెంబర్ 252 లోని నియమ నిబంధనల ద్వారా జర్నలిస్టు సోదరులకు తీరని అన్యాయం జరుగుతుందని ఉపేంద్ర ఆందోళన వ్యక్తం చేశారు ఒక్క జీవోతో పదివేల మంది అక్రిడేషన్లకు కోత విధించేలా తీసుకువచ్చిన జీవోను వెంటనే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ జీవో ద్వారా జర్నలిస్టుల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని ఆయన అన్నారు ప్రజలకు సమాచారాన్ని చేరవే యడంలో ప్రముఖ పాత్ర పోషించే జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు గీసి విభేదాలకు పురికొల్పే నిబంధనలను ప్రభుత్వం జీవులు పొందు పరిచిందని జర్నలిజానికి రెండు కనులైనటువంటి డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టులుగా విభజించడం సరికాదన్నారు ఈ రకమైన కుట్రలతో జర్నలిస్టుల యొక్క ప్రాథమిక హక్కును కాలరాస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే కాలంలో జర్నలిస్టు సోదరులకి తెలంగాణ న్యాయవాదుల జేఏసీ ఎప్పటికీ అండగా ఉంటుందని వారి హక్కుల కోసం నిరంతరం అనుబంధంగా పోరాడుతామని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టు సోదరులకి అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన అన్నారు ప్రభుత్వం వెంటనే జీవోను సవరించకపోతే రాబోయే కాలంలో ప్రభుత్వం మెడల్వంచే విధంగా జర్నలిస్టు సోదరులతో కలిసి ఉద్యమంలో పాల్గొంటామని ఆయన అన్నారు

## పులి సంచారంతో బిక్కుబిక్కు

**భయాందోళనలో గ్రామస్తులు..!**



**సిద్దిపేట (జనంసాక్షి) :** సిద్దిపేట జిల్లాలో పులి సంచారంతో జనం బిక్కుబిక్కుంటున్నారు. సిద్దిపేట మండలం మిరుదొడ్డి, బుస్సాపూర్, తొగుట మండలం వరదరాజు పల్లి ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నటు అటవీ అధికారులు గుర్తించారు. పాద ముద్రల ఆధారంగా పులి సంచరాన్ని గమనించిన అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పులి సంచరిస్తున్న విషయం తెలియగానే ఈ ఊళ్లకు పక్కనే ఉన్న గోవర్ధనగిరి, ముత్యంపేట్, మిరుదొడ్డి మండలం అందే, కొండాపూర్ గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కొండాపూర్ గ్రామ ప్రజలకు సర్పంచ్ పులి సంచారంపైన అవగాహన కల్పించారు. రైతులు పొలాల కాడికి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తమ జీవాలను సాయంకాలం తమవెంటే ఇంటికి తోలుక రావాలని ఆయన చెప్పారు.

# సైబర్ ముప్పుల నుంచి టీజీ జెన్ కో రక్షణలో కొత్త దిశ

తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ అంటే కేవలం వెలుగులు మాత్రమే కాదు ? పరిశ్రమలు, ఆసుపత్రులు, రవాణా, నీటి సరఫరా, వ్యవసాయం, ఐటీ రంగం అన్నీ విద్యుత్ మీదే ఆధారపడి ఉన్నాయి. ఈ విద్యుత్‌ను ఉత్పత్తి చేసి రాష్ట్రానికి అందించే కీలక బాధ్యత తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (టీజీ జెన్ కో) మీద ఉంది. కానీ ఈరోజు ప్రపంచంలో ఒక నిజం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యుత్ వ్యవస్థలకు అతిపెద్ద ముప్పు ఇప్పుడు సైబర్ దాడులే. ఒక అవుటేజ్ జరిగితే ఏమవుతుంది? ఒక సైబర్ దాడి కారణంగా విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోతే.. ఆసుపత్రుల్లో కీలక యంత్రాలు పనిచేయకపోవచ్చు. నీటి సరఫరా వ్యవస్థలు ఆగిపోవచ్చు. పరిశ్రమలకు భారీ నష్టం కలగవచ్చు. ప్రజల జీవన విధానం పూర్తిగా అస్తవ్యస్తం కావచ్చు. ఇది కేవలం టెక్నాలజీ సమస్య కాదు? ఇది ప్రజా భద్రత, రాష్ట్ర భద్రతకు సంబంధించిన అంశం.



**ఈ ముప్పును ఎలా ముందే గుర్తించాలి?**
థ్రెట్ ఇంటలీజెన్స్ అంటే.. ఎక్కడి నుంచి దాడులు జరుగుతున్నాయి? ఏ విధంగా జరుగుతున్నాయి? ఏ సంస్థలు లక్ష్యంగా మారుతున్నాయి? అదే ముప్పు మనకూ వస్తుందా? ఈ సమాచారాన్ని ముందే తెలుసుకుంటే, దాడి జరిగేలోపే రక్షణ చర్యలు తీసుకోవచ్చు.

**టీ-స్పాన్ అంటే ఏమిటి? :** ఈ ముప్పు సమాచారాన్ని బాధ్యతాయుతంగా, నియంత్రితంగా పంచుకునే వ్యవస్థే టీ-స్పాన్ (తెలంగాణ సెక్యూర్ ప్రైవేట్ ఏరియా నెట్ వర్క్).

**డేటా షేరింగ్ కాదు:** గోప్య సమాచారం బయటకు పఅకాడమిక్ సంస్థలు పరస్పరం ముప్పు సంకేతాలను ముందుగానే తెలుసుకోగలుగుతాయి. మాత్రమే పంచుకునే నెట్‌వర్క్. దీనివల్ల విద్యుత్ సంస్థలు, ప్రభుత్వ విభాగాలు, అకాడమిక్ సంస్థలు పరస్పరం ముప్పు సంకేతాలను ముందుగానే తెలుసుకోగలుగుతాయి.

టీజీ జెన్ కోలో ఈ బాధ్యత ఎవరి చేతుల్లో ఉంది? టీజీ జెన్ కోలో ఈ కీలక బాధ్యతను నిర్వహిస్తున్నది. శ్రీను బానోత్, సైబర్ సెక్యూరిటీ నిపుణుడు. ఆయన మాటల్లో.. "సైబర్ భద్రత అనేది ఐటీ విభాగం పని మాత్రమే కాదు. ఇది విద్యుత్ ఉత్పత్తి నిరంతరతకు సంబంధించిన బాధ్యత." టీజీ జెన్ కోకి సంబంధించిన డిజిటల్ డొమైన్లు, నెట్‌వర్క్ వ్యవస్థలు, ముప్పు గుర్తింపు? అన్నిటిని ఒకే నియంత్రణలో ఉంచే విధంగా ఆయన పని చేస్తున్నారు.

**టీసీపీ వేవ్ ఎవరు? :** ఈ ప్రయత్నానికి సాంకేతిక మద్దతు అందిస్తున్నది టీసీపీ వేవ్? భారతదేశంలో అభివృద్ధి చెందిన, అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్న సైబర్ సెక్యూరిటీ, నెట్‌వర్క్ టెక్నాలజీ సంస్థ. టీసీపీ వేవ్ టెక్నాలజీ ద్వారా: ముప్పులు ముందే గుర్తించడం, దాడులను విశ్లేషించడం, రియల్ టైమ్‌లో స్పందించడం సాధ్యమవుతుంది.

**ఫిబ్రవరి 15 గోవాలో ఏమి జరగబోతోంది?**
ఫిబ్రవరి 15న, గోవాలోని బిట్స్ పిలానీ క్యాంపస్‌లో, దేశవ్యాప్తంగా విద్యుత్, సైబర్ భద్రత, అకాడమియా, పరిశ్రమల ప్రతినిధులు ఒకే వేదికపైకి వస్తున్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ ముప్పులపై లోతైన చర్చలు, విద్యుత్ మౌలిక సదుపాయాల రక్షణపై వ్యూహాలు, థ్రెట్ ఇంటలీజెన్స్ భవిష్యత్ రూపకల్పన జరుగనున్నాయి.

**భవిష్యత్ దిశ :** ఇది కేవలం ఒక ఈవెంట్ కాదు. ఇది ఒక సంకేతం. "విద్యుత్‌ను రక్షించాలంటే, సైబర్ ముప్పులను ముందే అర్థం చేసుకోవాలి." టీజీ జెన్ కో, సైబర్ నిపుణులు, అకాడమిక్ సంస్థలు కలిసి తీసుకుంటున్న ఈ అడుగు తెలంగాణ రాష్ట్రాన్ని భవిష్యత్తులో సురక్షితంగా ఉంచే దిశగా ఒక కీలక మైలురాయి.



**శ్రీను బానోత్**
**సైబర్ సెక్యూరిటీ నిపుణుడు, టీజీ జెన్ కో**

# అమ్మా.. విప్లవోద్యమంలో మీలాంటివాళ్ల ఆకాంక్షలూ భాగం

డిసెంబర్ 25న ఒడిషాలోని కాంథమాల్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ మెంబర్ గణేష్‌తో పాటుగా మరో ఐదుగురు మరణించారు. 2022 సెప్టెంబర్‌లో తన తండ్రి మరణించాడనే వార్త విని గణేష్ తల్లికి రాసిన ఉత్తరం ఇది. ఆయన తల్లి కూడా ఆ తర్వాత మరణించింది.

ప్రియమైన అమ్మా..

ఈ విషాద సమయం ఇలా వస్తుందనుకోలేదు. 90 సంవత్సరాల వయసులో నాన్న సెప్టెంబర్ 30, 2022న మనల్ని వదిలి వెళ్లిపోయాడనే దుఃఖకరమైన సమాచారాన్ని పేపర్లో చూశాను. నేను మిమ్మల్ని విడిచి విప్లవ పథంలో అడుగు పెట్టాక నాన్న మరణ వార్తతో నాకు నాలుగు దశాబ్దాల కిందటి విషయాలన్నీ గుర్తుకు వచ్చాయి. నీతో, నాన్నతో, మన కుటుంబసభ్యులతో, ఊళ్లో వాళ్లతో గడిపిన రోజులన్నీ నా మనసులోకి వచ్చాయి. నేను విప్లవంలోకి రావడానికి ముందు మీ అందరి ప్రేమతో, వాత్సల్యంతో జీవించడం వల్లే ఇప్పుడు ఇలా నేను ఎంచుకున్న మార్గంలో నడవగలుగుతున్నానని అనిపించినప్పుడల్లా మీ అందరి మీదా మరింత గౌరవం కలుగుతోంది. ముఖ్యంగా నాన్న నా కోసం, నా తోబుట్టువుల కోసం, మన ఇంటి కోసం ఎంతో కష్టపడ్డాడు. ఈ దేశంలో సగటు మానవులందరూ అలా జీవిస్తున్నవారే. అందులోని బాధ్యత, ప్రేమ, శ్రమ చేసే సుగుణం చాలా గొప్పవి.

చిన్నప్పుడు మా తాత పుల్లయ్య, నాయనమ్మ పెద్దమ్మ ఒడిలో ఆటలాడుకున్న రోజులు నా బాల్యమంత సజీవమైనవి. నాన్న మోటగొట్టి, పొలం, చెలక దున్ని, పెంటకొట్టివిత్తనాలు వేసి పంటలు పండించేవాడు కదా. ఆయన చేసిన కష్టమంతా నీదే. మీ ఇద్దరు కడు బీదతనంతో మమ్మల్ని సాదడానికి అప్పులు చేసి ఎన్ని కష్టాలు పడ్డారో కదా. అంత శ్రమ చేసినా ఆ రోజుల్లో మన కుటుంబమంతా పస్తులు వున్న రోజులూ ఉన్నాయి. నాకు అవన్నీ చెరగని జ్ఞాపకాలే. ఈ దేశంలో మన లాంటి ఎన్నో కుటుంబాలు అట్లా బతుకుతున్నవే. మీరు కడుపు కట్టుకొని మమ్మల్ని సాదిన తీరు నాకు ఎప్పుడూ గుర్తు వస్తుంటుంది. తల్లిదండ్రులందరూ ఎవరైనా, ఎక్కడైనా ఇట్లాగే ఉంటారని నాకు ఆ తర్వాత చాలాసార్లు అనుభవంలోకి వచ్చింది. అంత కష్టంలో కూడా మీకు భవిష్యత్‌పై గొప్ప ఆశ ఉండేది. బహుశా మన సొంత జీవితంలో మీరు చూసిన ఆశే నాకు మానవాళి మీద, ఈ దేశ చరిత్ర మీద ఆశావాదంగా మారింది కావచ్చు. అందుకే నీవూ, నాన్నా ఆ రోజుల్లో చెప్పిన మాటలు నేనెన్నటికీ మరువలేను.

ఇంటి పెద్దకొడుకుగా నాపై మీరు చూపిన అమితమైన ప్రేమ, వాత్సల్యం, నమ్మకం నన్ను నా విప్లవ పంథాలో సదా రాటుదేలుస్తున్నాయి. ఆ రోజుల్లో నేను చదువుకోడానికి మన ఊరు నుండి నల్లగొండ టౌన్‌కు వెళ్లడానికి బస్ కిరాయికి కూడా డబ్బులు లేకపోతే నీవు రెండు రోజులు నాట్ల కూలికి పొయ్యి తెచ్చి ఇచ్చిన డబ్బులతో నేను బయల్దేరాను. నేను పై చదువులు చదివి ఏదైనా కొలువు చేసి కుటుంబాన్ని సాదుతానని మీరు అందరు అమ్మనాన్నల్లాగే అనుకున్నారు. కానీ, నేను విప్లవ మార్గం ఎంచుకున్నాను. అయితే నేను ఆ బాధ్యతల నుండి తప్పుకోలేదని, సరైన దారిలోనే ఉన్నానని మీరు ఆ తర్వాతైనా అర్థం చేసుకున్నారని తెలిసి చాలా సంతోషించాను.

నేను ప్రాథమిక చదువులు చదువుతున్న రోజుల్లో తాత పుల్లయ్య తాను నలభయ్యవ దశకంలో నల్లగొండ జిల్లలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న అనుభవాలను చెప్పేవాడు. ఆ రోజుల్లో గ్రామాల్లో కొనసాగుతున్న దొరల దౌర్జన్యాలను, దోపిడి పీడనలను,



దేశీయ, విదేశీ కార్పొరేట్ సంస్థల దోపిడీ కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఈ విధానాలను వ్యతిరేకిస్తూ పోరాడుతున్న ఆదివాసుల మీద అర్ధ సైనిక బలగాలను, పోలీసు కమాండోలు యుద్ధం చేస్తున్నాయి. డ్రోన్ల ద్వారా బాంబులను గుమ్మరిస్తున్నారు. ఈ ఫాసిస్టు నిర్బంధం మూలంగా రక్తసంబంధీకులు మరణించిన సందర్భంలో కూడా మేం మిమ్మల్ని కలవలేకపోతున్నాం.

వెట్టిచాకిరీని ఆయన కళ్ళకుకట్టినట్టుగా చెప్పేవాడు కదా. ఆనాడు కమ్యూనిస్టు గెరిల్లాలను అణచడానికి నైజాం పోలీసు బలగాలు, రజాకార్ల దాడులు, నెహ్రూ, పటేల్ నాయకత్వంలోని భారత సైన్యం నల్లగొండ జిల్లాను ఎట్లా చుట్టుముట్టినవో చెప్పేవాడు. గ్రామాలలో పేదల ఇండ్ల దహనం, లూటీలు, దౌర్జన్యాలు, మహిళలపై కొనసాగించినఅత్యాచారాలు ఒక్కొక్క ఘటనను వివరంగా చెప్పేవాడు.

మన పల్లెల్లో తాతలాగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అనుభవం ఉన్న పెద్దలు ఎంతో మంది ఉన్నారని నాకు కాస్త పెద్దయ్యాక తెలిసింది. అట్లాగే ఆనాటి విప్లవ వారసత్వాన్ని, వేలాది మంది అమరుల త్యాగాలనూ ఎత్తి పడుతూ నక్సల్బరి, శ్రీకాకుళ పోరాట యోధులు కొనసాగుతున్నారని తెలుసుకున్నాను. అంతగా తాత తన పోరాట అనుభవాలతో నా మీద చెరగని ముద్ర వేశాడు.

ఆయన మాటల వల్ల నా యవ్వన కాలంలో నేను సమాజంలో జరుగుతున్న దోపిడి, అసమానతల గురించి సీరియస్‌గా ఆలోచించే అవకాశం కలిగింది. విప్లవ రాజకీయాలతో ప్రభావితమై రాడికల్ విద్యార్థి సంఘంలో సభ్యుడిగా చేరి జిల్లా కమిటీలో వుంటూ పనిచేశాను. 1981లో కాలేజీలో డిగ్రీ చదువుతూ కాలేజీ చదువులను మధ్యలో వదిలేసి, మనలాంటి పేద ప్రజల బతుకులు బాగుపడాలని, కోట్లాది పేద రైతులను, మీలాంటి తల్లి దండ్రులను, ప్రజలను దోపిడి పీడనల నుండి, మహిళలను పిత స్వామ్యం అణిచివేతల నుండి అత్యాచారాల నుండి, విముక్తి చెయ్యాలనే ఒక న్యాయమైన ఆలోచనతో విప్లవోద్యమంలోకి వెళ్లాను. నీవూ నాన్న అందించిన నిజాయితీ, శ్రమ చేసే తత్వం, తాత అందించిన పోరాట అనుభవాలు నన్ను ఇప్పటికీ నడిపిస్తున్నాయి. మీరు నేర్పిన మానవీయ విలువలు సామాజిక విలువలుగా, విప్లవ ఆదర్శాలుగా, విప్లవాచరణగా నాలో మారాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. స్వార్థం లేకుండా జీవించాలనే విలువ నా విప్లవ ప్రస్థానాన్ని నిత్యం గట్టిబరుస్తున్నాయి.

ఈ నలభై ఏళ్లలో పోలీసు బలగాలు అనేకసార్లు మన యింటిపై దాడులు చేసి మిమ్మల్ని ఇబ్బంది పెట్టినట్లు నేను తెలుసుకున్నాను. ముఖ్యంగా నాన్నను చండూర్ పోలీసు స్టేషన్ తీసుకెళ్లి నా ఆచూకి కోసం అవమానపరుస్తూ హింసించారు. నన్ను లొంగిపొమ్మని పత్రికా ముఖంగా ప్రకటించాలని నాన్నను ఎన్నోసార్లు వేధించినప్పటికీ ఆయన తలవంచలేదు. ఒక విషయంలో స్పష్టత ఉంటే ఎన్ని కష్టాలు వచ్చినా దాని కోసం నిలబడి ఉండాలనే విలువను ఆయన తన సొంత జీవితంలో పాటించాడు. నా వల్ల వచ్చిన నిర్బంధాన్ని తట్టుకొనే విషయంలోనూ కొనసాగించాడు. కార్మికులు, రైతులు, దళితుల, మహిళల విముక్తి కోసంవిప్లవకారునిగా నా కొడుకు పని చెయ్యడాన్ని గర్వంగా భావిస్తున్నానని ధైర్యంగా చెప్పేవాడని తెలుసుకొని నేను ఉప్పొంగిపోయాను. మీవంటి తల్లిదండ్రులు ఈ దేశంలో వేల, లక్షల మంది ఉన్నారు. దేశవ్యాపితంగా విప్లవోద్యమం పురోగమించడంలో మీలాంటి తల్లిదండ్రుల ఆకాంక్షలు కూడా భాగం. అలాంటి ఆలోచనలతోనే నాన్న తన తుది శ్వాస వదిలి ఉంటాడని నేను ఊహించగలను.

ఈరోజు అనేక మంది విప్లవకారులు తమ ప్రియమైన తల్లిదండ్రులను తోడబుట్టిన వాళ్లను తలచుకోవడమే తప్ప కలుసుకోలేని విధంగా దోపిడీ రాజ్యం నిర్బంధం విధించింది. విప్లవకారులను హత్య చెయ్యడానికి తహతహలాడుతూ తలలకే కాదు మేం ధరించిన ఆయుధాలకూ బహుమతులు ప్రకటించింది. అనేక కుట్రలు, కూహకాలతో దేశవ్యాప్తంగా ఆల్‌ఔట్ వార్ కొనసాగిస్తున్నది. బీహార్-జార్ఖండ్ మొదలుకొని దండకారణ్యం, ఒడిశా, తెలంగాణ వరకూ దాదాపు 7 లక్షల పోలీసు, కమాండోలు, అర్ధ సైనిక బలగాలను మోహరించి కార్పెట్ సెక్యూరిటీని విస్తరింప చేస్తూ దేశవ్యాప్తంగా విప్లవోద్యమాన్ని 2022 వరకు సమూలంగా నిర్మూలించాలని ఆపరేషన్ సమాధాన్ పేరుతో బహుముఖ దాడులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయి. పట్టణ ప్రాంతాల్లో ప్రజాస్వామిక, అభ్యుదయ, విప్లవ ప్రజాసంఘాల నాయకులపై మేధావులపై, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అణచివేత ప్రయోగిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వంతో సహా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో మిలాఖత్ అయి అర్బన్ నక్సలైట్ల పేరుతో వాళ్లను నిర్బంధిస్తున్నాయి. దేశీయ, విదేశీ కార్పొరేట్ సంస్థల దోపిడీ కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఈ విధానాలను వ్యతిరేకిస్తూ పోరాడుతున్న ఆదివాసుల మీద అర్ధ సైనిక బలగాలను, పోలీసు కమాండోలు యుద్ధం చేస్తున్నాయి. డ్రోన్ల ద్వారా బాంబులను గుమ్మరిస్తున్నారు. ఈ ఫాసిస్టు నిర్బంధం మూలంగా రక్తసంబంధీకులు మరణించిన సందర్భంలో కూడా మేం మిమ్మల్ని కలవలేకపోతున్నాం. విప్లవకారులు అమరులైనప్పుడూ, వాళ్ల రక్త సంబంధీకులు చనిపోయినప్పుడూ ఎందరో ప్రజలు, ప్రజాసంఘాల సభ్యులు కలిసి అంతిమ వీడ్కోలు పలికే సంప్రదాయం చాలా ఏళ్లుగా కొనసాగుతున్నది. నాన్నను కూడా అట్లే గౌరవంగా సాగనంపారని తెలిసి ఈ విషాదంలో కూడా సంతోషం కలిగింది. వాళ్లందరికీ విప్లవాభివందనాలు తెలియజేస్తున్నాను. ఉంటాను..

నీ బిడ్డ
**పి. హనుమంతు**
**కేంద్ర కమిటీ సభ్యుడు**
**మావోయిస్టు పార్టీ**
**15 నవంబర్, 2022**

# అమెరికా ఆధిపత్య భయాలు చైనాపై అసంబద్ధ ఆరోపణలు

**ప్రపంచ రాజకీయాలలో శక్తి (పవర్)సమతుల్యత ఎప్పుడూ ఒక దేశం ఆధిపత్యాన్ని సవాలు చేస్తే ... మరో దేశం కూడా తన శక్తిని పెంచు కునేందుకు ప్రయత్నించటం సహజం. నేడు, అమెరికాలో పెంటగాన్ విడుదల చేసిన 2025 వార్షిక నివేదికలో చైనా మిలిటరీ శక్తిని గురించి వ్యక్తమవుతున్న ఆందోళనలు ఇందుకు స్పష్టమైన ఉదాహరణ. ఈ నివేదికలో చైనా రానున్న పదేళ్లలో మరో ఆరు విమాన వాహక యుద్ధ నౌకలను నిర్మించనుందని చెబుతుంది.**

మంగోలియా సరిహద్దులో మూడు భూగర్భ ఖండాంతర క్షిపణి కేంద్రాలను ఏర్పాటు చేసి వంద క్షిపణులతో మోహరించ నుందని ఆరోపణలు చేయడం గమనార్హం. ఇవి కేవలం ఆరోపణలే కాక, అమెరికా తన మిలిటరీ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి ఇతర దేశాలలో దుష్ప్రచారం చేసే వ్యూహంగా కూడా కనిపిస్తుంది. ప్రపంచంలోని 51 విమాన వాహక మరియు హెలికాప్టర్ వాహక నౌకలలో 20 అమెరికా వద్దనే ఉన్నాయి. చైనా వద్ద కేవలం మూడు మాత్రమే ఉన్నాయి. ఇలా అమెరికా - చైనాల బలాబలాలు స్పష్టంగా ఉండగా... ఇంతటి అసమానతలలో కూడా చైనాను ముప్పుగా చూపడం అమెరికా కుయుక్తిగా కనపడుతుంది. అమెరికాను మించిన సైనిక శక్తిగా చైనా ఎదుగుతుందనే భయాలను ప్రపంచం అంతటా వ్యాప్తి చేయడమే అది పనిగా పెట్టుకుంది. ఒకవైపు తాను శక్తిని పెంచుకోవటానికి , సాకులు చూపుతూ యూరోపియన్ దేశాలకు అబద్ధాలతో కూడిన ప్రచారంతో యుద్ధానికి సన్నద్ధం కావాలని హెచ్చరికలు చెయ్యటం ప్రపంచ శాంతికి ముప్పుగా భావించాలి.

పెంటగాన్ నివేదిక ప్రకారం, చైనా తన నావల్ ఫోర్స్ ను 2035 నాటికి తొమ్మిది విమాన వాహక నౌకలకు విస్తరించాలని ప్లాన్ చేస్తుంది, ఇది ప్రస్తుత మూడు నుండి మూడు రెట్లు పెరుగుదల ఇది ఒక వైపు చైనా జాతీయ భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉంది. మరోవైపు అమెరికా ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో తన ఆధిపత్యాన్ని కోల్పోతుందన్న భయాన్ని పెంచుతుంది. చైనా నావల్ ఎక్స్ ప్యాన్షన్ వెనుక ఉన్న కారణాలు స్పష్టం: సౌత్ చైనా సముద్రంలో తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, తైవాన్ ఇష్యూను పరిష్కరించడం, అమెరికా నేతృత్వంలోని అలయన్స్‌లకు ప్రతిస్పందనగా బలోపేతం కావడానికి చైనా తన ప్రయత్నాలు తాను చేసుకుంటుంది. అమెరికా వద్ద 11 పూర్తి స్థాయి విమాన వాహక యుద్ధ నౌకలు అలాగే 9 హెలికాప్టర్ క్యారియర్లు ఉన్నాయి, చైనా మూడు మాత్రమే కలిగి ఉంది.అయినప్పటికీ ఏదో కొంపలు మునిగినట్లు అమెరికా గగ్గోలు



పెడుతుంది.

ఇండియా, బ్రిటన్, ఇటలీ వంటి దేశాలు రెండేసి చొప్పున కలిగి ఉన్నాయి. ఈ గణాంకాలు చూస్తుంటే, అమెరికా సప్త సముద్రాల్లో తన యుద్ధ నౌకలను మోహరించి ప్రపంచాన్ని నియంత్రించాలనే కోరిక స్పష్టమవుతుంది. కానీ చైనా ఎదుగుదల దీనికి అడ్డుకట్ట వేస్తుందని పెంటగాన్ ఆందోళన చెందుతుంది.

ఈ నివేదికలో అరుణాచల్ ప్రదేశ్ ను గురించిన ప్రస్తావన కూడా ఉంది, ఇది భారత్-చైనా మధ్య తంపులు పెట్టే ప్రయత్నంగా కనిపిస్తుంది. చైనా తన సరిహద్దులలో మిలిటరీని బలోపేతం చేసుకుంటుంది. ముఖ్యంగా అమెరికా ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో తన సైనిక స్థావరాలను విస్తరిస్తున్న నేపథ్యంలో. 2025లో అమెరికా జపాన్, సౌత్ కొరియా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలలో పెద్ద సైనిక స్థావరాలను కలిగి ఉంది, మరియు ఫ్రీడమ్ ఎడ్జ్ వంటి ట్రై-లేటరల్ ఎక్సర్ సైజెస్ ద్వారా తన ప్రెజెన్స్ ను బల ప్రదర్శన చేస్తుంది.

ఇది చైనా భద్రతకు ముప్పుగా పరిగణించబడుతుంది. (క్వాడ్) (అమెరికా, జపాన్, ఇండియా, ఆస్ట్రేలియా) మరియు (అమెరికా, యూకే, ఆస్ట్రేలియా) వంటి కూటములు స్వేచ్ఛాయుత నావల్ రవాణా పేరుతో చైనాను లక్ష్యంగా చేసుకున్నవే. ఇవి నాటో లాంటి మిలిటరీ అలయన్స్‌లు కాకపోయినా, వాటి ఉద్దేశ్యం చైనా శక్తిని ప్రత్యక్షంగా, పరోక్షంగా అడ్డుకోవడమే. చైనా రాయబారి లీపెంగ్‌యు వ్యాఖ్యానించినట్లు, ఇటువంటి ప్లాన్స్ జాతీయ భద్రతకు అనుగుణంగానే ఉంటాయి.


"తైవాన్ ఇష్యూ" ఈ సమస్యలో కీలకం. చైనా తైవాన్‌ను తన అంతర్భాగంగా భావిస్తుంది. యునైటెడ్ నేషన్స్ సభ్య దేశాలు గుర్తించాయి. కానీ అమెరికా, జపాన్ అవసరమైతే మిలిటరీ ఇంటర్వెన్షన్ చేస్తామని బెదిరిస్తున్నాయి. ఇక హిపోక్రసీ ఏమిటంటే పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో భారత్ ఇలాంటి ధోరణి తీసుకుంటే, అమెరికా పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తుంది. హిస్టారికల్ గా చూస్తే, వియత్నాం యుద్ధంలో అమెరికా, ఫ్రాన్స్, జపాన్ మూడు దశాబ్దాల పాటు ఉత్తర వియత్నాం మీద దాడులు చేశాయి. ఇప్పటికీ ఉత్తర-దక్షిణ కొరియాల విలీనానికి అడ్డు పడుతున్నది అమెరికానే. జపాన్ సౌత్ కొరియాలో అమెరికా తన సైనిక స్థావరాలను కలిగి ఉంది.

1971లో బంగ్లాదేశ్ విముక్తి ఉద్యమంలో భారత్ మద్దతు ఇచ్చినపుడు, అమెరికా తన సప్తమ నావల్ ఫ్లీట్‌ను బంగాళాఖాతంలోకి పంపి బెదిరించింది, కానీ సోవియట్ ఇంటర్వెన్షన్‌తో వెనక్కి తగ్గింది.

చైనా నావల్ ఫోర్స్ నేడు ప్రపంచంలో అతిపెద్దది, మూడు విమాన వాహక నౌకలు మరియు 370 ఇతర యుద్ధ నౌకలతో. ఇది ఒక దేశం మిలిటరీ సామర్థ్యాన్ని కొలిచే కొలమానంగా పరిగణించబడుతుంది. పెంటగాన్ నివేదికలో చైనా "హిస్టారిక్ మిలిటరీ బిల్డప్" అని వర్ణించడం విమర్శనీయం, ఎందుకంటే అమెరికా స్వయంగా తన న్యూక్లియర్ మరియు నావల్ ఫోర్స్‌లను విస్తరించింది.

చైనా నిర్మాణ ప్లాన్స్ గురించి ఆధారాలు లేకుండా ఆరోపించడం ద్వారా, అమెరికా తన ప్రజలను భయపెట్టి మిలిటరీ బడ్జెట్ ను పెంచుకోవాలని చూస్తుంది. ఇండియా విషయంలో కూడా ఇలాంటి ధోరణి అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్.పీ.టీ) మీద సంతకం చేయకపోవడం సరైనదే, ఎందుకంటే ఇది దేశ భద్రతకు అవసరం. కానీ అమెరికా ఇండియాను (క్వాడ్)లోకి లాగి, చైనాకు వ్యతిరేకంగా ఉపయోగిస్తుంది.

ఈ సందర్భంలో, పరస్పర నమ్మకం లేని ప్రపంచంలో ఎవరి భద్రతా చర్యలు వారివి. ఐరాసకి ఎవరినీ నియంత్రించే శక్తి లేదు, కాబట్టి దేశాలు తమను తాము రక్షించుకోవడం సహజం. చైనా ఎదుగుదల అమెరికా ఆధిపత్యాన్ని సవాలు చేస్తుంది, కానీ ఇది యుద్ధానికి కారణం కాకూడదు. బదులుగా, డిప్లమసీ మరియు సమతుల్యత ద్వారా సమస్యలు పరిష్కరించాలి. అమెరికా తన భయాలను సాకుగా చేసుకుని ప్రపంచాన్ని బెదిరించడం కంటే, చైనా లాంటి శక్తులతో సహకరించడం మంచిది. లేకపోతే, ఇది మరో శీతల యుద్ధానికి దారి తీస్తుంది, ఇందులో ఎవరూ గెలవరు.అంతా సర్వ నాశనమే అవుతుంది.అణు ఆయుధాలు కలిగిన దేశాలు రణక్షేత్రంలోకి దిగుతే ఫలితాలు ఊహాకు అందనంత దారుణంగా ఉంటాయి.



**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496.**

# మాటల మంటల్లో చలికాచుకుంటున్న రాజకీయాలు?



తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఈ మధ్య కాలంలో ప్రజల సమస్యల చర్చల నుంచి దారి తప్పి, వ్యక్తిగత విమర్శలు ఆరోపణల మంటల్లో చలికాచుకుంటున్నట్లుగా కనిపిస్తున్నాయి. అధికార ప్రతిపక్షాల మధ్య సాగుతున్న మాటల మోత ప్రజా సమస్యలను పక్కకు నెట్టేస్తోంది. శాసనసభ నుంచి సభల వేదికల వరకూ, మీడియా మైకుల నుంచి సోషల్ మీడియా పోస్టుల వరకూ వినిపిస్తున్నది ప్రజా సంక్షేమంపై చర్చ కాదు.. వ్యక్తిగత దూషణల ప్రతిధ్వని మాత్రమే.

రాజకీయ ప్రత్యర్థిత్వం ప్రజాస్వామ్యానికి అవసరమే. కానీ అది విధానాలపైన, అభివృద్ధి దిశలపైన, ప్రజల జీవన ప్రమాణాలపైన ఉండాలి. వ్యక్తులపై కక్షపూరిత వ్యాఖ్యలుగా మారినప్పుడు అది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా మారుతుంది. మాటల రాజకీయాలు ప్రజలలో విసుగును, నిరాశను పెంచుతున్నాయన్నది నేటి వాస్తవం.అధికారం శాశ్వతమన్న భ్రమ అధికారంలో ఉన్నామన్న ధీమా అహంకారంగా మారినప్పుడు ప్రజలతో పాలకుల మధ్య దూరం పెరుగుతుంది. అధికారం శాశ్వతమన్న భావన చరిత్రకు విరుద్ధం. ప్రజల మద్దతు ఉన్నంతవరకే అధికార పీఠం నిలుస్తుంది. ఈ సత్యాన్ని మరిచిన ప్రతిసారి రాజకీయ పతనం తప్పలేదు. నిన్నటి పాలకులు నేటి ప్రతిపక్షంగా మారిన ఉదాహరణలు దేశ చరిత్రలో కోకొల్లలు. ప్రజలే నిజమైన అధికారం?ఈ మూలసూత్రాన్ని విస్మరించిన పాలన ఎక్కువ కాలం నిలబడదు.

**వ్యక్తిగత విమర్శల రాజకీయాలంటే ప్రజలకు విసుగు..**

విమర్శ ప్రజాస్వామ్యానికి ప్రాణం. కానీ అది నిర్మాణాత్మకంగా ఉన్నప్పుడే ప్రయోజనం ఉంటుంది. వ్యక్తిగత దూషణలు, తలపొగరు వ్యాఖ్యలు రాజకీయ ఉష్ణోగ్రతను పెంచుతాయే తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనాన్ని అందించవు. ఓటు వేసిన ప్రజల జీవన సమస్యలపై దృష్టి పెట్టకుండా, రాజకీయ లాభాల కోసం చేసే విమర్శలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతాయి. మాటలు పదునెక్కిన కొద్దీ సమస్యలు మసకబారుతున్నాయన్నది ప్రజలు గమనిస్తున్నారు.

**ఆర్థిక ఒత్తిడిలో సామాన్యుడి జీవితం**

రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటోంది. అప్పుల భారం పెరుగుతోంది. నిరుద్యోగం యువతను నిరాశలోకి నెట్టుతోంది. నిత్యావసరాల ధరల పెరుగుదల సామాన్యుడి జేబును ఖాళీ చేస్తోంది. గ్రామీణ?పట్టణ వ్యత్యాసాలు, మౌలిక వసతుల లోపాలు ప్రజలను వెంటాడుతున్నాయి. రైతు ఆదాయం, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ పథకాల అమలు ఇవన్నీ సమాధానాలు కోరుతున్న ప్రశ్నలు. ఈ సమస్యలపై సమిష్టి పరిష్కారాలు అవసరమైన వేళ, రాజకీయ ఆరోపణలే ముందుకు రావడం ప్రజలకు నిరాశనే మిగుల్చుతోంది. ప్రజల ఆశ-మాటలు కాదు, పనితనం.. ప్రజలు ఇప్పుడు నాయకుల మాటలను కాదు, వారి పనితనాన్ని గమనిస్తున్నారు. హామీలకు బదులు అమలు కావాలి. ప్రకటనలకు బదులు ఫలితాలు కనిపించాలి. పాలనలో పారదర్శకత, బాధ్యత, నిజాయితీ ఉంటేనే ప్రజల విశ్వాసం నిలుస్తుంది. ప్రజాతీర్పు పవిత్రమైనది; దాన్ని గౌరవించడం మాటలతో కాదు?ఆచరణతోనే సాధ్యం. ప్రజల జీవితాల్లో మార్పు కనిపించినప్పుడే నాయకత్వానికి అర్థం ఉంటుంది.

**ఓటు అనే వజ్రాయుధం..**

ప్రజాస్వామ్యంలో ప్రజలు మౌనంగా ఉన్నారని అజ్ఞానం అనుకోవద్దు. అవసరమైతే వారు ఓటు అనే వజ్రాయుధంతో రాజరికాన్నే పాతరేసిన చరిత్ర ఉంది. ఓటే ప్రజా పాలనకు ప్రతీక. అదే నాయకుడిని నిలబెడుతుంది, గెలిపిస్తుంది; అవసరమైతే పడగొడుతుంది కూడా. రాజకీయ అహంకారానికి తగిన గుణపాఠం చెప్పే శక్తి ఓటుబాక్సుకే ఉంది. అధికారం అయినా, ప్రతిపక్షం అయినా?ప్రజల తీర్పుకు అతీతులు కారు.

**మాటలు కోటలు దాటుతున్నా చేతలు తంగేళ్లు దాటడం లేదు**

రాజకీయాలు ప్రజలపై పెత్తనం చేసేందుకు కాదు, ప్రజలకు సేవ చేసేందుకు అనే సత్యాన్ని పాలకులు మరచిపోవద్దు. మాటల రాజకీయాలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తాయి; ప్రజా సంక్షేమ రాజకీయాలే దాన్ని బలోపేతం చేస్తాయి. అభివృద్ధి నినాదాల్లో కాదు ప్రజల జీవితాల్లో మార్పుగా కనిపించాలి. పాలన ప్రకటనల్లో కాదు పనితనంలో ప్రతిఫలించాలి. ఈ సత్యాన్ని గుర్తించని నాయకులను చరిత్ర క్షమించదు; ప్రజలు మరచిపోరు. మాటల మోత ఆగకపోతే ప్రజాతీర్పు అనే గడియారం నిర్దాక్షిణ్యంగా మోగుతుంది. అప్పుడు సమాధానం వేదికలపై కాదు ఓటుబాక్సు (ఈవీఎం) వద్దే లభిస్తుంది సుమా!

– మేదాజీ

# బీరువా నిండా

ఆమె బట్టలు నింపుకున్నట్లు
అట్టపెట్టె నిండా
పావలా నుండి ప్రారంభమైన
ఉత్తరాలను దాచుకున్నాను .
ప్రాణమున్న బంధాలు
నిర్మానుష్య వీధుల్లో విహరిస్తుంటే
జీవమున్న అక్షరాలు
సెకండుకొక అనుభూతినిస్తాయి .
పండగ వస్తోందని
ఇంటి బూజు దులపడానికి
నా ఉత్తరాల పెట్టె అడ్డుగా ఉందని
బీరువా పై నుండి కింద పెట్టబోతే
జారిపడి ,
లేఖలన్నీ చిందరవందర అయ్యాయి
హృదయం గాజు ముక్కలాంటిది కదా
బాల్యంలో బడి పంతులు
బెత్తం దెబ్బలు ఇప్పటికీ
మెత్తగా తగులుతూనే ఉంటాయి
ప్రతీ పోస్ట్ కార్డ్ మీద
బంధాల విలువ పదిలంగానే ఉంది !

మండాది గోపీనాథ్
ముక్కుడు దేవులపల్లి
సెల్ - 98850 45344

గౌరవనీయులైన జనంసాక్షి
సంపాదకులు గారికి ,
శీర్షిక కవిత ' ఉత్తరాల పెట్టె ' కవిత నా
స్వంత రచన .
ఈ కవిత గతంలో ఎప్పుడూ ఎక్కడా
ప్రచురణ ప్రసారం జరగలేదు .
అనువాదం అనుకరణ కూడా కాదు . ఏ
పత్రిక పరిశీలన లోనూ , సోషల్
మీడియా లోనూ లేదని మీకు
తెలియజేస్తున్నాను .

**ఇట్లు**
**మండాది గోపీనాథ్**
**గ్రామం - ముక్కుడు దేవులపల్లి**
**పోస్ట్ - ఇస్తాళా పురం**
**వయా - నూతనకల్**
**జిల్లా - సూర్యాపేట - 508221**

# అన్నిక్షణాలు

అన్నిక్షణాలు
అపురూపమైనవి అమూల్యమైనవి
జీవితం నిండా పరుచుకున్న
అన్నిక్షణాలు
భాదలెరుగని బాల్యాన తొలకరి జల్లులో
తడిసిన తలపులక్షణాలు
వయసు పాడిన మోహావేశపు
పూలజల్లులో
పులకిత పునీతక్షణాలు
అనుభవాల జీవనజాతర యాతరల
కురిసిన
ఆశలజల్లులో
ఆరిన వినోద విషాదక్షణాలు
అన్నిక్షణాలు
అత్యంత రమణీయమైనవి
మహాసౌందర్యమైనవి
గత మృత క్షణం గూర్చి తపింతువేల
ఆగత క్షణం గూర్చి జాగృతి చెందువేళ

తిరిగిరానివి రెండే
చేజారిన క్షణం
చేతలుడిగిన ప్రాణం

**కోటం చంద్రశేఖర్**
**9492043348**

# త్యాగాల పునాదులపై ఎదిగిన ఉద్యమం సీపీఐ

- భూమిని పేదలకు పంచిన ఘనత ఎర్రజెండాకే
- ఘనంగా సిపిఐ శత వార్షికోత్సవ వేడుకలు
- సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి



**హయత్‌నగర్, డిసెంబరు 26 (జనం సాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హయత్‌నగర్ మండల కేంద్రంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. సిపిఐ హయత్‌నగర్ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షతన పార్టీ కార్యాలయం నుండి హయత్‌నగర్ బస్టాండ్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుక లకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి లు హాజరై, సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ప్రస్థానాన్ని, దేశ చరిత్రలో సిపిఐ పాత్రను సవివరంగా వివరించారు. 1925లో కాన్పూర్ కేంద్రంగా ఆవిర్భవించిన సిపిఐ, కేవలం ఒక రాజకీయ పార్టీగా కాకుండా పేద ప్రజల పక్షాన నిలిచే ఒక మహోద్యమంగా ఎదిగిందని వారు తెలిపారు. బ్రిటిష్ వారి పాలనకు వ్యతిరేకంగా జరిగిన భారత జాతీయ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టులు ముందు వరుసలో నిలిచి, దేశం కోసం ఎన్నో ప్రాణత్యాగాలు చేశారని వారు గుర్తుచేశారు. తెలంగాణ గడ్డపై నైజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో సిపిఐ పార్టీ కీలక పాత్ర పోషించిందని వారు అన్నారు. "దున్నేవాడిదే భూమి" అనే నినాదంతో భూస్వామ్య వ్యవస్థను ఎదిరించి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత ఎర్రజెండాకే దక్కుతుందని వారు కొనియాడారు. ప్రైవేటీకరణ, నయా ఆర్థిక విధానాలు, కార్మిక వ్యతిరేక చట్టాలు, రైతు వ్యతిరేక విధానాలపై సిపిఐ పోరాటం కొనసాగిస్తోందని. ప్రజా ఉద్యమాలు, ఐక్య పోరాటాలకు పార్టీ మద్దతు ఇస్తోందని వారు పేర్కొన్నారు. గత వందేళ్లుగా సిపిఐ ఎల్లప్పుడూ కార్మికులు, కర్షకులు, నిస్సహాయుల గొంతుకగా నిలబడిందని, 8 గంటల పని దినం సాధించడం నుండి నేటి ఉపాధి హామీ చట్టం వరకు అనేక ప్రజా ప్రయోజనకరమైన చట్టాల వెనుక కమ్యూనిస్టుల కృషి దాగి ఉందని వారు తెలియజేశారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో, రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య విలువల కోసం సిపిఐ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని, పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తుందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ మండల సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, కర్నె సుజాత, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గోల్కొండ నాగరాజు, బిఓసి రాష్ట్ర సమితి సభ్యులు మందుల కృష్ణ, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ కార్యదర్శి సరిత, డి హెచ్ పిఎస్ ఎల్ బి నగర్ నియోజకవర్గ కార్యదర్శి పాల్వాయి సురేందర్, డి హెచ్ పిఎస్ మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, శాఖ కార్యదర్శులు యమున, పారిజాత, అరుణ, సుమతి, అనిత, సౌజన్య, కళ్యాణి, సౌజన్య, సరిత, రజిత, ప్రజానాట్యమండలి కళాకారులు డప్పు వెంకన్న, పి సామెలు, పి సైదులు, బి సైదులు, వీరస్వామి, సోషల్ మీడియా వారియర్స్, పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు, మండల కౌన్సిల్ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ జోన్ ఏర్పాటులో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృషి ప్రశంసనీయం



**రాజేంద్రనగర్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** శంషాబాద్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించడంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేసిన కృషి ఎనలేనిదని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా దుర్గానగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు.నాయకులు మాట్లాడుతూ, ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యేగా ఉండటం శంషాబాద్‌కు అదృష్టమని, ఆయన హయాంలో నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. శంషాబాద్ జోన్ డిమాండ్‌ను జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో బలంగా వినిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి సాధించారని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని, ముఖ్యమంత్రి స్పందనతో శంషాబాద్ జోన్‌గా ప్రకటించబడటం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐఎన్‌టీయూసీ కృషి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 26 (జనం సాక్షి) : కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐఎన్‌టీయూసీ నిరంతరం కృషి చేస్తోందని, కార్మిక వర్గ సంక్షేమమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తోందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి నాగన్న గౌడ్ అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పాలకూర ఐలేష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగన్న గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ ముందుండి పోరాటాలు చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో ఐఎన్‌టీయూసీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా విడుదల చేసిన ఈ క్యాలెండర్ ఐఎన్‌టీయూసీ కార్యక్రమాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు ఎండి జాంగిర్, మంచాల మండల ఉపాధ్యక్షుడు గ్యార కిషన్, యాచారం మండల ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కొమ్ము సురేష్, ప్రధాన కార్యదర్శి కందుకూరి యాదగిరి, సాయికుమార్‌తో పాటు పలువురు ఐఎన్‌టీయూసీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లాను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్ అధికారులు



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** శిక్షణలో బాగంగా నలుగురు ట్రైనీ ఐపీఎస్ అధికారులు రాహుల్ కాంత్, మానిషా నెహ్రా, సోహం సునీల్, ఆయషా ఫాతిమా శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లాను సందర్శించారు. వారి శిక్షణలో భాగంగా జిల్లా పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతి భద్రతల పరిరక్షణ,ప్రజలతో పోలీస్ సంబంధాలపై ప్రత్యక్ష అవగాహన పొందడం ఈ పర్యటన ప్రధాన లక్ష్యంగా ఉంది.ఈ సందర్భంగా శిక్షణలో ఉన్న ట్రైనీ ఐపీఎస్ అధికారులు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావుని కాలువగా, జిల్లా ఎస్పీ జిల్లాలో అమలు చేస్తున్న చట్టం సంరక్షణ విధానాలు,నేర నియంత్రణ చర్యలు, ప్రజా భద్రతకు తీసుకుంటున్న ముందస్తు చర్యలపై సవివరంగా చర్చించారు. అనంతరం శిక్షణలో ఉన్న అధికారులు అలంపూర్‌లోని జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తదుపరి గద్వాల సారీలకు ప్రసిద్ధి చెందిన సారీ కేంద్రాలను సందర్శించి, అక్కడి వృత్తిదారులతో మమేకమై వారి జీవన విధానం, వృత్తి సంబంధిత అంశాలను తెలుసుకున్నారు. అలాగే వ్యూవర్స్ కాలనీలో పర్యటించిన శిక్షణలో ఉన్న అధికారులు స్థానిక ప్రజలతో నేరుగా సంభాషించి, వారి సమస్యలు, భద్రతపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవడం ద్వారా పోలీస్ ప్రజల మధ్య విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ పర్యటన లక్ష్యమని వారు తెలిపారు. ఈ పర్యటన ద్వారా జిల్లాలోని సాంస్కృతిక సంప్రదాయాలు,ప్రజల జీవనశైలి,పోలీస్ వ్యవస్థ పని తీరుపై ప్రత్యక్ష అవగాహన లభించిందని శిక్షణలో ఉన్న భారతీయ పోలీస్ సేవా అధికారులు పేర్కొన్నారు.

# బెల్టుషాపుల రహిత గ్రామంగా తీర్చిదిద్దండి



**కొందుర్గు, డిసెంబర్ 26 (కొందుర్గు) :** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో అక్రమంగా నిర్వహింస్తున్న బెల్టుషాపులను వెంటనే తొలగించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు కొందుర్గు సర్పంచ్ చౌడపురం ప్రభాకర్, ఉప సర్పంచ్ చిప్ప చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేచేసారు. లైసెన్స్ లేకుండా నడుస్తున్న ఈ షాపుల వల్ల నకిలీ మద్యం సరఫరా, చట్టవిరుద్ధ కార్యకలాపాలు పెరుగుతున్నాయని ఆరోపణలు అనేకంగా ఉన్నాప్పటికి సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని తెలిపారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న బెల్టుషాపుల్లో ఉదయం 5 గంటలకు మద్యం తాగి చాలామంది కుటుంబాలను రోడ్డున పడేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలోని కిరాణ దుకాణాల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని వాటిని అడ్డుకోవాలని అనేక మార్లు ఎక్సైజ్, పోలీసులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.గతంలో గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసినప్పటికి అది అమలుకు నోచుకోలేదు. ముఖ్యమంత్రి బెల్టు షాపులు ఉండవద్దని చెబుతున్నా కొందరు పార్టీ నాయకుల అండతో అవి కొనసాగుతున్నాయని విమర్శలు గుప్పించారు. బెల్టు షాపులను తొలగించాలనే డిమాండ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రజలు ముఖ్యంగా మహిళలు, పేద ప్రజలు ఎక్కువగా ఇబ్బందులు పడుతుండటంతో మద్యం బెల్టు షాపులను తక్షణమే మూసివేయాలని కోరారు. స్థానిక యువత తెల్లవారుజాము నుంచే బెల్టు షాపుల్లో లభించే మద్యం తాగి ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకుని బెల్టుషాపులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావాలి వినోద్, మొద్దు సంతోష్, లింగం,మధు, నవీన్, ప్రశాంత్ రెడ్డి, మల్లేష్, శ్రీకాంత్, మర్రెడ్డి,ప్రేమ్ కుమార్, గోపాల్, నరేందర్, శ్రీశైలం, శరత్, ప్రవీణ్, శేఖర్,ముత్యాలు, పురుషోత్తం రావు,శేఖర్,నరేందర్,లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**రాయికోడు, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** వచ్చే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో అధికారంలోకి రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో పర్యటించారు. ముందుగా నాగంపల్లి గ్రామ (బిఆర్ఎస్) సర్పంచ్ గా గెల్పొందిన నవనీత విష్ణువర్ధన్ రెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఔరంగ నగర్ మాజీ సర్పంచ్ దండు నాగార్జున తండ్రి దండు కాశయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. తధానంతరం ఇటికేపల్లి గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్గా గెలుపొందిన తమ్మలి రాజు నిర్వహించిన విందు కార్యక్రమంలో క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ తరఫున గెలుపొందిన సర్పంచ్లను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ రాయికోడు మండలంలో మెజార్టీ స్థానాల్లో టిఆర్ఎస్ సర్పంచ్ లు గెలుపొందా రన్నారు. రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే నని, బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,ఎవరు కూడా భయపడే ప్రసక్తి లేదని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు చేవెళ్ల విఠల్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె శంకర్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తుకారం, పీజీ శంకర్, నరేష్ పలువురు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల టిఆర్ఎస్ నూతన సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నూతన చట్టాలు కార్మిక వ్యతిరేకం

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో నిరసన



**కాప్రా, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలు ఎంజీఎన్ఆర్ఈజీఏ, నూతన విద్యుత్ చట్టం, నాలుగు లేబర్ కోడ్స్, శాంతి ఒప్పందం వంటి ప్రజా వ్యతిరేక చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ కన్వీనర్ పి. గణేష్ నేతృత్వంలో కమలానగర్ సీఐటీయూ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ఈసీఐఎల్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పి. గణేష్ మాట్లాడుతూ.. నాలుగు లేబర్ కోడ్స్ పూర్తిగా కార్మిక వ్యతిరేకమని, వీటి వల్ల ఉపాధి అవకాశాలు తగ్గి 12 గంటల పనిగంటలు విధించే ప్రమాదం ఉందన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ నూతన విధానం వల్ల గ్రామీణ కార్మికులకు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా సీఐటీయూ మాజీ అధ్యక్షుడు కోమటి రవి మాట్లాడుతూ.. నూతన విద్యుత్ చట్టం ద్వారా ఉచిత విద్యుత్తును రద్దు చేసి విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. శాంతి ఒప్పందం వల్ల అణు విద్యుత్తు రంగంలో ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీవీ సత్యనారాయణ, ఉన్నికృష్ణ, వెంకట్, మణికంఠ, సంతోష్, షరీఫ్, సఫియా, శ్రీనివాస్, శ్రీనివాసరావు, దుర్గయ్య, శివన్నారాయణ, యాదగిరిరావు, కొండల్ రెడ్డి, రవిశంకర్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి బోనాలు

- పోతురాజు విన్యాసాలతో కుర్రకారు చిందులు
- సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా
- బోనమెత్తిన మహిళామణులు



**తాండూరు, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** చల్లంగా చూడు శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి అంటూ మహిళలు బోనాలతో అమ్మవారిని దర్శించు కోవడంతో దేవనుర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలతో పులకించిపోయింది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా బోనాల సంబురాలు అంబరాన్ని అంటాయి. పోతురాజు విన్యాసాలతో కుర్రకారు చిందులేశారు. భాజా భజంత్రీలతో బోనాలు ఊరేగింపు నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా శుక్రవారం యాలాల మండలం దేవనుర్‌లో రేణుకా ఎల్లమ్మతల్లి కి బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ ప్రజలు. భక్తుల సందడితో రేణుకా ఎల్లమ్మ దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. మహిళలు, యువతులు బోనాలతో అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.
అమ్మవారికి సమర్పించే బోనాల ఉత్సావం అంగరంగ వైభవంగా సాగింది. బోనాల ఉత్సవాలలో నాయకులు, గ్రామానికి చెందిన యువతి యువకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దీంతో దేవనుర్ గ్రామంలో ఆధ్యాత్మిక వాతవరణం నెలకొంది.

## మూగజీవాలకు మెరుగైన వైద్యం అందించాలి

- గుంజెట్టి గ్రామ సర్పంచ్ దేశెట్టి పాటిల్



**న్యాల్‌కల్, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** పశుపోషణ ఆధారంగా జీవించే పాడి రైతులకు ప్రయోజనం కలిగేలా.. మూగజీవాలకు మరింతగా మెరుగైన వైద్యం అందించాలని మండలంలోని గుంజెట్టి గ్రామానికి చెందిన సర్పంచ్ దేశెట్టి పాటిల్ పశువైద్యాధికారులకు సూచించారు. స్థానిక ప్రజానికం అధిక మొత్తంలో పాడి పరిశ్రమ, వ్యవసాయం, మూగజీవాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, ఈ మేరకు పశు వైద్యాధికారులు మరింతగా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. శుక్రవారం "నట్టల నివారణ కార్యక్రమం"లో భాగంగా గ్రామానికి చెందిన పలువురు పాడిరైతుల మేకలు, గొర్రెలకు రోగ నిరోధక శక్తిని పెంచే మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్, గ్రామానికి చెందిన పలువురు పాడి రైతులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య పోరాటంలో దేశ రాజకీయాల్లో సీపీఐ కీలక పాత్ర

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- చేర్యాలలో ఘనంగా సీపీఐ ఆవిర్భావ వేడుకలు

**చేర్యాల, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** స్వాతంత్ర్య పోరాటంలో, దేశ రాజకీయాల్లో కమ్యూనిస్టు ఉద్యమం నిర్వహించిన పాత్ర ఎంతో గర్వించతగినదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ పేర్కొన్నారు. సీపీఐ 100వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అంగడి బజారు వద్ద జెండాను అందె అశోక్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలక నిర్బంధ కాండకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1925 డిసెంబరు 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో సీపీఐ ఆవిర్భవించిందని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు దేశ సమైక్యత, సమగ్రతకు సమరశీల పోరాటాలు చేస్తూనే ఉన్నామన్నారు. జాతి, కుల, వర్గ, మత, లింగ వివక్ష నివారణకు సమ సమాజమే ఆవశ్యకమని విశ్వసించి ఆ దిశగా సీపీఐ అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశంలో మతోన్మాద శక్తులను తుద ముట్టించడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ రూపొందించే వేదికగా సీపీఐ శత జయంతి ఉత్సవాలు నిలవబోతున్నాయని చెప్పారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్ మోహన్, మండల కోశాధికారి నంగి కనకయ్య, డివిజన్ నాయకులు వలబోజు నర్సింహా చారి, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, సుంకోజు రజత, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్, బంగారు ప్రేమ్ కుమార్, ఎగుర్ల ఎల్లయ్య, బూరుగు సత్తయ్యగౌడ్, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, నంగి సత్తయ్య, మనేపల్లి కిష్టయ్య, పోషబోయిన పరమశేఖర్, పొన్నబోయిన మహేందర్, పొన్నబోయిన శ్రీనివాస్, దండెబోయిన వెంకటేష్, మ్యాక యాదయ్య, కడారి రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** అధికార పార్టీ అహం, మద్యం, డబ్బుల ముందు పోటీలో నిలబడి గులాబీ జెండా మెడలో వేసుకుని, ప్రజాక్షేత్రంలో యుద్ధం చేసి కుంభస్థలం లాంటి పెద్ద గ్రామ పంచాయతీ ల్లో గులాబి జెండా ఎగుర వేశారని, ఎన్ని అడ్డంకులు సృటించిన రాష్ట్ర స్థాయి లో చరిత్ర సృష్టిచారు గోపాల్‌పేట మండల ప్రజలు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని తన నివాస గృహం నుండి స్థానిక నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం రాజాపేట గ్రామ శివారులో గల జిల్లా పార్టీ కార్యాలయంలో నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లకు అభినందనలు తెలుపుతూ పాలమూరు నది జాలాల హక్కుల సాధనకై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మీద అధికారంలోకి వచ్చిన తరువాత రెండు నెలలోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని లక్షల మంది రైతులు యూరియా కోసం నిలబడ్డారని, ప్రభుత్వ ఉద్యోగుల పదవి విమరణ తరువాత రావాల్సిన డబ్బు లు ఇవ్వలేదని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో 60



మంది విద్యార్థులు చనిపోయారు, 700 మంది రైతులు చనిపోయారని ఇవ్వని ప్రభుత్వ వైఫల్యంకు నిదర్శనమన్నారు. నీళ్లు అదించడానికి చేత కాక జూరాల ప్రాజెక్టు నుండి 45 రోజులు వరద నీరు వృధాగా సముద్రం లో కలిసిన తరువాత కేఎల్ఐ మోటార్లు ఆన్ చేసారని వరద నీరు వచ్చిన సమయంలో ఆన్ చేస్తే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. జూరాల ప్రాజెక్టు కు పైన గల ప్రభుత్వంతో మాట్లాడి గతంలో నీళ్లు అందించి క్రాప్ హాలీడే అనేది లేకుండా చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం వరద నీరు సముద్రంలోకి వెళ్లిన తరువాత కర్ణాటక తో మాట్లాడలేక క్రాప్ హాలిడే ప్రకటించారన్నారు. నీళ్లు లేక రైతులు కష్టపడుతుంటే ఇక్కడ ఉన్న జిల్లా మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి సోమశిలలో విహార యాత్ర చేస్తున్నాడని అయన విమర్శించారు. గులాబీ పార్టీ పుట్టినప్పటి నుండి ఎన్ని ఉద్యమాలు జరిగిన, ఎన్నికలు జరిగిన గులాబి నాయకుల పోరాటం వెళ్లకట్టలేనిదని పోరాడి ఓడిపోయినా వాళ్లు బాధ పడలేదు ఇక్కడికే అయ్యిపోయేలేదని భవిష్యత్ ఉందన్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సోలిపూర్, సవాయి గూడెం లో ముందుగా మనవాళు ళ్ళ గెలిచారని అధికారులు చెప్పారు కానీ తరువాత కాంగ్రెస్ వాళ్లు గెలిచారని చెప్పారని దాని మీద కోర్టులో కేసు లు వేయడం జరిగిందన్నారు. త్వరలోనే తీర్పు వస్తుందన్నారు. అనంతరం శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన వార్డు మెంబెర్ రాములు బిజెపి పార్టీ నుండి లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాగం తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, మాజీ ఎంపిపి కృష్ణ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు మాణిక్యం, నాయకులు విజయ్, కురుమూర్తి యాదవ్, చిట్యాల.రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సీపీఐ పోరాటం



**జడ్చర్ల, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ ముందుండి నిరంతరం పోరాటం చేస్తుందని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బాగి కృష్ణయ్య అన్నారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాలను జడ్చర్ల సిగ్నల్ గడ్డ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాగి కృష్ణయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ దేశంలో ఏర్పాటు అయినప్పటి నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడిందని, భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసి నిజాం దొరలను తరిమి కొట్టిందని, పేద ప్రజల విముక్తి కోసం ఆవిర్భవించిన పార్టీ సిపిఐ అని, 100 ఏళ్లుగా పేదల పక్షాన పోరాటం చేస్తూ పేద, బడుగుల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. రాజు, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు కలీం, నసురుల్లాబాద్ కార్యదర్శి శ్రీశైలం, నాయకులు శ్రీను, శేఖర్, లింగం గౌడ్, శివ యాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- హర్యానా మాజీ బండారు దత్తాత్రేయ



**తూప్రాన్, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మెదక్ బిజెపి కన్వీనర్ రామ్మోహన్ గౌడ్ ను కోరారు. బీజేపీ మెదక్ పార్లమెంటరీ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ నివాసానికి హర్యానా మాజీ గవర్నర్ మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ విచ్చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ఆయనతో పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ భేటీలో బీజేపీ భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతం, బీసీ వర్గాల రాజకీయ పాత్ర వంటి అంశాలపై ముఖ్యమైన చర్చలు జరిగినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జానకిరామ్ గౌడ్ మహేష్ వేణుగోపాల్ సాయిబాబా కార్యకర్తలు, బీసీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. అనంతరం బండారు దత్తాత్రేయకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ భేటీ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని నేతలు పేర్కొన్నారు. అనంతరం వెంకటాపూర్ శివారులో జరిగిన ఆయుధ చండీయాగ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దేవి ఉపాసకులు సోమయాజులు రవీంద్ర శర్మ ప్రముఖ జర్నలిస్టు కప్పర ప్రసాద్ పుర ప్రముఖులు మాజీ కౌన్సిలర్ నారాయణ గుప్తా పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**హుస్నాబాద్, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని జిల్లెల్లగడ్డ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీ (బాలుర వసతి గృహం)లో నెలకొన్న నీటి సమస్యలపై జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో తాగునీటి అసౌకర్యం కారణంగా విద్యార్థులు సమీపంలోని వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి ఆరుబయట స్నానాలు చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న చైర్మన్, అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహ ప్రిన్సిపాల్ రాజును కలిసి సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో 20 వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు ఉన్నప్పటికీ మిషన్ భగీరథ నీళ్లు రావట్లేదని, బోరు ఉన్నా దానికి హ్యాండిల్



లేకపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయిందని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పీఏ దృష్టికి తీసుకెళ్లినట్లు కేడం లింగమూర్తి తెలిపారు. సమస్యల పరిష్కారానికి అదనంగా 20 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు చేయడం, బోరుకు హ్యాండిల్ అమర్చడం, మూడు అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించినట్లు తెలిపారు మిర్జాపూర్, బల్లు నాయక్ తండ, జిల్లెల్లగడ్డ గ్రామ సర్పంచులు ఈ వసతి గృహ సౌకర్యాల అంశాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా త్వరలోనే నీటి సరఫరా అందించేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంట జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆరె కిశోర్, జై భీమ్ సైనిక్ దళ్ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు దుంద్ర సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి



**పటాన్‌చెరు, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయం పరిధిలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు సాలహారం పనులు మందకొడిగా కొనసాగడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పటాన్చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ గుడి అభివృద్ధి కోసం ఒక లక్ష 50 వేల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ చేతులు మీదుగా ఆలయ అధికారులకు అందించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు రాజు, ఉపేందర్, వెంకన్న, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విబీజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

- ఎంజిఎన్ఆర్ఇజిఎస్ చట్టాన్ని కొనసాగింపు చేయాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**చిన్నంబావి, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** చిన్నంబావి మండల కేంద్రం రత్నగిరి కాలనీలో ఈరోజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వి బి జి రాంజీ చట్టంలో రద్దు చేయాలని, వీటి ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు మాట్లాడుతూ, నాడు వామపక్ష పార్టీలు సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నేడు కేంద్రంలో పరిపాలన ఉన్న బిజెపి ప్రభుత్వం రద్దు చేసింది. భారత స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించిన మహాత్మా గాంధీ పేరు తొలగించి వి బి జి రామ్ పేరు పెట్టి చట్టానికి భద్రత లేకుండా సంవత్సరంలో రెండు నెలల పాటు ఉపాధి పనిని బందు చేయించడం, పనిచేసుకునే కూలీలకు హక్కు లేకుండా పాలకుల దయాదాక్షిణ్యాలా మీదనే ఆధారపడే విధంగా 2025/197 నూతన చట్టాన్ని తీసుకొచ్చి పేద ప్రజల కడుపు కొట్టే విధంగా, కాంట్రాక్టర్లకు చేతులు నింపే విధంగా చట్ట రూపకల్పన చేసింది. అంతేకాకుండా ఈ చట్టం ప్రకారంగా కేంద్రం 60 శాతం, రాష్ట్రాల కు 40 శాతం వాటా ప్రకారంగా నిధులను విభజించింది. రాష్ట్రాలకు భారం మోపడం ఉపాధి పనిని ఎత్తివేసే కుట్ర చేస్తుంది కేంద్ర ప్రభుత్వం కాబట్టి ఇటీవల తెచ్చిన వి బి జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి యధావిధిగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎం వెంకటస్వామి, కూలీలు రాముడు, జ్యోతి, దేవమ్మ, కాశమ్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



## పేదల జీవితాల్లో వెలుగు నింపిన ధీశాలుడు కేవల్ కిషన్



**చిన్నశంకరంపేట, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** ప్రజల కోసం పోరాడి ప్రాణాలు వదిలిన పోరాట యోధుడు కేవల్ కిషన్ అని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు బ్రతికిన కేవల్ కిషన్ నని సర్పంచ్ గణేష్ అన్నారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి గణ నివాళులర్పించారు. అనంతరం మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం తుర్కల మందాపూర్ గ్రామంలో కేవల్ నారాయణ, మున్నాబాయి దంపతులకు 1922 మే 10 న కేవల్ కిషన్ జన్మించారు. మారుమూల ప్రాంతంలో పుట్టిన కేవల్ కిషన్ ఉన్నత చదువులు చదివి, ప్రభుత్వ ఉద్యోగం వస్తే ఉద్యోగం కాదని, పేద ప్రజల హక్కుల కోసం పోరాట మార్గాన్ని ఎంచుకుని మెదక్ ప్రాంత ప్రజలకు చైతన్య దీపిక అయ్యారని పేర్కొన్నారు.మెదక్ ప్రాంతంలో భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజలకు ఐక్యం చెస్తున్నాడానే కారణంతో1960 సంవత్సరంలో పొలంపల్లి దగ్గర రోడ్ యాక్సిడెంట్ చేసి చంపేశారని సూచించారు. భూస్వాములు, గ్రామీణ ప్రాంతంలోనిపెత్తందారులు కేవల్ కిషన్ ను భౌతికంగా హత్య చేసినప్పటికి ప్రజలలో నేటికీ కేవల్ కిషన్ ఆశయాలు బ్రతికే ఉన్నారని టీ.మందాపూర్ గ్రామ సర్పంచ్ గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మెదక్ జిల్లా కమిటీ బృందం పాల్గొన్నారు.

## నట్టల నివారణ టీకాలను ఎరైతులు సద్వినియోగం చేసుకోండి

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** నట్టల నివారణ కొరకు పశువులకు టీకాలు వేస్తున్నట్లు పశువైద్యాధికారి విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామంలో గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టల టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకలు గొర్రెలు నట్టలు ఏర్పడినట్లు అయితే పశువైద్యాధికారిని సంప్రదించి టీకాలను వేయించాలని సూచించారు పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెల మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి ఎల్ఎస్ఏ విజయ్ కుమార్ అంబాజీపేట గ్రామ సర్పంచ్ సుంకరి సబితా రవిగౌడ్, ఉప సర్పంచ్ ధ్యాపరాజు, వార్డు సభ్యులు రాజు, కుమ్మరి సంఘం నాయకులు సంతోష్ కుమార్, రాములు,తదితరులు పాల్గొన్నారు.




# దేశభక్తి గురించి మాట్లాడే హక్కు సీపీఐకే ఉంది



**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** దేశభక్తి గురించి మాట్లాడే హక్కు, అధికారం సిపిఐకే ఉందని, బిజెపికి లేదని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. శుక్రవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో సిపిఐ 101వ ఆవిర్భావ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆఫీస్ ఆవరణలో అరుణ పతాకాన్నిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాజీ సర్పంచ్ కళావతమ్మ ఆవిష్కరించారు. సిపిఐ స్వాతంత్ర పోరాటయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఏఐపిఎస్ఓ జిల్లా సమన్వయకర్త శివ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భవించింది అన్నారు. దేశ స్వాతంత్ర సమరంలో పాల్గొనటమే కాక సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపు ఇచ్చిన తొలి పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. అదే సమయంలో ఆవిర్భవించిన జనసంఘ ఆర్ఎస్ఎస్ స్వాతంత్ర్య సమరంలో పోరాడకపోగా బ్రిటిషర్లకు లొంగిపోయిందన్నారు. సంపూర్ణ స్వతంత్రం కోసం పోరాడిన సిపిఐ దేశభక్తి గొప్పదన్నారు. దేశభక్తి గురించి మాట్లాడే హక్కు సిపిఐకి మాత్రమే ఉందన్నారు. బ్రిటిష్టర్లకు లొంగిపోయి స్వాతంత్ర ఉద్యమానికి ద్రోహం చేసిన ఆర్ఎస్ఎస్ జన సంఘంకు లేదన్నారు. కార్మిక కర్షక పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం వందేళ్లుగా అలుపెరుగని పోరాటం సాగించి ఎన్నో చట్టాలను సాధించిందన్నారు. అధికారంలో ఉన్న లేకపోయినా శ్రమజీవుల ఉన్నతే ధ్యేయంగా పోరాడుతోందన్నారు. పేద ప్రజల గొంతుకగా చట్టసభల్లో బయట పోరాటాలు చేస్తుందన్నారు. ఇల్లు ఇండ్ల స్థలాలు రుణమాఫీ దున్నే వాడికి భూమి పేదలకు రేషన్ కార్డులు పించన్లు ఇప్పించిందన్నారు. బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు మతోన్మాదాన్ని రెచ్చగొడుతుంది అన్నారు. కోట్లాదిమంది నిరుపేదల ప్రయోజనాలను విస్మరించి సంపన్నులకు సంపద పెంచే పనిలో బిజెపి తరిస్తోందని ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. 45 శాతం మందికి రెండు లక్షల రుణమాఫీ కాలేదని చాలామంది పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వలేదని రైతులకు క్వింటాలకు రూ. 500 బోనస్ చెల్లించలేదన్నారు. ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటం ఒక్కటే మార్గమని ప్రజలు కార్యకర్తలు నేతలు సిద్ధం కావాలన్నారు. పోరాటాలకు సిపిఐ అండగా ఉంటుందన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్, ఐప్సో జిల్లా సమన్వయకర్త శివ మాజీ వార్డు సభ్యుడు లక్ష్మీనారాయణ భారత జాతీయ మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష,శ్రీదేవి,సంస్థిత, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ నాయకులు శాంతన్న వెంకటేశ్వర్లు రాములు బాలయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాదికి ఘన సన్మానం



**నారాయణపేట, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా నియమితులైన నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామాజీని బిజెపి నాయ కులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా బిజెపి అధ్యక్షు డు సత్య యాదవ్,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,జిల్లా కార్యదర్శి సుజాత కృష్ణ,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘు పాల్,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్, నాయకులు మిర్చి వెంకటయ్య, శ్యామ్ సుందర్ గౌడ్, గోపాల్ యాదవ్, నక్క సత్యనారాయణ, పాండు, హన్మత్ రావు, కృష్ణ,బాబు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ మిక్స్ ప్లాంట్‌ను తొలగించాలని రాస్తారోకో



**నల్లబెల్లి, డిసెంబర్ 26 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఉన్న రెడ్ మిక్స్ ప్లాంటును తొలగించాలని నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. దీంతో రోడ్డు కు ఇరువైపులా వాహనాలు ఆగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసుల హామీతో రాస్తారోకోను విరమింప చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ అండదండలతో పలు శాఖల అధికారులను భయభ్రాంతులకు గురిచేసి జనవాసులు నివాసముండే ప్రాంతంలో రెడ్ మిక్స్ ప్లాంట్ కు అనుమతులు తీసుకొని నిర్వహిస్తున్నారని ఆరోపించారు. దీని పక్కనే కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, రామాలయం గుడి ఉండడంతో అటు విద్యార్థులకు, ఇటు భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. రెడ్ మిక్స్ ప్లాంట్ నిర్వహణపై గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ, మైనింగ్ అధికారులు వెంటనే స్పందించి రెడ్ మిక్స్ ప్లాంటును తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోలా లింగయ్య, మేకల మోహన్, గాజు బిక్షపతి, కన్నెబోయిన సురేష్, బత్తిని హరీష్, పవన్, త్యాగరాజు, సిద్దు, కిషోర్, నాగరాజు, సునీల్, సుమన్, కిరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం

- పేదకుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన
- 469మందికి కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన సంకల్పమని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి ఆదుకుంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సుడిగాలి పర్యటన చేశారు. మొత్తం 469 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ, కొత్తపల్లిగోరి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, గణపురం మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 469 మంది లబ్దిదారులకు రూ.4,69,54,404 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిరుపేద కుటుంబాలకు వరంగా మారాయని అన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని, ముఖ్యంగా మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలల్లో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

### యాసంగికి సమృద్ధిగా సాగు నీరందిస్తాం: ఎమ్మెల్యే

యాసంగి పంటలకు సమృద్ధిగా సాగు నీరందిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు నుంచి యాసంగి పంటల సాగు నిమిత్తం శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా యాసంగి పంట సాగు చేసుకునేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. గణపసముద్రం చెరువు నీటిని విడుదల చేయడం ద్వారా ఆయకట్టు పరిధిలోని పొలాలకు సరిపడా నీరు అందుతుందన్నారు. నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు రైతులకూ సమాన ప్రాధాన్యత ఇస్తూ సాగునీటి సరఫరా కొనసాగుతుందని, కాలువలు, డిస్ట్రిబ్యూటరీల నిర్వహణపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నీటి వృథా జరగకుండా పర్యవేక్షణ పెంచినట్లు పేర్కొన్నారు. రైతులే ప్రభుత్వానికి కేంద్రబిందువని, వారి సంక్షేమమే లక్ష్యంగా సాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన జర్నలిస్టుల ఆందోళన

- 4వ రోజు పట్టణంలో భారీ ర్యాలీ



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్26 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఆందోళన రోజు రోజుకు ఉద్రిక్తంగా మారుతుంది. శుక్రవారం 4వ,రోజు దీక్షా శిబిరం నుండి ప్రధాన రహదారి గుండా ఇంటి స్థలాలు కేటాయించాలని ప్లకార్డులు చేతబూని ప్రదర్శనగా వెళ్లి ట్యాంక్ బాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.. ఈసందర్భంగా ఐఎంఏ అసోసియేషన్ నాయకులు డాక్టర్ చక్రదారి సంఘీభావం తెలిపి ప్రసంగించారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రబుత్వం ఇళ్ల స్థలాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం దీక్షలో కూర్చున్నారు ఈదీక్షలకు పలుప్రజా సంఘాల నాయకులు ముదిరాజ్ సంఘ నాయకులు వై సాయన్న, బొండ్ల గంగాధర్, ఉపాధ్యాయసంఘనాయకులు భూమన్న, తెలుగు పండిట్ బి,వెంకట్, సంఘీభావం తెలిపారు.

### ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వంపై పోరాడుతా : ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

ఎమ్మెల్యే మాహేశ్వరెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని ప్రగల్భాలు పలికి రెండేళ్లుగా కుంటి సాకులు చెపుతూ కాలయాపన చేస్తుందని అన్నారు. నేను ఇంచార్జి మంత్రితో మాట్లాడి మీ సమస్యను పరిష్కరించేలా కృషిచేస్తానని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలంతోపాటు ఇళ్ళు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్, ఉర్దూ పాత్రికేయులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవాలని భారీ ర్యాలీ




**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి స్లమ్ ఏరియా తుఫాను తో నష్టపోయిన ప్రాంతాలను సర్వే చేసి ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎం మండల నాయకులు కుక్క మూడి రవీందర్ అధ్యక్షతన భారీ ర్యాలీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నల్లని శ్రీనివాస్ మాట్లాడుతూ 100 ఫీట్ రోడ్డు కొట్టుకుపోయిన డ్రాప్ వాల్ తెగిపోయిన ప్రభుత్వము మరమ్మత్తులు చేయట్లేదని రోడ్డు సరిగా లేకపోవడం వల్ల అనేక యాక్సిడెంట్లు జరుగుతున్న పట్టించుకోవట్లేదు అని అన్నారు గోపాల్పూర్ చెరువు దురాక్రమణ అవుతే ఆ భూమిని రక్షించడం కోసం సిపిఎం ఎర్రజెండా పాతి గుడిసె వేసింది కానీ అక్కడున్న పేదలకు చెరువు భూమిని కన్వర్ట్ చేసి పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వాలని స్మశాన వాటిక కమ్యూనిటీ హాల్లో నిర్మించి భూమిని రక్షించాలని అన్నారు. మండల కమిటీ సభ్యులు నాగేల్లి అనిత మాట్లాడుతూ మా ప్రాంతంలో సీఎం వచ్చి పోయిన కూడా వరద బాధితులకు అందరికీ ఇచ్చినట్లే మాకు నిధులు ఇచ్చారు తప్ప నష్టపోయిన కుటుంబాలకు లక్ష రూపాయల వరకు నష్టపరిహారము ఇవ్వాలని 80 ఫీట్ల రోడ్డుకి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసి సైడ్ డ్రైనేజీ నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తవటం పెద్ద వెంకన్న వల్లెపు రాజు జి అరుణ అనిత బొట్ల లత రాధిక స్వప్న ఏ రవీంద్ర చారి సబిత సమ్మయ్య లాలూ నాయక్ పాల్గొన్నారు



# రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు

**పర్వతగిరి, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** మండలంలోని అన్నారం పల్లవి మోడల్ స్కూల్లో 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు హాజరై ప్రారంభించనున్నారు. అన్నారం పల్లవి మోడల్ స్కూల్ వేదికగాపోటీలు డిసెంబర్ 30 నుండి జనవరి 1, 2026 వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ వారు తెలిపారు. ఇందులో33 జిల్లాల నుండి ఎంపికైన జట్లు పాల్గొంటున్నాయి. క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీయడం, రాష్ట్రంలో షూటింగ్ బాల్ క్రీడను అభివృద్ధి చేయడం ఈ పోటీల లక్ష్యంగా వారు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల నుండి వడ్ల పంపిణీలో భారీ తేడాలు

- దగ్గరి మిల్లులను వదిలిపెట్టి దూరం మిల్లులకు పంపణీ
- దగ్గర మిల్లులకు అలాట్మెంట్ చేయాలని మిల్లర్స్ ఆందోళన



**కాటారం, డిసెంబర్ 27 (జనంసాక్షి):** కాటారం మండల పరిధిలోని సహకార బ్యాంకు ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు కాటారం మండల పరిధిలోని రేగులగూడెం దామరకుంట గంగారం విలాసాగర్ అనే కొనుగోలు కేంద్రాల నుండి మహాలక్ష్మి ఇండస్ట్రీస్ దామరకుంటకు అలాట్మెంట్ చేశారు. ఎందుకు ఏమో కానీ, దామరకుంట రైస్ మిల్లుకు ధాన్యాన్ని ఇవ్వడం లేదని మిల్లు యజమానులు ఆవేదన చెందుతున్నారు. సహకార బ్యాంకు ద్వారా కొనుగోలు చేసిన వడ్లను జిల్లాలోని వివిధ రైస్ మిల్లులకు అలాట్మెంట్ ప్రకారం ధాన్యాన్ని దిగుమతి చేస్తారు. దగ్గర మిల్లులకు కాదని చిట్యాల మండలం రైస్ మిల్ కు వడ్లను ఎక్కువ శాతం పంపిస్తున్నారని రైస్ మిల్లర్స్ ఆవేదన చెందుతున్నారు. వెనుకబడిన ప్రాంతం మారుమూల గ్రామాల్లో కొంతమంది కలిసి రైసుమిల్లులను కట్టుకున్న అధికారులు కనికరించడం లేదని ఇక్కడి ప్రాంత వాసులకు రైస్ మిల్ వలన లాభాలు అధికంగానే ఉంటాయి. కానీ గవర్నమెంట్ సప్లై చేసే వడ్లను కావాలని దూరప్రాంత మిల్లులకు పంపిస్తున్నారు. ఇక్కడ మిల్లర్స్ బాగుపడితే ఇంకెవరైనా రైస్ మిల్లు కట్టేందుకు ముందుకు వస్తారు. ఇక్కడి ప్రజలకు ఇక్కడి పంట దిగుమతి చేస్తే రైస్ మిల్ యజమాని కూడా లాభం పొందుతాడు. అధికారులు కావాలని కక్షగట్టి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న రైస్ మిల్లులకు కావాలని కొనుగోలు సెంటర్లు రవాణా చేస్తున్నారు. దీనిపై వెంటనే చర్య తీసుకొని ఈ ప్రాంత వాసులకు ప్రజలకు రైస్ యజమానులకు లాభం చేకూర్చే ఇక్కడి ప్రాంతం డెవలప్ అవుతుందని కోరుకుంటున్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో మెరిసిన చెరుపల్లి క్రీడాకారులు

- క్రీడాకారులను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మంగపేట, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో చెరుపల్లి క్రీడాకారులు అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభను కనపరచి మెడల్స్ పొందారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ 100 మీటర్ల రన్నింగ్ పోటీల్లో ద్వితీయ స్థానం పొందిన ఎదురుగట్ల రాజ్ కుమార్, రాష్ట్రస్థాయి జావిలిన్ త్రో క్రీడలో ఏంపెల్లి రంజిత్ ద్వితీయ స్థానం పొంది మెడల్స్ పొందారు. ఈ సందర్భంగా చెరుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ ముత్తినేని ఆదినారాయణ, తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఏంపెల్లి వీరస్వామి లు కలిసి అథ్లెటిక్స్ క్రీడల్లో సత్తా చాటిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో సత్తా చాటి స్వగ్రామమైన చెరుపల్లి గ్రామం పేరును రాష్ట్రస్థాయిలో నిలిపారు అని వారిని అభినందించారు. పేదరికాన్ని లెక్కచేయకుండా ముందుకు సాగి రాష్ట్రస్థాయిలో మెడల్స్ పొందడం అభినందనీయమని అలాగే జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొనే విధంగా మా వంతుగా కృషి చేస్తూ ఈ విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి క్రీడాకారులకు సహాయ సహకారాలు అందజేస్తామని వారు తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన చూపి ఒలంపిక్స్ క్రీడల్లో పాల్గొనే దిశగా క్రీడాకారులు దృష్టి సారించాలని వారు కోరారు.

# అధైర్యపడకండి.. నేనున్నా..

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**మల్హర్, డిసెంబర్ 26(జనం సాక్షి) :** ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మల్హర్ మండలం వల్లెంకుంట గ్రామానికి చెందిన యువకుడు మంథని గణేష్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. మంథని గణేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రోడ్డు ప్రమాదం ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కు వినియోగించు కోవడానికి స్వగ్రామానికి వచ్చిన యువకుడు ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి పూడ్చలేని నష్టం జరిగిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మక్క జాతర విజయవంతానికి అందరూ సహకరించాలి

- జాతర గౌరవ అధ్యక్షుడు చల్లా సుధీర్ రెడ్డి
- వేలంపాటల ద్వారా వచ్చిన ఆదాయం14 లక్షల 49 వేలు



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ,జిట్టగూడెం గ్రామపంచాయ తీ పరిధిలోని మల్లన్న గండి రిజర్వాయర్ వద్ద జనవరి 28 నుంచి జరుగు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతానికి అందరు సహకరించాలని స్టేషన్ ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ, సమ్మక్క, సారలమ్మ జాతర గౌరవ అధ్యక్షుడు చల్లా సుధీర్ రెడ్డి కోరారు. సమ్మక్క జాతరలోభాగంగా తాటికొండ గ్రామ పంచా యతీ కార్యాలయంలో శుక్రవారం తాటికొండ సర్పంచ్ మారపాక సుజనా శ్రీనివాస్, జిట్టగూడెం సర్పంచ్ బానోతు బాలునాయక్, గౌరవఅధ్యక్షుడు చల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కొబ్బరికాయలు, బంగారం( బెల్లం), కోళ్లు, పెద్ద తీర్థానికి వేలంపాటలు నిర్వహించారు. ఈ వేలం పాటల్లో కోళ్లకు గాను ఉమ్మగొని హరీష్ 3,90,000, (బంగారం) బెల్లం కు గాను సిద్దుల అరవిం ద్ 91000, కొబ్బరికాయల గాను మారపాక ఏలియా 1,22,000, పెద్దతీర్థం గాను ఎడమ రవి 8,46,000 దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు చల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వేలం పాటలు దక్కించుకున్నవారు నేడు డిసెంబర్ 27నుండి ఫిబ్రవరి 28 వరకు వారి యొక్క అమ్మకాలు కొనసాగిం చవచ్చని అన్నారు. జాతర విజయవంతనికి ప్రతి ఒక్క రు సహకరించాలన్నారు. జాతర అభివృద్ధి కోసం దాతలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సర్పంచ్ మారపాక సుజనా శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎడమ కట్టమల్లు, జిట్టగూడెం సర్పంచ్ బానోతు బాలునాయక్,ఉపసర్పంచ్ లునావత్ రజిత రవీందర్,వివిధ పార్టీల నాయకులు,అన్ని కుల సంఘా ల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పైపు లైన్ పగిలి నీరు వృధా

- స్పందించి మరమ్మతు చేపించిన సర్పంచ్ గోపాల్



**దస్తూరాబాద్, డిసెంబర్ 26 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి దగ్గర గల సీసీ రోడ్డు పక్కన మిషన్ భగీరథ పైపు లైన్ పగిలి నీరు వృధాగా రోడ్డు పైకి వస్తున్నాయని, దీని వల్ల రోడ్డు పై వెళ్లే వారికి ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు సర్పంచ్ కి తెలిపారు. విషయం తెలుసుకున్న నూతన సర్పంచ్ గోపాల్ అక్కడి వెళ్లి సమస్యను పరీక్షించి వెంటనే సిబ్బందిని పిలిపించి మరమ్మతులు చేపించారు. గ్రామం లో ఎక్కడ సమస్యలు ఉన్న నాకు తెలుపండి అని ఆయన అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఏ సమస్యలు ఉన్న వెంటనే సమస్యను పరిష్కరించే విదంగా చర్యలు తీసుకుంటాను అని ఆయన అన్నారు.

# సైబర్ నేరాల పేరుతో వచ్చే మెసేజులు

- నకిలీ బ్యాంక్ కాల్స్ మోసగాళ్లను ప్రజలు నమ్మకండి
- డీఎస్పీ సూర్యనారాయణ



**మహదేవపూర్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** సైబర్ నేరాల మూసలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేవైసీ పేరుతో వచ్చే మెసేజ్లు నకిలీ బ్యాంక్ కాల్స్ ద్వారా మోసగాళ్లు ప్రజల నుంచి డబ్బులు దోచుకుంటున్నారని డీఎస్పీ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం మహదేవపూర్ గ్రామపంచాయతీలో కార్యాలయంలో గ్రామపంచాయతీ సర్పంచ్ హసీనా భాను అధ్యక్షతన సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాటారం డిఎస్పి సూర్యనారాయణ మహదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజల సమక్షంలో సైబర్ మోసగాళ్ల నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి సూర్యనారాయణ మాట్లాడుతూ. నకిలీ బ్యాంక్ కాల్స్ ద్వారా మోసగాళ్లు ప్రజల నుంచి డబ్బులు దోచుకుంటున్నారని ఎవరైనా అనుమానాస్పద లింకులు పంపితే క్లిక్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని ఓటీపీ ఏటీఎం వివరాలు బ్యాంకు పాస్వర్డ్లు ఎవరితోనూ పంపించుకోకూడదని సూచించారు. అలాగే వాట్సాప్ లో వచ్చే ఏపీకే డౌన్లోడ్ చేయవద్దని సైబర్ మోసానికి గురి అయితే వెంటనే 19 30 హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలని డి.ఎస్.పి తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ చుట్టూ ఉన్నవారికి కూడా సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. గ్రామంలో సీసీ కెమెరాలు అమర్చాలని మోసాలు జరగకుండా ఉండాలంటే నిఘా నేత్రాలు అవసరమని ప్రజలకు ఇబ్బంది కాకుండా ఉండాలంటే గ్రామంలో సీసీ కెమెరాలు అవసరమని నిఘా నేత్రాల ద్వారా గ్రామంలో ఇలాంటి హవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండాలంటే సీసీ కెమెరాలు అవసరమని. మనకు పరిసరాల పరిశుభ్రత ఎంత అవసరమో సీసీ కెమెరాలు కూడా అంత అవసరమం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ సహకరించాలని డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు ఎస్సై టు శశాంక్ గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ శ్రీజ వార్డు సభ్యులు గడ్డం స్వామి అస్రార్ సురేష్ పోటీ శైలజ. ఏం డి నహి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భార్యపై హత్యాయత్నానికి పాల్పడిన భర్త అరెస్ట్

- ఆత్మకూరు సిఐ ఆర్.సంతోష్



**ఆత్మకూరు, డిసెంబర్ 26 (జనం సాక్షి):** కట్టుకున్న భార్య గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడిన భర్త సంఘటన హన్మకొండ జిల్లాలోని ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగిందని ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్ తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మంద అనూష నుంచి హత్యాయత్నం, వేధింపులపై ఫిర్యాదు అందుకున్నామని ఆత్మకూరు సీఐ తెలిపారు . సంఘటన లో తీవ్ర గాయాల అయిన అనూష ను ఆస్పత్రి లో చేరారని అన్నారు.సంఘటనా స్థలాన్ని క్లూస్ టీం ద్వారా పరిశీలించిన ట్లు వెల్లడించారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి విచారించామని చెప్పారు.మంద రవి ఒప్పు కున్నారని ఈ మేరకు నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు .అనంతరం నిందితుడిని పోలీస్ స్టేషన్ కు తరలించి అరెస్టు చేసి రిమాండ్ చేశా మని అన్నారు. తదుపరి న్యాయస్థానంలో హాజరు పరుచనున్నట్లు ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్ తెలిపారు.

## ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



**మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 26 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి 66వ జన్మదినం సందర్భంగా ఆయనకు దళిత రత్న అవార్డు గ్రహీత, సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అభివృద్ధి ప్రదాతగా, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న నాయకుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని పార్నంది రామయ్య పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రోలింగ్ హిల్స్ లో ఉన్న వేం నరేందర్ రెడ్డి నివాసంలో పార్నంది రామయ్య స్వయంగా మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త జీఓతో జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగదు

● తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన అక్రెడిటేషన్ మార్గదర్శకాలు వృత్తిపరమైన జర్నలిస్టులను నష్టపర్చవని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేసారు. సంక్షేమ చర్యలు ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ వర్తించడంతో పాటు ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు యోచిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వపు అక్రెడిటేషన్ ఉత్తర్వులు ఉర్దూ జర్నలిస్టుల పట్ల అనుసరించిన వివక్షతను, చిన్న పత్రికల పట్ల చూపిన చిన్న చూపును తెలంగాణ హైకోర్టు కొట్టి వేసిన అంశాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసారు. ఈ నేపథ్యంలోనే వాటిని కొత్త జీఓలో మార్పు చేసిన విషయాన్ని ఆయన వెల్లడించారు. నూతన జీఓపై కొందరు ఉద్దేశ్యపూర్వకంగా అవాస్తవాలను వెల్లడిస్తూ, వక్రీకరిస్తూ సంక్షేమ చర్యలు విలేకరులకు మాత్రమే వర్తిస్తాయని చెబుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేసారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. వృత్తిపరమైన జర్నలిస్టులందరికీ ఇవి వర్తిస్తాయని ఆయన స్పష్టం చేసారు. ఈ విషయాలపై అవసరమైతే వివరణ కోరవచ్చని ఆయన సూచించారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యల పట్ల ముఖ్యమంత్రితో, సమాచార శాఖ మంత్రితో ఎప్పుడైనా మాట్లాడడానికి అవకాశాలు ఎలాగూ ఉంటాయన్నారు. ఇందుకు విరుద్ధంగా ఓ రాజకీయ ఎత్తుగడతో కొన్ని శక్తులు ఆందోళన చేయాలని తలపెట్టడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల రేవంత్ రెడ్డి నాయకత్వాన ఉన్న ప్రజా ప్రభుత్వం సానుకూల పరిష్కారానికి వెళుంది తప్పా గత ప్రభుత్వం మాదిరిగా వివక్షత చూపే అవకాశమే లేదని ఆయన తెలిపారు. నూతన జిఓపై పనిగట్టుకొని కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని విశ్వసించరాదని వర్కింగ్ జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఎంపీడీవో మహేష్‌కు సన్మానం



**గుర్రంపోడు, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గుర్రంపోడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఓఖఆూ) మహేష్ జిల్లా స్థాయి ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆయనకు ఈ ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఎన్నికల ప్రక్రియను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించి, విజయవంతం చేయడంలో ఎంపీడీవో మహేష్ కీలక పాత్ర పోషించారని కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మండల స్థాయిలో విధులను సమర్థవంతంగా నిర్వహించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల మండల కార్యాలయ సిబ్బంది మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో మహేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.


## క్రీడాకారులకు ఫుట్బాల్ కిట్ల పంపిణీ



**ఖమ్మం, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** వి వెంకటాయపాలెం నుండి తెలంగాణ అండర్-19 ఫుట్‌బాల్ జాతీయ జట్టుకు ఎంపికైన మారికంటి కిరణ్మయి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి మణిపూర్ వెళ్లనుండగా, ఆమెకు వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్ అధినారాయణ, కాంగ్రెస్ నాయకులు జంగాల శ్రీనివాస్, కిలారి వెంకట రమణ, పరిటాల ముత్తయ్య, బనోత్ కిశోర్ మూడుశంకర్ ఇతర నాయకులు కలిసి రూ.22,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయం ద్వారా కిరణ్మయి మణిపూర్‌లో జరిగే నేషనల్ పోటీల్లో పాల్గొనగలుగుతుందని పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుల్లకందం పురుషోత్తం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 22 మంది క్రీడాకారులకు ఫుట్‌బాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కిట్లను అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, పుల్లకందం సత్యనారాయణ మూర్తి, మైలవరపు నాగేశ్వరరావు క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ కోచ్ కల్యాణపు ఆదర్శ్, సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు కిలారి సాయిరాం, గోపిచంద్, వీరబాబు, కోటి తదితరులు మరియు ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** ఇందిరమ్మ మొదటి విడతలో మంజూరైన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవడంతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో గృహప్రవేశాలు జరుపుకున్నారు. మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు లో లబ్ధిదారులు మూడు విజయ, భూక్య కళావతి ఇందిరమ్మ ఇళ్ళకు శుక్రవారం స్థానిక సర్పంచ్ బానోతు పూల్ బంతి రవి నాయక్, ఉప సర్పంచ్ చేతుల నాగేశ్వరరావు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిధారుల కుటుంబ సభ్యులతో రిబ్బన్ కట్ చేసి సాదరంగా గృహప్రవేశాలు చేయించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చాలా బాగా నిర్మించుకున్నారని, ఇందిరమ్మ ఇంటి కలను నెరవేర్చుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. అందంగా



నిర్మించిన మేస్త్రులను ఎమ్మెల్యే చేతుల మీదుగా శాలువాతో సన్మానించారు. మొదటి విడత లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయించాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్, పంచాయతీ కార్యదర్శి,మండల పార్టీ అధ్యక్షులు భుక్యా దేవా నాయక్,నాయకులు ఈది గణేష్, కాలె ప్రసాద్ రావు, బానోతు బద్రు నాయక్, ఆత్మ కమిటి చైర్మెన్ బోడా మంగిలాల్,భుక్యా రవి, మార్కెట్ కమిటి డైరెక్టర్ భూక్య శివలాల్, మాలోత్ రాందాస్ నాయక్,లాకావత్ లింబియా (బోడక) మండలంలోని పలు గ్రామపంచాయతీ సర్పంచులు, స్థానిక నాయకులు పాల్గోన్నారు.

# రవీంద్ర శర్మ మరిన్ని యాగాలు చేయాలి




**తూప్రాన్, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** రవీంద్ర శర్మ మరిన్ని యాగాలు చేయాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. వెంకటాపూర్ శివారులో గల ఆయుధ చండీయాగంలో కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. లలితా దేవి అమ్మవారు అందరిని చల్లగా చూడాలని అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో దీవించాలని కోరినట్లు తెలిపారు దేవీ ఉపాసకులు శ్రీ లలితా సేవా సమితి వ్యవస్థాపకులు, శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయం వెంకటాపురం నిర్మాత బ్రహ్మ శ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయుత చండీయాగంలో ఐదో రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం,అరుణ పారాయణ,అమ్మవారి మహాపూజ ఆవాహిత స్థాపిత దేవతా పూజలు, లక్ష్మీ గణపతి, రుద్ర, చండీ హవనాలు, మూల మంత్ర హవనం, అనంతరం మహా పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అవబృథ స్నానం, మహదాశీర్వచనం, ఋత్విక్సన్మానం నిర్వహించారు.శ్రీ లలితా సేవా సమితి-తూప్రాన్ వారు బ్రహ్మశ్రీ ఆకెళ్ళ జయకృష్ణ శర్మ సిద్ధాన్తి గారికి సిద్ధాన్త రత్నాకర బిరుదు ప్రధానం చేశారు.తర్వాత రవీంద్ర శర్మ గారి శిష్యులు ఆయనకు పల్లకీ సేవ,పుష్పాభిషేకం నిర్వహించారు, ఈ సందర్భంగా తెలంగాణ మాసపత్రిక పూర్వ సంపాదకులు బ్రహ్మ శ్రీ అష్టకాల రామ్మోహన్ శర్మగారు రవీంద్ర శర్మ గారికి "ఆర్షధర్మ ప్రభాసక" బిరుదు ప్రధానం చేశారు.సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సూర్య ప్రకాష్ రావుచే నీరాజన సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నైమిశారణ్యం క్షేత్రం ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ భాస్కర శాస్త్రి, గాణగా పురం క్షేత్రం ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ ప్రసన్న భట్ పాల్గొని తీర్థ ప్రసాదాలు, ఆశీస్సులు అందించారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ గారు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గారు,మాజీ ఫారెస్ట్ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప రెడ్డి స్థానిక నాయకులు, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ గారు,ఎస్సై ఐ శివానందం,ఎఋూాచైర్మన్ జగన్మోహన్ శర్మ, అధ్యక్ష కార్యదర్శులు మోత్కూరు రామేశ్వర రావు, వైద్య ప్రభాకర్ శర్మ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## త్వరితగతిన కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి



**ఖమ్మం రూరల్, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** ఖమ్మం రూరల్ మండలం లోని యం.వెంకటాయపాలెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గిడ్డంగుల సంస్థ కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. ముందుగా నిర్మాణ పనుల గురించి కాంట్రాక్టర్,ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. కోల్డ్ స్టోరేజ్ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకుందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేసి సకాలంలో అప్పగించాలన్నారు.

ప్రశంసా పత్రం అందుకున్న పంచాయతీ కార్యదర్శి నాగరాజు

**గుర్రంపోడు డిసెంబర్ 26 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో విధులు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గుర్రంపోడు మండల కేంద్రం పంచాయతీ కార్యదర్శి సిహెచ్. నాగరాజు జిల్లా స్థాయి ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నాగరాజుకు ఈ ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఎన్నికల ప్రక్రియలో నిబద్ధతతో పనిచేసి, విధులను విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి అవార్డు అందించినందుకు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**మహేశ్వరం, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం మహేశ్వరం మండలంలోని మాణిక్యమ్మ గూడ,పులిమక్త,నాగిరెడ్డి పల్లి గ్రామాలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులను సబితా ఇంద్రారెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధికి నిధులను తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తానన్నారు.సర్పంచులు ఏ చిన్న సమస్య వచ్చిన తక్షణమే స్పందించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయిందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు.ఈ కార్యక్రమంలో మాణిక్యమ్మ గూడ గ్రామ సర్పంచ్ జెన్నాపల్లి పద్మ కృష్ణ,మాజీ



పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి,పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సంతోష్ గౌడ్

**తాండూరు, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో యువనాయకుడు సంతోష్ గౌడ్ చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ముందుగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువనేత సంతోష్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని వీడిన మొదటి రోజు




నుంచే చాలా బాధపడ్డానని తెలిపారు. ఇప్పుడు అన్నదమ్ములతో కలిసి మళ్లీ సొంత ఇంటికి చేరినంత ఆనందంగా ఉందన్నారు. రోహిత్ అన్న నాయకత్వంలో పనిచేసి బీఆర్ఎస్ పార్టీనీ బలోపేతం చేసేందుకు పార్టీలో చేరినట్టు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు వేణు గౌడ్ సంజీవరావు,చిన్న స్వామి రవి, యోగానంద్, చంటియాదవ్ ,రజక నర్సింలు, మోహన్, సతేందర్ స్వామి ఉన్నారు.

## రైతుల విద్యుత్ సమస్య పరిష్కారం



**సూర్యాపేట, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో గ్రామంలో లో వోల్టేజీ సమస్య తీరుతుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.ఆత్మకూర్(ఎస్) మండలంలోని బోరింగ్ తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌పార్మర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, బోరింగ్ తండా సర్పంచ్ బిచ్చు నాయక్, కొత్త తండా సర్పంచ్ వెన్నెల పాండు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు చంప్లా,నాయకులు వాగ్య నాయక్, రవి నాయక్, గోవర్ధన్, కోట్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక

● ఆల్ఫా హై స్కూల్ 1993-96 బ్యాచ్


**రామన్నపేట, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** కాలం దూరం చేసిన స్నేహ బంధాలు, మూడు దశాబ్దాల తర్వాత కలిసిన బాల్య స్నేహాలు మళ్లీ దగ్గరయ్యాయి. ఆల్ఫా హై స్కూల్ పూర్వ విద్యార్థులు 30 ఇయర్స్ యూనియన్ (పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆల్ఫా హై స్కూల్ 1993?96 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాల అనంతరం మళ్లీ ఒకే చోట కలుసుకుని ఆత్మీయ అనుబంధాలను పంచుకున్నారు. శుక్రవారం రామన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఎంతో ఉత్సాహభరితంగా, భావోద్వేగంగా కొనసాగింది. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, విద్యార్థి దశలోని అనుభవాలు, గురువుల సహకారం, పాఠశాల జీవితంలోని మధుర క్షణాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాటి గురువులను పూల వర్షంతో, పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభించి, కొంతకాలం క్రితం మరణించినటువంటి సహచర విద్యార్థిని బట్టె సంతోషిని స్మరించుకుంటూ గురువులు, విద్యార్థులు రెండు నిమిషాల మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. విద్యార్థుల స్వీయ పరిచయంతో ప్రారంభమైన ప్రసంగం జీవితంలోని మధుర జ్ఞాపకాలను పంచుకునే వేడుకగా కొనసాగింది. విద్యార్థి దశలో గురువులు అందించిన మార్గదర్శకాలు తమ జీవితాల్లో కీలక పాత్ర పోషించాయని పలువురు విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తుచేశారు. కొందరు విద్యార్థులు తమ జీవిత ప్రయాణంలో పాఠశాల ఇచ్చిన విలువలు ఎంతో ఉపయోగ పడ్డాయని వివరించారు. అనంతరం అతిథులుగా పాల్గొన్న ఆల్ఫా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ ఉపాధ్యాయులు సత్యనారాయణ , సురేష్, మమతా , అస్మత్ ఉన్నీసా మాట్లాడుతూ..మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ ఇలా అందరిని కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మీరు ఈ స్థాయికి ఎదగడంలో విద్యతో పాటు విలువలను మరిచి పోలేదని నేడు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు మీ జీవితాలకు బలంగా నిలిచాయని, మంచి మనిషిగా ఉండడమే నిజమైన విజయమని వివరించారు. మల్లికార్జున ప్రత్యేకంగా మాట్లాడుతూ..ఈ పాఠశాల నుంచి చదువుకున్న ఎందరో విద్యార్థులు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఇతర ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారని, అలాంటి వారందరూ ఒక వేదికగా ఏర్పడి కన్నతల్లి లాంటి పుట్టిన ఊరు కోసం, ఊరి ప్రజల కోసం ఏవైనా సాంఘిక, వైద్య సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. విద్యార్థులుగా మీరు మాకు ఇచ్చే



గురుదక్షిణ అంతకంటే మరొకటి ఉండదని అన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన విద్యార్థులు సాధ్యమైనంత మేరకు తమ వంతు సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కలయిక మీ విద్యార్థులకే కాదు, మా సహచర ఉపాధ్యాయులందరికీ కూడా గొప్ప వేదిక అని కొనియాడారు. ఈ రీయూనియన్ ద్వారా మళ్లీ పాత స్నేహ బంధాలు బలపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ ఉపాధ్యాయులను పూలమాలవేసి శాలువాతో సన్మానించి, 30 ఇయర్స్ రీ యూనియన్ జ్ఞాపికను అందజేశారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల చేతులపై జ్ఞాపకలను అందుకొని, గ్రూప్ ఫోటోతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో.. పూర్వ విద్యార్థులు భవాని, ఉమా, రజిత, వరలక్ష్మి, సర్ధ చంద్రశేఖర్, మహమ్మద్ రఫీ, మహమ్మద్ ముస్తాక్ అలీ, తడకమళ్ళ చంద్రశేఖర్, రత్న మధు బాబు, పొట్ట రవి, బొల్లం శ్రీనివాస్, శంభాల ఆంజనేయులు, ఎదుగాని మహేందర్, వెంకన్న చారి, గర్దాసు ఉపేందర్, డాక్టర్ కల్యాణ వరప్రసాద్, మందాడి నవీన్ రెడ్డి, చెరుకు ఉపేందర్ పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో నల్గొండ జిల్లా బీసీలకు ప్రాధాన్యం కల్పించాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 26 (జనం సాక్షి) :** నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ తరపున బీసీ వర్గానికి చెందిన ఎంపీ,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ గాని లేరని జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు రాజకీయాల్లో ఎలాంటి ప్రాతినిధ్యం దక్కడం లేదని కావున త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ఈరోజు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ఎంపీ,



ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా టికెట్ల కేటాయింపుల్లో బీసీలకు టికెట్లు ఇవ్వకుండా చేశారని చాలామందికి నామినేటెడ్ పదవులు ఇస్తామని ఆశపెట్టారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా ఇంతవరకు నియమిత పదవులు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 42 శాతం మీ చేతిలో ఉన్న నామినేటెడ్ పదవులు బీసీలకు ఇచ్చి సామాజిక న్యాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# 2026 కవాసకి వెర్సిస్ 650 లాంచ్

**న్యూఢిల్లీ:**కవాసకి ఇండియా ఇటీవలే 2026 వెర్షన్ నింజా 650ను లాంచ్ చేసింది. ఇప్పుడు బ్రాండ్ తన 'వెర్సిస్ 650' అప్డేటెడ్ వెర్షన్‌ను మార్కెట్లో రూ. 8.63 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు ప్రవేశపెట్టింది.ధర మునుపటి మోడల్ కంటే రూ. 15,000 ఎక్కువ.కంపెనీ లాంచ్ చేసిన..



లేటెస్ట్ వెర్సిస్ 650 బైక్ కాస్మొటిక్ అప్డేట్స్ పొందినప్పటికీ.. ఎటువంటి యాంత్రిక మార్పులు పొందలేదు. కాబట్టి అదే 649 సిసి లిక్విడ్-కూల్డ్ ప్యారలల్ ట్విన్ ఇంజన్ 8,500 ఆర్‌పిఎమ్ వద్ద 67 హెచ్‌పి పవర్.. 7,000 ఆర్‌పిఎమ్ వద్ద 61 ఎన్ఎమ్ పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 6 స్పీడ్ గేర్‌బాక్స్ కలిగి, ఉత్తమ పనితీరును అందిస్తుంది.కవాసకి వెర్సిస్ 650 కొత్త పెయింట్ స్కీమ్‌ను పొందుతుంది. ఇది మెటాలిక్ స్పార్క్ బ్లాక్‌తో కూడిన మెటాలిక్ గ్రాఫైట్ గ్రే, డార్క్ షేడ్. ఈ వెర్షన్ ప్రస్తుతం 2025 వెర్షన్‌తో పాటు అమ్మకానికి ఉంది. ఈ లేటెస్ట్ బైక్.. స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీతో 4.3 అంగుళాల %ఖీ% కలర్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను పొందుతుంది. కవాసకి ట్రాక్షన్ కంట్రోల్, ఎకనామిక్ రైడింగ్ ఇండికేటర్, ఫోర్ వే అడ్జస్టబుల్ విండ్‌స్క్రీన్, ఏబీఎస్ వంటి ఫీచర్స్ కూడా ఉన్నాయి.

# పదేళ్లలో భారీగా పుంజుకున్న ఆవిష్కరణల సూచీ

**గడిచిన దశాబ్ద కాలంలో భారతదేశం ప్రపంచ ఆవిష్కరణల సూచీలో ఎంతో ప్రగతి సాధించింది. 2015లో 81వ స్థానంలో ఉన్న భారత్ 2024 నాటికి 39వ స్థానానికి చేరుకోవడం హర్షణీయం.ఇది దేశంలో మారుతున్న ఆర్థిక, సాంకేతిక ముఖచిత్రానికి నిదర్శనం. డబ్ల్యూఐపీవో విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, భారత్ తన స్థానాన్ని స్థిరంగా మెరుగుపరుచుకుంటూ ఆవిష్కరణల కేంద్రంగా అవతరిస్తోంది.గత పదేళ్లలో భారత్ సాధించిన ర్యాంకులు దేశంలో వచ్చిన గుణాత్మక మార్పులను సూచిస్తున్నాయి.**

**న్యూఢిల్లీ:**

బలమైన స్టార్టప్ ఎకోసిస్టమ్.. భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది. 2014లో కేవలం కొన్ని వందల స్టార్టప్‌లు ఉండగా, నేడు ఆ సంఖ్య 1.40 లక్షలు దాటింది. 110కి పైగా యూనికార్న్ కంపెనీలు దేశంలో ఆవిష్కరణల జోరును పెంచాయి.ప్రభుత్వ విధానాలు, డిజిటల్ విప్లవం.. యూపీఐ వంటి డిజిటల్ పేమెంట్ వ్యవస్థలు ప్రపంచ దేశాలను సైతం ఆకర్షించాయి. ఇది ఆర్థిక లావాదేవీలనే కాక, కొత్త రకమైన ఫిన్‌టెక్ ఆవిష్కరణలకు దారితీసింది. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి అటల్ ఇన్నోవేషన్ మిషన్‌లో భాగంగా 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్' కీలక పాత్ర పోషిస్తున్నాయి. పరిశోధన, అభివృద్ధిపై దృష్టి.. ప్రభుత్వం 'అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ వంటి సంస్థల ద్వారా పరిశోధనలకు భారీ నిధులను కేటాయిస్తోంది. సైన్స్ అండ్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల సంఖ్యలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానాల్లో ఒకటిగా ఉండటం గమనార్హం. మేధో సంపత్తి హక్కుల బలోపేతం.. పేటెంట్ల రిజిస్ట్రేషన్



ప్రక్రియను సరళతరం చేయడం వల్ల భారత్ నుంచి స్వదేశీ పేటెంట్ల నమోదు పెరిగింది. 2015తో పోలిస్తే పేటెంట్ల మంజూరులో భారీ వృద్ధి నమోదైంది.


**భారత్ అందిపుచ్చుకున్న అవకాశాలు**

ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ సేవల ఎగుమతుల్లో భారత్ ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్ పరంగా ప్రపంచ దిగ్గజ సంస్థలు తమ పరిశోధనా కేంద్రాలను భారత్‌లో ఏర్పాటు చేయడం ద్వారా మన దేశం గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది.స్పేస్ టెక్నాలజీ, ఫార్మా రంగాల్లో తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఫలితాలను సాధించడంలో భారత్ తనదైన ముద్ర వేసింది.భారత్ 39వ స్థానానికి చేరుకున్నప్పటికీ మౌలిక సదుపాయాల కల్పన, ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను మరింత పెంచాల్సి ఉంది. విద్యావ్యవస్థ, పరిశ్రమల మధ్య సమన్వయాన్ని పెంచితే భారత్ టాప్-25 దేశాల జాబితాలోకి చేరడం ఏమాత్రం కష్టం కాదు.

# నష్టాల్లోనే ముగింపు

దేశీయస్టాక్మార్కెట్లుశుక్రవారంనష్టాలలోముగిశాయి. ఐటీ, ఆటో స్టాక్స్ లో అమ్మకాల ఒత్తిడి, సెన్సెక్స్ గడువు ముగియడంతో మార్కెట్ సెంటిమెంట్ మరింత మందగించింది.బీఎస్ఈ సెన్సెక్స్ 367.25 పాయింట్లు లేదా 0.43 శాతం నష్టపోయి 85,041.45 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 99.80 పాయింట్లు లేదా 0.38 శాతం నష్టంతో26,042.30 వద్ద స్థిరపడింది.టైటాన్, ఎన్టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ బీఎస్ఈలో టాప్ గెయినర్లుగా నిలిచాయి. మరోవైపుబజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ టాప్ లూజర్స్.ఎన్ఎస్ఈలో టైటాన్, హిండాల్కో, నెస్లే ఇండియా టాప్ విన్నర్లుగా ఉండగా, ఏషియన్ పెయింట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్ టాప్ లూజర్స్ గా నిలిచాయి.విస్తృత మార్కెట్లు కూడా ప్రతికూలంగానేముగిశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 0.23 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 ఇండెక్స్ 0.08 శాతం నష్టపోయాయి. సెక్టార్ వారీగా చూస్తేనిఫ్టీ ఐటీ 1.03 శాతం, ఆటో 0.52 శాతం నష్టపోయింది. మరోవైపు నిఫ్టీ మెటల్ 0.59 శాతం లాభంతో ముగిసింది.







# మేనేజర్‌ను నమ్మితే నిండా ముంచేశాడుగా..

### రూ.26 లక్షల ప్యాకేజీ మిస్!

ఒక కంపెనీలో ఉద్యోగం చేస్తున్నప్పుడు.. మరో జాబ్ ఆఫర్, మంచి శాలరీ ప్యాకేజీతో వస్తే ఎవరైనా వదులుకుంటారా? దాదాపు వదులుకోరు కదా!. అయితే.. ఓ వ్యక్తి మాత్రం తన మేనేజర్ మాటలు నమ్మి..చివరకు మోసపోయాడు. దీనికి సంబంధించిన ఒక ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది."తన విద్యార్థులలో ఒకరు, తన స్వస్థలానికి సమీపంలోని ఒక కంపెనీలో ఏడాదికి రూ. 15 లక్షల ప్యాకేజీతో పనిచేస్తున్నాడు. అతనికి వేరే చోట సంవత్సరానికి రూ. 26 లక్షల ప్యాకేజీతో ఆఫర్ వచ్చింది. ఈ జాబ్ కోసం.. చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేయనున్నట్లు మేనేజర్‌కు తెలిపారు. రాజీనామా విషయం చెప్పగానే.. ఇక్కడే ఉండండి, వచ్చే నెలలోనే మీకు.. మీరు పొందిన ఆఫర్‌కు తగిన హైక్ ఇస్తామని చెప్పారు. మేనేజర్ మాట విన్న ఉద్యోగి.. వేరే కంపెనీలో జాయిన్ అవ్వాలనే ఆలోచన మానుకున్నాడు. సరిగ్గా నెల రోజుల తరువాత.. మీటింగ్ జరిగింది. అప్పుడు



జీతం పెంచము, రూ.15 లక్షల ప్యాకేజీనే కొనసాగుతుందని మేనేజర్ చెప్పినట్లు" అమిత్ శేఖర్ అనే ఎక్స్ యూజర్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.జరిగిన విషయాన్ని చెబుతూనే.. మాటలపై నమ్మకం ఉండదు. ఏదైనా డాక్యుమెంట్ రూపంలో ఉంటేనే మంచిదని అన్నారు. అయితే తాను తన.. విద్యార్థికి వచ్చిన ఆఫర్ మిస్ చేసుకోవద్దని చెప్పాను. అయితే ఉన్న కంపెనీ తన స్వస్థలానికి దగ్గరగా ఉందని, మేనేజర్ మాట ఇచ్చారని చెప్పారు.ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పలువురు నెటిజన్లు తనదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు. మంచి ఆఫర్ వచ్చినప్పుడు.. ఉన్న కంపెనీలోనే ఉండిపోదాం అనుకుంటే, మీ విలువ తగ్గిపోతుందని కొందరు చెప్పారు.

# లిస్టింగ్‌కు శాంసంగ్ నో

- ప్రొడక్టులలో ఏఐ వినియోగంపై దృష్టి
- కన్జ్యూమర్ ఫైనాన్స్ విభాగం విస్తరణ

**న్యూఢిల్లీ:** దేశీయంగా లిస్టింగ్ యోచన లేదని దక్షిణ కొరియా దిగ్గజం శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ తాజాగా స్పష్టం చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)పై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలియజేసింది. వివిధ ప్రొడక్టులలో ఏఐను మరింత వినియోగించనున్నట్లు పేర్కొంది. కంపెనీకి అత్యంత ముఖ్యమైన దేశీ మార్కెట్లో అమ్మకాలు పెంచుకునేందుకు వీలుగా కన్జ్యూమర్ ఫైనాన్స్ విభాగాన్ని విస్తరించనున్నట్లు తెలియజేసింది.భారత్‌లో తయారీ కార్యకలాపాలను మరింత లోతుగా విస్తరించే యోచనలో ఉన్నట్లు శాంసంగ్ నైరుతి ఆసియా ప్రెసిడెంట్, సీఈవో జేబీ పార్క్ తెలియజేశారు. దేశీయంగా మొబైల్ ఫోన్ డిస్‌ప్లేల తయారీపై ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకానికి(పీఎల్ఐ) దరఖాస్తు చేసినట్లు వెల్లడించింది. ప్రపంచంలోనే మొబైల్ ఫోన్ తయారీకి నోయిడాలో అతిపెద్ద ప్లాంటును నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలకాలంలో ఇది కీలక ఎగుమతుల కేంద్రంగా ఆవిర్భవించింది.కాగా.. దేశీయంగా ఐపీవో చేపట్టడంపై స్పందిస్తూ పార్క్ ప్రస్తుతానికి అలాంటి ప్రణాళికలులేవని స్పష్టం చేశారు. అయితే ఇతర దక్షిణ కొరియా దిగ్గజాలు హ్యుందాయ్ మోటార్ ఇండియా, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇటీవల పబ్లిక్ ఇష్యూతో నిధుల సమీకరణ చేపట్టడం ద్వారా దేశీ స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయిన విషయం విదితమే. తద్వారా దేశీ కార్యకలాపాలను మరింత పటిష్ట పరచుకుంటున్నట్లు పరిశ్రమవర్గాలు పేర్కొన్నాయి.

# ఉందిలే మంచీకాలం ముందూముందూనా..


## ఇండియాలో భారీగానే అమెరికా టెక్ దిగ్గజాల ఉద్యోగాలు



**న్యూఢిల్లీ:**భారతీయ ఐటీ నిపుణుల్లో హెచ్1బీ వీసా ఆంక్షలు తీవ్ర ఆందోళన పుట్టిస్తున్నాయి. తమ భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలియక విదేశాల్లో ఉంటున్న భారతీయ ఐటీ నిపుణులు గందరగోళంలో పడిపోయారు.అమెరికాలో రెండోసారిఅధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు,హెచ్1బీ వీసా ఆంక్షల వస్తున్న నేపథ్యంలో భారత ఐటీరంగానికి ఊరట నిచ్చే విషయమిది.మనీ కంట్రోల్ కథనం ప్రకారం అమెరికాకు చెందిన ప్రధాన టెక్ సంస్థలు ఫేస్‌బుక్ అమెజాన్ ఆపిల్ మైక్రోసాఫ్ట్ నెట్‌ఫ్లిక్స్ గూగుల్ లాంటి సంస్థలు భారతదేశంలో సమిష్టిగా 32వేల మంది కొత్త ఉద్యోగులను నియమించుకున్నాయి. ఇది రానున్న కాలంలో కొనసాగనుంది. పెరగనుంది కూడా అని నిపుణులు అంచనావేస్తున్నారు. స్పెషలిస్ట్ స్టాఫింగ్ సంస్థ డేటా ప్రకారం, భారతదేశంలోని టెక్ దిగ్గజాల ఉద్యోగుల నియమాకల్లో ఇది సంవత్సరానికి 18 శాతం పెరుగుదల. అలాగే గత మూడేళ్ల కాలంలో ఇది అత్యధికం కూడా. ఫలితంగా మొత్తం భారతీయ ఐటీ ఉద్యోగుల సంఖ్య సంఖ్య 214,000కి చేరుకుంది. ఈ పెరుగుదల, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న ల్యాండ్‌స్కేప్‌లో ప్రత్యేక భారతీయ టెక్నాలజీ ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చు. ముఖ్యంగా ఈ ఏడాది మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి టెక్ దిగ్గజాలు, దేశంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, ఉద్యోగులను విస్తరించడం కోసం తమ పెట్టుబడులను రెట్టింపు చేశాయి.

**డిమాండ్ ఎక్కడ ఉంది?**

ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరిగినప్పటికీ, అమెరికన్ టెక్ దిగ్గజాలు సాధారణ పాత్రల కంటే టార్గెటెడ్ రోల్స్‌లో మాత్రమే నియామకాలను కొనసాగిస్తున్నాయని నీతి శర్మ అన్నారు. 2025లో, కంపెనీల్లో ఇంజనీరింగ్‌లో డేటా పాత్రలు, విశ్లేషణలు, క్లౌడ్ , సైబర్ సెక్యూరిటీ , గవర్నెన్స్ వంటి కొత్త డిజిటల్ నైపుణ్యాలపై దృష్టి సారించాయి. హెడ్ కౌంట్ తగ్గినా ఈ జాబ్స్‌కు డిమాండ్ దాదాపు 25-30 శాతం పెరిగిందని టీమ్ లీజ్ డేటా ద్వారా తెలుస్తోంది.అయితే ఏఐ విస్తరణ ప్రభావం ఇంకా పూర్తిగా వెలుగులోకి రాలేదు.ఎందుకంటే ఈ కంపెనీలు సామర్థ్యాకు దగ్గరగా వున్న నైపుణ్యాలను చూస్తున్నాయి తప్ప, నేరుగా రోల్స్ వైపు కాదు. నియామాకల్లో ఏఐ ప్రభావం రాబోయే రెండుమూడేళ్లలో స్పష్టంగా కనిపించనుందని నిపుణులు పేర్కొంటున్నారు. మరో వైపు పెర్‌ప్లెక్సిటీ ,ఓపెన్ వంటి న్యూ జెన్ ఏఐ కంపెనీలు భారతదేశం తమ అగ్ర వినియోగదారు మార్కెట్లలో ఒకటిగా ఎదగాలని చూస్తున్నాయి, దేశంలో కార్యాలయాలు , డేటా సెంటర్‌లను ఏర్పాటుకు మొగ్గ చూపు తున్నాయి.అమెరికా టెక్ కంపెనీలు విదేశీ దేశాల నుండి నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులను నియమించుకోవడానికి ఉపయోగించే కీలకమైన హెచ్1బీ వీసా దరఖాస్తు నియమాలలో గణనీయమైన మార్పులతో భారతదేశంపై కూడా ఈ ప్రభావం కనిపించింది. ప్రతీ ఏడాది దాదాపు 70-75 శాతం భారతీయ దరఖాస్తుదారులవే.కానీ 2025లో ట్రంప్ పరిపాలన కొత్త వీసా దరఖాస్తులపై లక్ష డాలర్లు రుసుముతో వీటి సంఖ్య గణనీయంగా పడిపోయింది.



**కంపెనీలు- పెట్టుబడులు**

అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో, విశాఖపట్నంలో పెద్ద ఎత్తున కృత్రిమ మేధస్సు హబ్‌ను ఏర్పాటు చేయడానికి 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్రకటించింది. ఫలితంగా రానున్న ఐదేళ్లలో లక్ష కంటే ఎక్కువ ఉద్యోగాలొస్తాయని అంచనా. మైక్రోసాఫ్ట్ కూడా 17.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ప్రకటించింది. అలాగే రానున్న ఐదేళ్లలో అమెజాన్ ఇండియాలో 35 బిలియన్లడాలర్లనుపెట్టుబడి పెడుతోంది. ఈ పెట్టుబడుల ఫలితంగా 2030 నాటికి భారతదేశంలో అదనంగా 10 లక్షల ఉద్యోగాలు కల్పించాలని టెక్ కంపెనీలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.ఇవి ఇప్పటివరకు భారతదేశంలో ప్రకటించిన టెక్ మేజర్ల అతిపెద్ద పెట్టుబడులు. దీనికి తోడు ఈ ఏడాది చివరినాటికి న్యూఢిల్లీలో తన మొదటి భారతదేశ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని ఆగస్టులో ప్రకటించింది. అలాగే మైక్రోసాఫ్ట్ హైదరాబాదులో 2.65 లక్షల చదరపు అడుగుల ప్రధాన కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకున్న విషయం గమనార్హం.

వీసా ఆంక్షలు -2026 నియామకాలపై ప్రభావం

వీసా ఆంక్షలు 2026లో భారతదేశంలో స్థానిక నియామకాలపై వపరిశ్రమ నిపుణులు ఆశాజనకంగానే ఉన్నారు. 2026లో నియామకాలు పెరగవచ్చు. అయితే టాలెంట్ మూమెంట్, సేవల కొనుగోళ్లు, విదేశాలకు ఉద్యోగులను పంపడం లాంటి అంశాలపై స్పష్టత వవచ్చిన తరువాత గ్లోబల్ టెక్ సంస్థల నియామాకల్లో క్లారిటీ రావచ్చని అంచనా. సాంప్రదాయిక టెక్ ,ఐటీ నియామకాలు ఎక్కువగా భర్తీ పాత్రలకే ఉంటాయి మరియు తక్కువ సింగిల్ డిజిట్‌లలో పెరుగుతాయి, బిగ్ టెక్ నియామకాలు 2026లో దాదాపు 16-20 శాతం పెరుగుతాయని టీమ్‌లీజ్ శర్మ తెలిపారు. సామర్థ్యం ఆధారితంగా ఉంటాయి, డేటా ప్లాట్‌ఫారమ్‌లు, క్లౌడ్ మౌలిక సదుపాయాలు భద్రతపై దృష్టి పెడతాయని కూడా చెప్పారు. అంతిమంగా ప్రపంచవ్యాప్తంగా లేఆఫ్స్, నియామకాల మందగమనం ఉన్నప్పటికీ, నేతృత్వంలోని ఉత్పాదకత లాభాలతో భారతదేశం పెద్ద టెక్ ఉద్యోగాల కల్పన మాత్రం కొనసాగనుంది అనేది ఐటీ గ్రాట్యుయేట్లకు ఊరటనిచ్చే అంశం.

# ముంబయిలో రెండో ఎయిర్‌పోర్ట్..

- కార్యకలాపాలు షురూ!
- మొదటి ఫ్లైట్‌కు వాటర్ సెల్యూట్
- ప్రయాణికులకు సెల్ఫీ ఇచ్చి సందడి చేసిన అదానీ

**ముంబై:**భారత పౌర విమానయాన రంగంలో మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం వాణిజ్య కార్యకలాపాలను అధికారికంగా ప్రారంభించింది.క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మొదటి ప్యాసింజర్ విమానం విజయవంతంగా టేకాఫ్, ల్యాండ్ అయింది. బెంగళూరు నుంచి ప్రారంభమైన ఎయిర్‌క్రాఫ్ట్ విమానాశ్రయంలో మొదటి సర్వీసుగా నిలిచింది. ఉదయం 8 గంటలకు బెంగళూరు నుంచి వచ్చిన ఇండిగో విమానం రన్‌వేపై ల్యాండ్ అయింది. ఈ చారిత్రాత్మక సందర్భానికి గుర్తుగా విమానానికి సంప్రదాయ పద్ధతిలో 'వాటర్ సెల్యూట్'తో స్వాగతం పలికారు. అనంతరం ఉదయం 8:40 గంటలకు ఇక్కడి నుంచి మొదటి విమానం హైదరాబాద్‌కు బయలుదేరింది. ఇండిగో విమానం టేకాఫ్ అయింది. అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ స్వయంగా విమానాశ్రయానికి వచ్చి తొలి విమానంలో వచ్చిన ప్రయాణికులతో సెల్ఫీలు దిగి సందడి చేశారు.

**మొదటి విమానాశ్రయంపై తగ్గనున్న ఒత్తిడి**

ప్రస్తుతం అందుబాటులో ఉన్న ముంబై విమానాశ్రయంపై ఉన్న విపరీతమైన రద్దీని తగ్గించడంలో ఈ కొత్త విమానాశ్రయం కీలక పాత్ర పోషించనుంది. గంటకు 10 విమానాల కదలికలను నిర్వహించగల సామర్థ్యం దీనికి ఉంది. 2018లో శంకుస్థాపన జరిగిన ఈ ప్రాజెక్ట్ కొవిడ్-19 వంటి వివిధ కారణాల వల్ల దాదాపు ఎనిమిదేళ్లు ఆలస్యమైంది. ఈ విమానాశ్రయం అదానీ ఎయిర్‌పోర్ట్స్ హోల్డింగ్స్ లిమిటెడ్ పర్యవేక్షణలో ఉంది.

**ఆకృతిలో ప్రత్యేకతలు**

విమానాశ్రయ రూపకల్పన భారత జాతీయ పుష్పం కమలం ఆకారంలో ఉంటుంది. దీని మొదటి దశ నిర్మాణానికి సుమారు రూ.19,650 కోట్లులిలి ఖర్చు చేశారు. ఇది 1,160 హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఈ విమానాశ్రయం ప్రస్తుతం ఏడాదికి 20 మిలియన్ల(రెండు కోట్లు) మంది ప్రయాణికులను నిర్వహించగలదు. భవిష్యత్తులో మొత్తం ఐదు దశలు పూర్తయిన తర్వాత ఇది ఏటా 90 మిలియన్ల(9 కోట్లు) మంది ప్రయాణికులకు సేవలందించనుంది.



# బంగారం, వెండి విశ్వరూపం

దేశంలో బంగారం, వెండి ధరల దూకుడుతగ్గడంలేదు. వరుసగా ఐదోరోజూ ధరలు అమాంతంఎగిశాయి. ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు మదుపరులు మొగ్గు చూపుతున్నారు.అందులో భాగంగా బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. గురువారంతో పోలిస్తే శుక్రవారం బంగారం ధరలు మరింతభారీగాపెరిగాయి. వెండి ధరలు మరోకొత్తమార్కునూదాటేశాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో ఈరోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో కింద చూద్దాం..

# సాహస బాలలకు 'బాల పురస్కార్'

అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమ ప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది.కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరఫున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరఫున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళు.. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచినీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి ప్రశంసించిన సైన్యం అతడి చదువుకయ్యే ఖర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో తాజాగా శ్వాన్ సింగ్‌ను ఇప్పుడు బాలల పురస్కారం వరించింది. ఈ అవార్డును తాను కలలో కూడా ఊహించలేదని చిన్నారి సంతోషం వ్యక్తంచేశాడు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు ప్రారంభం




**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 26(జనంసాక్షి):** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, అందుకు చెకుముకి సంబరాలు, సైన్స్ ఫెయిర్ దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పద్మ నగర్ లోని పారమిత హెరిటేజ్ స్కూల్లో ఈనెల 26 నుండి 28 వరకు రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఈ సంబరాల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ ప్రతి అంశాన్ని శాస్త్రీయ కోణంలో ఆలోచించాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్, చెకుముకి సంబరాలు వంటివి ఉపకరిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో ప్రజల్లో మూఢనమ్మకాలను చెరిపివేస్తూ సైన్స్ కోణంలో అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక సేవలు అభినందనీయమని తెలిపారు. నిత్యజీవితంలో రోజు వారి కార్యక్రమాన్నీ సైన్స్‌తో ముడిపడి ఉన్నాయని అన్నారు. విద్యార్థులు ముఖ్య ంగా గణితం, సైన్స్ సబ్జెక్టులపై దృష్టి పెట్టాలని అన్నారు. నేర్చుకున్న అంశాల ను నిత్యజీవితంలో సైన్స్ కోణంలో పరిశీలించాలని సూచించారు. ప్రతి అంశా న్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ తోటి విద్యార్థులతో చర్చించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు థియరీ పాఠాలతోపాటు ప్రాక్టికల్స్ పై దృష్టి సాధించాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో సైన్స్ ప్రయోగశాలలను తప్పనిసరి గా ఉపయోగించాలని అన్నారు. మోడల్ స్కూల్ పిల్లలు సైన్స్ పట్ల చూపుతున్న ఉత్సాహం అభినందనీయమని, వారి ప్రయోగాలు, ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. పాఠశాలల్లో వివిధ అంశాల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన క్లబ్స్ సభ్యులు మరింత మంది విద్యార్థులు రాణించేలా తీర్చిద్దాలని సూచించారు. తాను గతంలో సైంటిస్ట్ గా పని చేసిన అనుకోని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్, జెవివి రాష్ట్ర కార్యదర్శి పి.మనీంద్రం, సీసీఎంబి మాజీ డైరెక్టర్ మోహన్ రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ ప్రసాదరావు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, చక్రపాణి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జె వి వి వైస్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, జెవివి నాయకులు ఆనంద్ కుమార్, వెంకటేశ్వరరావు, రామ చంద్రయ్య, శ్రీకాంత్, వరప్రసాద్, అందే సత్యం, సిహెచ్ రామరాజు, ఆర్ వెం కటేశ్వరరావు, ఎన్ దేవేందర్, గంగారాం, శంకర్ , అశోక్ పాల్గొన్నారు.

# రైతు పంటలకు లాభసాటి ధర చెల్లించాలి

**కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పొలసాని సుగుణాకర్ రావు**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 26(జనంసాక్షి):** రైతు పంటలకు లాభసాటి ధర రాని కారణంగా చాలామంది రైతులు వ్యవసాయాన్ని వదిలి ఇతర వృత్తులు జీవనోపాధి కొరకు తరుముతున్నారు. మన దేశంలో ఇప్పటికీ వ్యవసాయం ఆధారంగా దాదాపు 70 శాతం మంది ప్రజలు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని 50% పైగా జనాభా కి ప్రత్యేక ఉపాధి కల్పిస్తున్నారని ఇలాంటి ప్రాముఖ్యత గల రంగాన్ని విస్మరించడం దురదృష్టకరమని వివరించారు. దేశంలోనే 70 శాతం మంది ప్రజల ఆర్థిక పరిస్థితి జీవన ప్రమాణాలు పెరిగిందే వికసిత్ భారత్ సాధ్యం కాదని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ రైతు ఆత్మహత్య చేసుకోవడం చాలా విచారకరమని తెలిపారు. ఇలాంటి అనేక సమస్యలకు పరిష్కారం రైతు పంటకు లాభదాటిదారా ఆ పంట రైతుకు దక్కేం దుకు దానికి చట్టబద్ధత ఏర్పరచవలసిన అవసరం ఉందని తెలిపారు. ప్రముఖ రైతు నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... అధిక క్రిమి సంహారక ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గిపోతుందని మన పం టల్లో వాటి అవశేషాలు మిగిలి అనేక అనారో గ్యాలకు దారితీస్తుం దని క్యాన్సరు కిడ్నీ ఫెయి ల్యూర్ హార్ట్ ఎటాక్కు హైపర్ టెన్షన్ లాంటి అనేక జబ్బులకు కారణం అవుతుందని అందు కనే మనం సేంద్రియ ఎరువు ను వాడవలసిన అవసరం ఉందని తెలిపారు. మరొక ప్రముఖ రైతు నాయకులు నరసింహనాయుడు మాట్లా డుతూ... రైతులు సంఘటితమై ఉద్యమించింది ప్రభుత్వాలు దిగిరావని మేము నిజామాబాద్ జిల్లాలో సంఘ టితంగా పసుపు బోర్డు సాధిం చుకున్నా మని అలాగే రైతుకున్న అనేక సమస్యలకు సంఘ టితమై ఉద్యమించటమే ఒకటే మార్గం అని తెలిపారు. కె.వికె శాస్త్రవేత్త వేణుగోపాల్ మాట్లాడుతూ... రైతులు అష్ట కష్టాల్లో ఉన్నారని వారు ఆదుకోవా ల్సిన మన బాధ్యత ఉందని తెలిపా రు. రైతులు పంట మార్పిడి వల్ల లాభాలు గ్రహించమని తెలిపారు. అధ్యక్షులు నేలమడుగు శంకరయ్య మాట్లాడుతూ... చింతకుంటలో ఎక్కువ గానే విజయవంతంగా నడుపుతు న్నామని అదే దారిలో మిగతా గ్రామ రైతులు సంఘటితం కావా లని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఈఓ అధ్యక్షులు పలువురు రైతు నాయకులు పాల్గొని రైతును ద్దేశించి అనేక సలహాలు సూ చనలు ఇచ్చారు. శుక్రవారం రోజు కిసాన్ గ్రామీణ మేల రైతు సాధికారకతకై రైతు పంటలకు లాభ సాటి ధర ఆధర రైతు పొందు టకై చట్టబద్ధత అలాగే రైతు పంట నష్టపోతే ఆ పరిణామంలో పరిహారం అలాగే ప్రతి గ్రామం లో కూడా ఒక ఎఫ్ఈఓ ఏర్పాటు చేసి రైతులను సంగతి తపర చడం, వృద్ధాప్య రైతులకు లేకుండా పెన్షన్ లాంటి తీర్మాలను శుక్రవారం రోజు కిసాన్ గ్రామీణ మేళాలో రైతులు ఆమోదించారు. ఈ కార్యక్ర మంలో దాదాపు 20 ఎపిఓల అధ్యక్షులు ఉత్తర తెలంగాణకు సంబంధించిన పలువురు రైతు నాయకులు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

# రోడ్డుపై వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవు

**ఏఎస్పి రుత్విక్ సాయి**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26 (జనంసాక్షి):** మేడారం సమ్మక్క సారక్క జాతర సమీపిస్తున్న వేళ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు. రాజన్న ఆలయం విస్తరణ పనులు కొనసాగుతున్న క్రమంలో శ్రీ భీమేశ్వర ఆలయంలో భక్తులకు దర్శన సౌకర్యాలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. భీమన్న ఆలయ దర్శనానికి వస్తున్న భక్తులకు సరైన సౌకర్యాలు లేకపోవడం, భీమన్న,బద్ది పోచమ్మ ఆలయ పరిసరాల్లో ప్రతి నిత్యం ట్రాఫిక్ జామ్ అవడం, దర్శనానికి వచ్చిన భక్తులు, పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరుస సెలవులు రావడంతో శుక్రవారం వేములవాడ లోని ప్రధాన రహదారులన్నీ వాహనాలతో ఎక్కడి కక్కడ నిలిచిపోవడం,బద్ది పోచమ్మ ఆలయంలో భక్తులు ఇబ్బం దులు ఎదుర్కోవడం, ఆలయ పరిసరాలు అన్ని రద్దీగా మారి దర్శనానికి వచ్చిన భక్తులు అవస్థలు పడడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. పట్టణంలో జరుగుతున్న అన్ని అంశాలను తెలుసుకున్న వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే స్వయంగా రంగంలోకి దిగి రహదారిని పరిశీలించారు. భీమన్న ఆలయంతో పాటు బద్ది పోచమ్మ ఆలయ పరిసర ప్రాంతాలలో పర్యటించి రోడ్డును అనుకొని ఉన్న దుకాణాలను తొలగింపజేశారు. దుకాణదారులతో మాట్లాడి రోడ్డు పక్కన ఉన్న దుకాణాలను తొలగించాలని, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వ్యాపారాలు కొనసాగించాలని, ఎలాంటి విషయాలలోనైన భక్తులకు ఇబ్బందులు కలగజేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు పోలీసు వారి సూచనలను పాటించాలని, భక్తుల రద్దీ అధికంగా ఉన్న క్రమంలో ఎవరికి ఎలాం టి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆలయ అధికారులతో పాటు పోలీస్ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పట్టణ సీఐ వీర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓరుగల్లు కోట కళాఖండాలు అద్భుతం



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 26 (జనంసాక్షి):** ఓరుగల్లు కోటను సందర్శించిన స్విజర్లాండ్ దేశస్తులు ఇక్కడి శిల్ప కళాఖండాలు అద్భుతం అని కొనియాడారు. శుక్రవారం స్విట్జర్లాండ్ దేశస్తులకు పర్యాటక శాఖ గైట్ రవి యాదవ్ కాకతీయ రాజుల చరిత్ర చెప్పుకుంటూ నల్లరాతి శిల్పాల యొక్క విశిష్టతను వారికి చూపిం చుకుంటూ వివరించడమైనది. వారు తెచ్చుకున్న కెమెరాలు శిల్పకళా సంపదను బంధించుకుంటూ కేరింతలు కొట్టారు. వరంగల్లు కోటలో ఆనాటి శిల్ప భంగిమల ఒక్కొక్కటి చూసుకుంటూ కళాతోరణాల ను. స్వయంభు దేవాలయంలోని శత్రుముక లింగాన్ని ప్రత్యేకంగా వారి కెమెరాలలో బంధించారు. ఏకశిలా కొండ. కుష్మహల్. రాతికోట విశిష్టత పాటు బావుల చరిత్రను ఈ సందర్భంగా గైడ్ వివరించడమైనది. మహా అద్భుతం ఓరుగల్లు కోట శిల్ప సంపద భావితరాలకు ఎంతో అవసరమని పర్యాటకులు అన్నారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించండి

**జెడ్సి హేమంత్ బొర్కాడే**



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలో వివిధ అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా సర్కిళ్ల అధికారులంతా ప్రత్యేక దృష్టిని సాధించాల్సిన అవసరం ఉందని, తద్వారా పెండింగ్ పనులు, ఇతరత్రా ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బొర్కాడే సూచించారు. ఈ మేరకు శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఆయా సర్కిళ్ల ఉప కమిషనర్లు, వివిధ విభాగాల అధికారులతో జెడ్ సి సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. ఇందులో భాగంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై అధికారులను తగిన చర్యలు చేపట్టాల్సిందిగా సూచించారు. జోన్ పరిధిలోని వివిధ సర్కిల్లో అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమిష్టి కృషితో నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి పదం వైపు నడిపించాలని ఆదేశాలు జారీచేశారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులంతా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులనుసైతం పరితగతిన పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో ముందుకు సాగాలని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నిరకాల మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేయాలని జోనల్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ఆటో, ట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

**ఏసిపికి బీజేపీ నాయకుల ఫిర్యాదు**




**బోధన్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** ఇసుక ఆటోలు, ట్రాక్టర్ల అతివేగం వల్ల మనుషుల ప్రాణాలు పోతున్నాయని అందువల్ల చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బోధన్ ఏసీపీకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బోధన్ బిజెపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ మాట్లాడుతూ, బోధన్ పట్టణ పరిసర ప్రాంతంలోని కల్దుర్కి, సిద్దాపూర్ , ఖండ్గావ్, హున్స, మందర్న, గ్రామాల నుండి నెంబర్ ప్లేట్ లేని టాక్టర్లు, ఆటోలు అధిక ఇసుక లోడుతో డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లతో ఉదయం 5 ఐదు గంటల నుండి అక్రమ ఇసుక రవాణా చేయిస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారన్నారు. వారము రోజుల వ్యవధిలోనే సాలూర, కల్దుర్కి మార్గాల లో ఇసుక అక్రమ రవాణా అతివేగం వలన రెండు నిండు ప్రాణాలను బలిగొన్నారన్నారు. ఈ ఘటనలపై డివిజన్ లోని రెవెన్యూ, రవాణా శాఖ అధికారులచే సమన్వయం చేసుకొని సమగ్ర విచారణ జరిపించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ డిమాండ్ చేస్తుందన్నారు. లేకుంటే ఈ విషయాన్ని నిజామాబాద్ జిల్లా కలెక్టర్, సీపీ దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు మిర్జాపురం అరవింద్, రాజులదేవి పవన్ కుమార్, సీనియర్ నాయకులు హన్మండ్లు చారి, కందికట్ల వాసు, పెరక వెంకటేష్, గుంత గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు గాదె సందీప్, కార్యదర్శులు గంగుల శ్రీకాంత్, శివరాజ్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఏనుగంటి గౌతం గౌడ్, నాయకులు బొడ్డు సురేష్, మల్లారం దత్తు,కిరణ్, ప్రకాష్ ,శ్రీను, కార్తీక్ పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన
# రుద్రవరం ఉప సర్పంచ్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26 (జనంసాక్షి):** వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామ ఉపసర్పంచ్ బెజగం మహేష్ 10వ వార్డు మెంబర్, బాణాల రాజులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీనీ వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వేములవాడ నియోజకవర్గ ఇన్చా ర్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు బిఆర్ఎస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రుద్రవరం ఉప సర్పంచ్ బెజగం మహేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అభివృద్ధి కేవలం కేసీఆర్ తోనే సాధ్యమని, వేముల వాడ నియోజకవర్గం అభివృద్ధి చల్మెడతోనే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి,వార్డు సభ్యులు అలిపిరి సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు హరి కృష్ణ, సీనియర్ నాయకుల్లు తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

### ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా
# ప్రియాంక అల బాధ్యతలు



**ఖైరతాబాద్, డిసెంబర్ 26, (జనంసాక్షి) :** నిర్మాణదారులు అక్రమ నిర్మాణాలు, పార్కు స్థలాలు కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఖైరతాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ప్రియాంక అల అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రస్తుతం ఉన్న 6 జోన్ లను 12కు పెంచుతూ తుది నోటిఫికే షన్ విడుదల చేసిన అనంతరం 12 జోన్‌లకు జోనల్ కమిషనర్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో శుక్రవారం సంబంధిత అధికారులు జోనల్ కమిషనర్‌లుగా బాధ్యత లు చేపట్టారు.ఇందులో భాగంగానే జీహెచ్ ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా ప్రియాంక అల శుక్రవారం పదవి బాధ్యతలు చెపట్టారు. జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనకు సంబం ధించి తుది నోటిఫికేషన్‌ను గురువారం విడుదల అయ్యింది. వార్డుల సంఖ్యను 300కు పెంచు తూ నోటిఫికేషన్ జారీ అయింది. జీహెచ్ఎంసీలో ప్రస్తుతం ఉన్న 6 జోన్‌లను 12కు పెంచారు. ప్రస్తుతం 30 ఉన్న సర్కిళ్లను 60కి పెంచారు.

## గ్రామానికి అదనపు బస్సులు పెంచాలి



**మొయినాబాద్,డిసెంబర్ 26, (జనంసాక్షి) :** బాకారం జాగిర్ గ్రామానికి అదనపు బస్సులు పెంచాలని గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి మెహిదీపట్నం డిపో మేనేజర్ బి.వి.కే మూర్తిని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రయాణికులు విద్యార్థులు ఉద్యోగస్తుల ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకొని అధిక బస్సు సర్వీసులను పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, ఉపేందర్ యాదవ్, గ్రామ నాయకులు పాపిరెడ్డి, శ్రీకాంత్, శేఖర్ గౌడ్, గజానంద్ రెడ్డి, వీరేశం, పాల్గొన్నారు.

# ధర్మపురి అభివృద్ధిని మరిచిన గత ప్రభుత్వం

**ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 26 (జనంసాక్షి):** కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథిగృహంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... నా నియోజకవర్గం పూర్తిగా రైతు ఆధారిత ప్రాంతమని, ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశంతో కరీంనగర్‌లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2016లో జీవో నం.71 ప్రకారం ప్రారంభించిన ప్రాజెక్టును 2022 వరకు పూర్తి చేయలేదని, అంచనాలను రూ.136 కోట్లకు పెంచారని విమర్శిం చారు. ఎలాంటి అనుమతులు లేకుండా అప్పటి కాంట్రాక్టర్‌తో చీకటి ఒప్పందాలు చేసి పనులు ప్రారంభించారని ఆరోపించారు. కాళేశ్వరం లింక్ 2 పేరుతో 1,020 ఎకరాల భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకున్నారని, ధర్మపురి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని నాటి సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనలు అమలు కాలేదన్నారు. అప్పటి మంత్రులు 146 గ్రామాలకు సాగునీటి గురించి ఒక్కసారి కూడా ప్రశ్నించలేదని తెలిపారు. కాళేశ్వరం పేరుతో ఒడ్డెర జాతి ప్రజలను పోలీసులతో బెదిరించి గుట్టను ఖాళీ చేయించారని, భూములు ఇవ్వకపోతే కేసులు పెడతామని రైతులను బెదిరించారని ఆరోపించారు. ప్రజలను మోసం చేయడం తనకు తెలియదని, నిజాలు మాత్రమే మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. తాను కేవలం ఆరు నెలలుగా మంత్రిగా ఉన్నప్పటికీ, 80 మంది విద్యార్థులను పొలాస అగ్రికల్చర్ కాలేజీకి పంపించి రూ.7 కోట్ల బకాయిలను ముఖ్యమంత్రి నాయకత్వంలో చెల్లించామని తెలిపారు. జిల్లాకు చెందిన ఎస్సీ మంత్రిగా దళిత బిడ్డలను గత పాలకులు విస్మరించారని విమర్శించారు. తన రాజీనామాపై మాట్లాడే వారికి సమాధానంగా నేను రాజీనామా చేయాలా వద్దా అనేది ధర్మపురి నియోజకవర్గ ప్రజలే నిర్ణయిస్తారని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు నూటికి నూరు శాతం కట్టుబడి ఉంటానని తెలిపా రు. గత ప్రభుత్వ అప్పుల వల్ల రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో పడిందని, ప్రస్తుతం మా పాలనలో ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లిస్తు న్నామని చెప్పారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాలిటెక్నిక్ కళాశాల, రెవెన్యూ డివిజన్, బస్ డిపో తీసుకువస్తానని హామీ ఇచ్చా రు. ట్రైబల్ మినిస్టర్ ద్వారా రూ.60 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చామని, వాడ - వాడ అభివృద్ధికి రూ.3 కోట్లు కేటాయించామని తెలిపారు. మరో మూడు సంవత్సరాల్లో తాను ఇచ్చిన అభివృద్ధి హామీలు అమలు చేయకపోతే రాజీనామా చేయడా నికి సిద్ధమని స్పష్టమైన సవాల్ విసిరారు. మూడు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి ఆధారం గానే ప్రజల ముందుకు వెళ్లి ఓటు అడుగుతా నన్నారు. జనవరి చివరి వారం వరకు గోదావరి పుష్కరాలకు సంబంధించి స్పష్టమైన ప్రణాళికతో నిధులు వెచ్చించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ధర్మపు రికి కనీస మౌలిక సదుపాయాలు కల్పిం చలేదని విమర్శించారు.

# కండ్లు ఉండి చూడలేని కబోది..పుట్ట మధు..!



**మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్**

**రామగిరి, (జనంసాక్షి) :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్న కండ్లు ఉండి చూడలేని కబోదిలా పుట్ట మధు మాట్లాడుతున్నాడని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ విమర్శించారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని ఐఎన్టిసి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుట్ట మధు ఇసుక మాఫియా నడిపించి.. గత ప్రభుత్వంలో కమిషన్లకు కక్కుర్తిపడి ఇసుక లారీల కమిషన్లతో కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. నాణ్యత లేని చెక్ డ్యాంలు కట్టి ప్రభుత్వాన్ని వేలాది కోట్ల నష్టానికి గురి చేసిన గత ప్రభుత్వ పాలకులు ఇక మీరు మాట్లాడుతున్నారా..? ఇకనైనా మారండి అని హితవు పలికారు. మంత్రి శ్రీధర్ బాబు చెక్‌డ్యాం లను వ్యతిరేకించ లేదని, అశాస్త్రీయంగా, కమిషన్‌ల కోసం, నాణ్యతా లోపంతో కట్టిన చెక్ డ్యాంను వ్యతిరేకిం చారని అన్నారు. అడవి సోమన్ పల్లి చెక్ డ్యామ్ ఘటనకు బాధ్యులైన వారిపై విచారణ అనంతరం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని, వారికి సందేహాలు అవసరం లేదని అన్నారు.

ఈ విలేకరుల సమావేశం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రొడ్డ బాపు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణ

- హైదరాబాద్ నగర పాలనలో నూతన దశ
- సులభంగా,వేగంగా అందనున్న పౌర సేవలు
- మరింత వేగిరం కానున్న అభివృద్ధి

**హైదరాబాద్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో 20 పురపాలికలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు కలిపి మొత్తం 27 పట్టణ స్థానిక సంస్థలను (యూఎల్‌బీలు) విలీనం చేయడంతో హైదరాబాద్ పుర పాలనలో ప్రభుత్వం ఒక నూతన దశకు శ్రీకారం చుట్టింది. ఈ విలీనంతో జీహెచ్ఎంసీ పరిధి 650 చదరపు కిలోమీటర్ల నుంచి 2,053 చదరపు కిలోమీటర్లకు విస్తరించగా, విస్తీర్ణం మరియు జనాభా పరంగా దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా జీహెచ్ఎంసీ అవతరించింది.

**150 నుంచి 300కు పెంపు:**
పునర్వ్యవస్థీకరణలో భాగంగా, గెజిట్‌లో నోటిఫై చేసిన సమగ్ర డీలిమిటేషన్ ప్రక్రియ అనంతరం జీహెచ్ఎంసీ వార్డుల సంఖ్యను 150 నుంచి 300కు పెంచారు. దీని ద్వారా ప్రజాప్రాతినిధ్యాన్ని మరింత బలోపేతం చేయడం, పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడం తద్వారా విస్తరించిన పట్టణ ప్రాంతాల్లో పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

**వికేంద్రీకృత పాలనకు జోన్లు,సర్కిళ్ల పునర్నిర్మాణం:**
విలీనంతో పెరిగిన పరిపాలనా బాధ్యతలను సమర్థంగా నిర్వహించేందుకు, జీహెచ్ ఎంసీని గత 6 జోన్లు, 30 సర్కిళ్ల నుంచి 12 జోన్లు, 60 సర్కిళ్లకు పునర్వ్యవస్థీకరి ంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ జనాభా 1.34 కోట్లకు మించి ఉండటంతో, ఈ మార్పులు వికేంద్రీకరణ, పరిపాలనా సమానత్వం, మెరుగైన సేవల అందింపునకు దోహదపడనున్నాయి.

**జోనల్ కమిషనర్ల నియామకం:**




నూతన పరిపాలనా నిర్మాణానికి అనుగుణంగా, జీహెచ్ఎంసీకి 12 మంది జోనల్ కమిషనర్లను ప్రభుత్వం నియమించింది. వీరు డిసెంబరు 26న బాధ్యతలు స్వీకరి ంచడంతో, పునర్వ్యవస్థీకరించిన జోన్లలో పరిపాలన తక్షణమే అమల్లోకి వచ్చింది. దీనివల్ల క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ, పాలన మరింత బలోపేతం కానుంది.

**సమగ్ర ప్రణాళికలు, మెరుగైన పౌర సేవలు:**
విస్తరించిన జీహెచ్ఎంసీ పరిధితో సరిపడా భూలభ్యత, రవాణా, నివాసం, వర్షపు నీటి పారుదల, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో సమగ్ర మెట్రోపాలిటన్ ప్రణాళికలు అమలు చేసే అవకాశం లభించింది. కొత్తగా విలీనమైన ప్రాంతాలకు జీహెచ్ఎంసీ నిధులు, సాంకేతిక నైపుణ్యం, అలాగే పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, దోమల నివారణ, అత్యవసర సేవలు వంటి ప్రామాణిక పౌర సేవలు అందనున్నాయి.

**సమతుల్య,సుస్థిర పట్టణ అభివృద్ధి దిశగా:**
విస్తృత పన్నుల ఆధారం, సరళీకృత పరిపాలనతో జీహెచ్ఎంసీ ఆర్థిక, సంస్థాగత సామర్థ్యం గణనీయంగా పెరిగింది. ఈ పునర్వ్యవస్థీకరణతో సమతుల్య పట్టణ అభివృద్ధి, మెరుగైన విపత్తుల,వరదల నిర్వహణ, నగర కేంద్రం నుంచి అంచు ప్రాంతాల వరకూ సమాన మౌలిక వసతుల అభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. విస్తరించిన, పునర్వ్యవస్థీకరిం చిన జీహెచ్ఎంసీ సమర్థ పాలన, సమగ్ర అభివృద్ధి, సుస్థిర పట్టణ వృద్ధి అనే లక్ష్యాలతో హైదరాబాద్ భవిష్యత్తుకు ఒక ఏకీకృత విధానాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రపంచస్థాయి మెట్రోపాలిటన్ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే దిశగా ఇది కీలక అడుగుగా నిపుణులు భావిస్తున్నారు.

# ఆరోగ్యవంతమైన జీవితం పొందాలంటే ధ్యానంతోనే సాధ్యం

- కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో 6,వ రోజు వైభవంగా పత్రీజీ ధ్యాన మహాయాగం..
- జ్ఞానం లేకపోవడమే అజ్ఞానం- బ్రహ్మర్షి పత్రీజీ

**కడ్తాల్ డిసెంబర్ 26(జనంసాక్షి):** జ్ఞానం లేకపోవడమే అజ్ఞానమని,పరలోకాలున్నాయని తెలిసి నవాడు జ్ఞాని,తెలియనివాడు అజ్ఞాని అని బ్రహ్మర్షి పత్రీజీ స్పష్టం చేసారు.మనం చనిపోయిన తర్వాత పరలోకాలకు వెళుతామని,పుట్టే ముందు పరలోకాలం నుంచి ఇక్కడి వచ్చామని తెలిసుకోవడమే జ్ఞాని అని,ఈ విషయాలు తెలియని వాడు అజ్ఞాని అని తెలిపారు. నాస్తికులను అజ్ఞానులంటారని,ఆస్తికులను జ్ఞానులంటారన్నారు.ఆస్తికుల్లో కూడా అందరూ జ్ఞానులు కారని,ధ్యానం చేసే వారు జ్ఞానం పొందగలరని స్పష్టం చేసారు.జ్ఞాని అనే వాడు ఎప్పుడూ ఏడవడని,పుట్టే ముందు అందరూ జ్ఞానులేనని ,పుట్టిన తర్వాత అందరూ అజ్ఞానులు గా మారుతున్నారన్నారు.జ్ఞాని అనే వాడు ఏది కోరుకోడని, లేనిది కోరడని,ఉన్నది కాదనడని. అజ్ఞాని ఏది లేదో అదే కోరుకుంటాడని తెలిపారు.ధ్యానం చేస్తే అందరూ జ్ఞానువంతుల వుతారని స్పష్టం చేసారు.జ్ఞాని అంటే బుద్ది జీవుడని, అజ్ఞాని అంటే బుద్దిలేని జీవుడన్నారు. పత్రీజీ ధ్యాన మహాయాగం 6వ రోజు అంగరంగ వైభవంగా జరిగింది.

**అందరినీ ప్రేమగా చూడడమే పీఎస్ఎస్ఎం లక్ష్యం- స్వర్ణమాల అమ్మ**
కడ్తాల్ లోని మహేశ్వర మహాపిరమిడ్ లో ప్రతి సంవత్సరం కుంభమేళా జరుగుతుం దన్నారు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ సహవ్యవస్థాపకురాలు స్వర్ణమాల పత్రీజీ.ఎక్కడ అయితే ధ్యానులంతారో అదే కుంభమేళని స్పష్టం చేసారు.కైలాసపురికి వేలాదిగా ధ్యానులు తరలి వచ్చి ఇక్కడ ధ్యానం చేసి శక్తివంతుల వుతున్నార న్నారు .కైలాసపురికి వస్తే మరో ప్రపంచానికి వచ్చినట్టు ఉంటుందని,ఇక్కడ ఎంతో మంది ఆత్మీయులు,కొత్తవాళ్లు పరిచయం అవుతా రన్నారు.అందరినీ ఆదరించడం,అందరినీ ప్రేమగా చూడడం, వారికి ఏమి కావాలో చేయడమే పీఎస్ఎస్ఎం లక్ష్యమని తెలిపారు.కైలాసపురి మరింత అభివృద్ది చెందాలని,ఇందుకు ప్రతి ధ్యాని సహాయసహకారులు అందించాలని కోరారు.

**పుస్తకావిష్కరణ కార్యక్రమం..**
పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ సహవ్యవస్థాపకురాలు స్వర్ణమాల పత్రీ జీవిత విశేషాలు,అనుభవాలు గురించి రచించిన స్వర్ణామృతం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బ్రహ్మర్షి పత్రీజీ కూతురు పరిణిత పత్రీ మాట్లాడుతూ స్వర్ణమాల అమ్మ జీవిత విశేషాలు,పీఎస్ఎస్ఎం స్థాపనకు ముందు ఎదుర్కొన్న అనుభవాలు పుస్తకంలో వివరించడం




జరిగిందని తెలిపారు.అదేవిధంగా పీఎస్ఎస్ఎం ఆవిర్భావం తర్వాత చోటుచేసుకున్న పరిణామాలన్ని స్వర్ణమాల అమ్మకు తెలుసునని .అనంతరం ధ్యాన్ మహారాష్ట్ర పుస్తకం,ధ్యాన్ ఒడిశా పుస్తకం, మౌన మహావిజ్ఞాన్ కన్నడ పుస్తకాన్ని స్వర్ణమాల పత్రీ అమ్మ ఆవిష్కరించారు.ధర్మ స్థల ధ్యాన మహా యజ్ఞం పాంప్లెట్స్‌ను ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర రెడ్డి ఆవిష్కరించారు.

**ఫ్లూట్ గణేష్ సంగీత నాథ ధ్యానం**
పత్రీజీ ధ్యాన మహాయాగంలో ప్రతి రోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంగీత నాథ ధ్యానం నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో ఆరోవ రోజు వేణు విద్వాన్ ఫ్లూట్ గణేష్ బృందం అద్భుతంగా వేణునాథ సంగీత నాథ ధ్యానం నిర్వహించి ధ్యానులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో ది పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్స్ హైదరాబాద్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,ట్రస్ట్ సభ్యులు మారెమ్ పాల్గొన్నారు.

## ఉప్పల్ జోన్ కమిషనర్‌గా
# రాధిక గుప్తా బాధ్యతలు స్వీకారం



**మేడ్చల్ - మల్కాజిగిరి డిసెంబర్ 26 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్త ర్వుల మేరకు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా శుక్రవా రం ఉప్పల్ జోన్ కమిషనర్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా జోన్ కార్యాలయంలో ఆమెకు అధికారు లు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్ జోన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తానని రాధిక గుప్తా పేర్కొన్నారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, అక్రమ కట్టడాల నియంత్రణ, భవన అనుమతుల జారీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆమె తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుం టామని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి, జోన్ పరిపాలనను మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా తీసుకెళ్తామని తెలిపారు. ఉప్పల్ జోన్ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేసి, మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేస్తామని రాధిక గుప్తా వెల్లడించారు.

## మల్కాజిగిరి జోనల్ కమిషనర్ గా సంచిత్ గంగ్వార్




**మల్కాజిగిరి డిసెంబర్ 26(జనంసాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారా నికి అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మల్కాజి గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. మల్కాజిగిరి జోనల్ కార్యాలయాన్ని అధికారులతో కలిసి ఆయన ప్రారంభిం చారు.మల్కాజిగిరి జోనల్ కార్యాలయంలో నూతన కమిషనర్‌గా సంచిత్ గంగ్వార్ గురువారం అధికా రి కంగా బాధ్యతలు స్వీకరిం చారు.కీసర, అల్వాల్, బోయిన్ పల్లి, మౌలాలి, మల్కాజిగిరి సర్కిళ్లకు చెందిన పలువురు అధికారులు సిబ్బంది హాజరై ఆయనకు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. మల్కాజి గిరి జోన్ పరిధిలో మౌలిక వసతులు, అభివృద్ధి, పారిశుధ్యం, డ్రైనేజీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు.

# జోన్లకు కొత్త కళ

**బాధ్యతలు స్వీకరించిన 12 మంది జోనల్ అధికారులు**

**హైదరాబాద్ సిటీ, డిసెంబర్ 26 (జనంసాక్షి):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రస్తుతం ఉన్న 06 జోన్లను 12 కు పెంచుతూ తుది నోటిఫికేషన్ విడుదల చేసిన అనంతరం 12 జోన్లకు జోనల్ కమిషనర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శుక్రవారం సంబంధిత అధికారులు జోనల్ కమిషనర్ లుగా బాధ్యతలు చేపట్టారు.జీహెచ్ఎంసీ కమిషనర్ సమక్షంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా అనురాగ్ జయంతి, గోల్కొండ జోనల్ కమిషనర్‌గా జి ముకుందరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కూకట్ పల్లి జోనల్ కమిషనర్ గా అపూర్వ్ చౌహాన్, శంషాబాద్ జోనల్ కమిషనర్ గా కె చంద్రకళ , ఉప్పల్ జోనల్ కమిషనర్ గా రాధికా గుప్తా, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌గా రవి కిరణ్ , ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా ప్రియాంక అల , మల్కాజ్ గిరి జోనల్ కమిషనర్ గా సంచిత్ గంగ్వార్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా బోర్కడే హేమంత్ సహదేవ్ రావు,కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ గా సందీప్ కుమార్ ఝా, ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్ గా హేమంత్ కేశవ్ పాటిల్, చార్మినార్



జోనల్ కమిషనర్ గా ఎస్ శ్రీనివాస్ రెడ్డి లు బాధ్యతలు చేపట్టారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్లను జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ అభినందించారు.

**వార్డుల పునర్విభజనకు తుది నోటిఫికేషన్**
జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన సంబంధించి తుది నోటిఫికేషన్ ను గురువారం విడుదలయ్యింది. వార్డుల సంఖ్యను 300కు పెంచుతూ నోటిఫికేషన్ జారీ అయింది. జీహెచ్ఎంసీలో ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కు పెంచారు.ప్రస్తుతం 30 ఉన్న సర్కిళ్లను 60కి పెంచారు. జీహెచ్ఎంసీలో కొత్త జోన్లుగా ఉప్పల్, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, శంషాబాద్, గోల్కొండ, రాజేంద్రనగర్ ఏర్పడ్డాయి. సర్కిల్ కార్యాలయాల్లో కొత్త జోన్ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. గోల్కొండ జోనల్ కమిషనర్ కార్యాలయంను అబిడ్స్ లో ఏర్పాటు చేశారు.

# మంగ్రాస్ పల్లి అభివృద్ధికి అండగా ఉంటా

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్, డిసెంబర్ 26, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ను బంట్వారం మండల పరిధిలోని మంగ్రాస్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు, రాజకీయ క్షేత్రంలో గెలుపు ఓటములు సహజమాని ఓడినా గెలిచినా ప్రజలకోసం పనిచేస్తు ప్రజల్లో మమేకమై ఉండాలని, బంట్వారం మండలంలో నూతనంగా గ్రామపంచాయతీగా ఏర్పాటైన మంగ్రాస్ పల్లికి అన్నివిధాలుగా అండగా ఉంటానని, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ రేవంత్ రెడ్డి సారద్యంలో ప్రజా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలు అందకి అందేలా గ్రామస్థాయిలో కృషి చేయాలనీ, మొదటి నుండి ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంగ్రాస్ పల్లి సంపూర్ణ మద్దత్తు ఇచ్చేదని మీ గ్రామ ప్రజలపై ప్రత్యేకమైన ప్రేమ ఉందన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బేగరి నర్సిములు, హనుమంతు, పంజుగుల బాలయ్య, మల్లేశం, రుకుమోద్దిన్, వడ్ల నర్సిములు, కావలి అనంతి, యువ నాయకులు సాయిని లక్ష్మికాంత్ రెడ్డి, నాజీమ్, కావలి జగదీశ్వర్, సాయిని బల్వంత్ రెడ్డి, బేగరి శ్రీనివాస్, కృష్ణ కాంత్, వడ్ల శేఖర్, పంజుగుల నరేందర్, బాల్ రాజు, అంజిలయ్య, బేగరి నరేందర్, పంజుగుల ప్రవీణ్ కుమార్, వడ్ల నగేష్, పీలారం మధు కుమార్, మొద్గుంపురం ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

# మచ్చేందర్‌ను విధుల నుండి తొలగించాలి

**విద్యార్థి సంఘాల డిమాండ్**




**ఆర్మూర్, డిసెంబర్ 26 (జనంసాక్షి):** ఆర్మూర్ బీసీ ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గృహ వార్డెన్ మచ్చేందర్ విద్యార్థులతో కుళాయిలను కడిగించడం, విధుల్లో ఉంటూ పైరవీలు చేస్తున్నందున ఉద్యోగ విధుల నుండి తక్షణమే తొలగించాలని విద్యార్థి సంఘాల నాయకుడు బట్టు శ్రీధర్ అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.ఏలాంటి భద్రత ప్రమాణాలు పాటించకపోవడం,హాస్టల్లో మిగిలిన బియ్యం సైతం పక్కదారి పట్టించడం,మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు అందించకపోవడం హాస్టల్ వార్డెన్‌గా పనితీరు ఘోరంగా ఉందని విమర్శించారు. హాస్టల్ వార్డెన్‌గా విధులు నిర్వహించాల్సిన ప్రభుత్వ ఉద్యోగి, హాస్టల్ సంఘం అధ్యక్షుడిని అంటూ భూ తగాదాలు, సెటిల్మెంట్లు చేస్తూ విధులకు గైర్హాజరు అవుతున్నారని మండిపడ్డారు.విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నటువంటి వార్డెన్ మచ్చేందర్ ను, సహకరిస్తున్న ఏబిసిడిఓ సుజయ్,ఉన్నత అధికారుల పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు నరేందర్,ఎన్ ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదపల్లి అఖిల్,యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగరాజ్,వెంకటేష్,వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# తుంకుంట డివిజన్ పేరు యధాతధంగా కొనసాగించాలి



**శామీర్ పేట్, డిసెంబర్ 26 (జనంసాక్షి):** జిహెచ్ఎంసిలో విలీనమైన మల్కాజిగిరి జోన్ కిసర సర్కిల్ లోని 300 డివిజన్ పేరు తుంకుంట గానే యధా తధంగా కొనసాగించాలని మార్చొద్దని శనివారం రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత శాఖ అధికారులకు, కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వాలని పార్టీలకతీతంగా తుంకుంట నాయకులు, యువకులు, ప్రజలు శుక్రవారం ఏర్పాటు చేసు కున్న ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...? జి హెచ్ ఎంసి ని మహానగర పాలక సంస్థగా మార్చే క్రమంలో ప్రభుత్వం తుంకుంట మున్సిపాలిటీని జి హెచ్ ఎం సి లో విలీనం చేసి మల్కాజిగిరి జోన్ కిసర సర్కిల్ లో 300వ డివిజన్ గా "తుంకుంట"ను ప్రకటించారు. అయితే అభ్యంతరాల స్వీకరణలో భాగ ంగా పలువురు శామీర్ పేట ను 300 డివిజన్ కు పెట్టాలని వినతి పత్రాలు ఇచ్చినట్టు వార్త పత్రికల్లో చూశామని శుక్రవారం 300వ డివిజన్ అని వార్త పత్రికల్లో ప్రచురణ అయ్యిందని తుంకుంట మున్సిపాలిటీ లో విలీనమైన గ్రామం పేరు ఎలా పెడుతారని తుంకుంట పేరుతో మున్సిపా లిటీగా కొన సాగిందని ఇప్పుడు డివిజన్ పేరు మార్చడం ఎంతవరకు సమంజసమని అన్నారు. మేము ఎవరికీ వ్యతిరేకం కాదని తుంకుంట డివిజన్ లోని అన్ని ప్రాంతాలకు కేంద్రంగా తుంకుంట ఉందని అందరికి అనువైన ప్రాంతమని గత ఐదు సంవత్స రాలు మున్సిపాలిటీగా తుంకుంట కొనసాగడమే గాక ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉండడం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఇక్కడే ఉందని దీనికి చారిత్రాక నేపథ్యముందని తుంకుంట డివిజన్ (300) కు కావలసిన అన్ని హంగులు సౌకర్యాలు ఉన్నాయని మార్పులు చేర్పులు చేయొద్దని 300వ డివిజన్ పేరును తుంకుంట గానే యదాతదంగా కొన సాగించాలని సీఎం రేవంత్ రెడ్డిని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెం ట్ ప్రిన్సిపాల్ సెక్రటరీని, ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను, డీసీసీ అధ్యక్షులు వజ్రెష్ యాదవ్ ను, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డిని ఈ సందర్భంగా తుంకుంట పట్టణ ప్రజలు, నాయకులు, యువకులు కోరారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి మధుసూ దన్ రెడ్డి, టి ఆర్ రవీందర్ గౌడ్, రాజు యాదవ్, ఎన్ రవీందర్ గౌడ్, నోముల శ్రీనివాస్ రెడ్డి, ఎం దయానంద్, ఆర్ ప్రవీణ్ గౌడ్, మహేష్ గౌడ్, అర్జున్, ముకేశ్ యాదవ్, సంపత్ గౌడ్, మాజీ ప్రజాప్రతి నిధులు, నాయకులు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# జడ్పీ రేసులో చంద్రప్రియ

- వికారాబాద్ మండలం నుంచి పోటీ చేసే ఛాన్స్
- అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్న చంద్రప్రియ
- వారసురాలి కోసం తెర వెనుక కసరత్తు చేస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

**వికారాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 26 (జనంసాక్షి):** ఈనెల 29వ తేదీ నుంచి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎంపీటీసీ జెడ్పిటిసిల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల వ్యవసాయ సహకార సంఘాల పాలక మండలిని రద్దు చేసింది. జడ్పిటిసి ఎంపిటిసి తోపాటు సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వ ఆలోచన కావచ్చు. అయితే ఈనెల 29 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో కొన్ని బిల్లు లపై చర్చ జరిగే అవకాశం ఉంది. గ్రామపంచాయతీ ఎన్నికల మాదిరిగా ఎంపీటీసీ జడ్పిటిసి పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంది. ఇది ఇలా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కొందరు మాజీ



మంత్రులు తమ వారసులను ప్రజలకు పరిచయం చేయనున్నారు. మాజీ మంత్రి చంద్రశేఖర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా మంత్రిగా పేరు తెచ్చుకున్నారు. ఇటీవల ఆయన వికారాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలనుకున్న జాతీయ ప్రాంతీయ పార్టీల్లో అవకాశం దొరకలేదు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. కానీ వికారాబాద్ జిల్లా లో పాగా వేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఆయన కూతురు డాక్టర్ చంద్రప్రియను స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా డాక్టర్ చంద్రప్రియ అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ మన్ననలు పొందుతున్నారు. వికారాబాద్ మండలం నుంచి డాక్టర్ చంద్రప్రియ జడ్పిటిసిగా పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆమె వికారాబాద్ మండలంలోని పీలారం గ్రామంలో తమ ఓటును నమోదు చేయించు కుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమె అక్కడ ఓటు వేశారు. వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వుడు కావచ్చునని ఊహ గానాలు వినిపిస్తున్నాయి. ఎస్సీ మహిళలకు రిజర్వుడ్ అయితే డాక్టర్ చంద్రప్రియ వికారాబాద్ మండలం నుంచి పోటీ చేసి గెలుపొంది చైర్ పర్సన్ పదవి దక్కించుకోవాలని ప్రయత్నాలు సాగుతున్నాయి. మాజీమంత్రి చంద్రశేఖర్ అధిష్టానం వర్గంతో సన్నిహితంగా ఉంటూ డాక్టర్ చంద్రప్రియ కోసం తన వెనక కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తుంది. అసెంబ్లీ సమావేశాల అనంతరం స్థానిక సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసే అవకాశం ఉన్నందున ఈ ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు తెలుస్తుంది. ఇదే జరుగుతే ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తంగా మారే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ నుంచి మరో ముఖ్య నాయకుడు తన వారసురాలిని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు పరిచయం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వారు నిర్ణయం తీసుకుం టే ఒకే పార్టీలో ఇద్దరు ముఖ్య నేతల మధ్య వారసురాలి కోసం గట్టి ప్రయత్నాలు జరిగే అవకాశం ఉంది.

స్థానిక సంస్థల నోటిఫికేషన్ అనంతరం ఏం జరుగుతుందో వేచి చేద్దాం.

# కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవు

**ఘనంగా సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**


**కాప్రా, డిసెంబర్ 26 (జనంసాక్షి ) :** భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, అమూల్యమైన త్యాగాలు, వర్ణనాతీతమైన సమరశీల పోరాటాలు - ఉద్యమాలతో నిండిన మహోన్నతమైన చరిత్ర సీపీఐ అది అని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్. బోస్ పిలుపునిచ్చారు.సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వివిఎస్ బోస్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ కాన్పూర్లో ఆవిరవించినప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి చట్టసభల్లో కార్మికుల కర్షకులకు చట్టాలు చేసినటువంటి ఘనత సిపిఐ పార్టీకి ఉన్నది అన్నారు. దేశ స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాట నిర్వహించి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందడం జరిగిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగింది అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించడంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర వహించినది అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం వారి హక్కుల కోసం నిరంతరం ప్రజల పక్షాన కార్మికుల కర్షకుల పక్షాన పోరాటలు చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే నెల జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే శతయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కమ్యూనిస్టు నాయకులు




కార్యకర్తలు కార్మికులు కర్షకులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా, లక్ష్మీ నారాయణ,రాఘవేంద్రరావు, నర్సింహారావు,ఏఐఎస్ఎఫ్ నేతలు మహేష్, అజీమ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ టైర్ పంక్చర్!

- గజ్వేల్ నియోజకవర్గంలోనే సర్పంచ్‌లు గెలవలేదు
- కేసీఆర్‌కు అందుకే గుబులు పట్టుకుంది
- మంత్రి వివేక్ వెంకటస్వామి ఎద్దేవా



**మెదక్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ టైర్ పంక్చర్ అయ్యిందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అందుకే కేసీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మెదక్ జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి.. గజ్వేల్ లో తొంబైకి పైగా స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచారని అన్నారు. దీంతో కేసీఆర్ గుండెల్లో గుబులు మొదలైందని ఎద్దేవా చేశారు. ఓటమిని భరించలేక తోలు తీస్తా అని కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలకు దిగుతున్నారని అన్నారు. కేసీఆర్ తనను గెలిపించిన గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టించుకోలేదు కానీ తోలు తీస్తాడంట. గతానికంటే ఎక్కువగా దుబ్బాక లో 56 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందని అన్నారు. సిద్దిపేటలో సర్పంచ్ క్యాండిడేట్ దొరకడమే కష్టంగా ఉండేది.. కానీ ఇప్పుడు ప్రతి స్థానంలో అభ్యర్థిని పెట్టాం కొన్ని గెలిచాం అన్నారు. కార్యకర్తల కష్టం వల్లే ఇన్ని స్థానాలు గెలుపొందాం అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పథకాలపై ప్రజలలో మంచి స్పందన ఉందన్నారు. పార్టీ శ్రేణులు ప్రజల్లో ఉండి వారి కష్టాలు, సమస్యలు తెలుసుకోండి. అప్పుడే నాయకుడికి ప్రజలకు మధ్య బాండింగ్ ఏర్పడుతుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎక్కువ నిధులు , ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వమని ముఖ్యమంత్రి కోరానని అన్నారు. జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు బలం లేదు అన్నారు.. ఇరవై వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందాం. గెలిచిన సర్పంచులందరినీ ముఖ్యమంత్రితో కలిపిస్తా.. మీ శ్రమ గొప్పది.. కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ సర్పంచ్ ఎన్నికల్లో చూపించారని వారిని అభినందించారు.

# మాది కుటుంబం మధ్య గొడవే.. ఎప్పటికైనా సొంతింటికి వెళ్లాల్సిందే!

- ఢిల్లీ నాయకత్వం పిలుపుకోసం ఎదురు చూస్తున్నా
- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్



**హైదరాబాద్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** ఎమ్మెల్యే రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. ఎప్పికైనా సొంతింటికి వెళ్లక తప్పదని చెప్పారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి, ఒక అన్నయ్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోతే.. ఏదో ఒక రోజు అతను ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుందన్నారు. అలాగే తాను కూడా ఈ రోజు కాకపోయినా రేపైనా తన ఇంటికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. అయితే ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనంటూ దాటవేశారు. తాను బీజేపీకినిజమైన సైనికుడిని అని తెలిపారు. ఢిల్లీ లేదా రాష్ట్ర నాయకులు తనను పిలిచిన రోజున తిరిగి పార్టీలోకి వస్తానని తేల్చి చెప్పారు. ఇంతకు ముందు కూడా తాను ఇదే అభ్యర్థన చేశానని.. ఇప్పుడు కూడా అదే అభ్యర్థన చేస్తున్నానని చెప్పారు. అసెంబ్లీలో స్వేచ్ఛ కల్పించాలని, ప్రతి ఎమ్మెల్యే, ప్రతి ఎంపీకి వారి నియోజకవర్గంలో స్వేచ్ఛ ఇవ్వాలని.. అప్పుడే బీజేపీ భవిష్యత్తులో అధికారంలోకి రాగలదని రాజాసింగ్ అన్నారు. ఈరోజు కాకపోయినా రేపైనా తనకు ఢిల్లీ పెద్దల నుండి లేదా రాష్ట్ర పెద్దల నుంచి పిలుపు వస్తుందని ఖచ్చితంగా తెలుసని చెప్పారు. వారి నుంచి ఫోన్ వస్తే.. తాను ఒకటే ఒక రిక్వెస్ట్ చేస్తానని అన్నారు. తమకు పార్టీ పెద్ద నాయకులు నుంచి స్వేచ్ఛ ఇవ్వండి అని కోరతానని చెప్పారు. అలా స్వేచ్ఛ ఇచ్చిన తర్వాత.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో తాము ఏ విధంగా యుద్ధం చేస్తామో అంతా చూస్తారని రాజాసింగ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కొంతకాలం క్రితం బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఏ పార్టీలో చేరకుండా ఒంటరిగానే ఉన్నారు. అయితే ఇటీవల ఆయన తిరిగి మళ్లీ బీజేపీలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఈ విషయమై ఆయన..పార్టీ అగ్రనేతలతో చేసిన చర్చలు సఫలమైనట్లు కూడా తెలుస్తోంది. నెల రోజుల్లో ఆయన కాషాయ కండువా కప్పుకోవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజాసింగ్ వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి.

# వివాహితకు వేధింపులు

- వ్యక్తిని చెప్పలతో కొడుతూ పోలీసులకు అప్పగింత



**నిజామాబాద్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** వివాహితను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాన్సువాడలో ఓ మహిళను ఏనుగు రవీందర్ రెడ్డి ప్రధాన అనుచరుడైన దేవేందర్ రెడ్డి కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈ విషయం సదరు మహిళ ఆమె భర్తకు చెప్పడంతో దేవేందర్ రెడ్డికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ క్రమంలో దేవేందర్ రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీతో పాటు లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. బాన్సువాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తున్న మహిలను దేవేందర్‌రెడ్డి వేధింపులకు గురి చేస్తున్నాడు. నెల రోజులుగా దేవేందర్‌రెడ్డి వేధింపులు భరించలేక సదరు మహిళ తన భర్తకు విషయం చెప్పింది. గురువారం కూడా మహిళను దేవేందర్‌రెడ్డి వేధిస్తుండగా ఆమె భర్త అక్కడికి చేరుకొని అతడిని పట్టుకున్నాడు. తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన దేవేందర్‌రెడ్డిని దవాఖాన నుంచి నడిరోడ్డుపై చెప్పులతో కొడుతూ పోలీసు స్టేషన్ వరకు తీసుకెళ్లి, పోలీసులకు అప్పగించాడు. బాధితురాలిని, ఆమె భర్తను కాంగ్రెస్ నాయకుడు బుజ్జగించే ప్రయత్నం చేసినా ఫలితంలేకపోయింది. సాయంత్రం బాధిత కుటుంబ సభ్యులు పోలీసుస్టేషన్‌కు వెళ్లినట్టు సమాచారం.

## వేయిస్తంభాల గుడిని సందర్శించిన అడ్వకేట్ జనరల్



**హనుమకొండ, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరస్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వారి సతీమణి బంధువులతో కలిసి సందర్శించారు. వారికి ఆలయమర్యాదలతో స్వాగతం పలికి ఉత్తిష్టగణపతికి దర్శనం అనంతరం రుద్రేశ్వరస్వామికి వారి గోత్రనామాలులతో లఘు రుద్రాభిషేకం నిర్వర్తింపజేసి ఆలయ నాట్యమండపంలో ఆలయ కార్య నిర్వహణాధికారి డి.అనిల్‌కుమార్ తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. వేదఆశీర్వచనం నిర్వర్తించి ఆలయప్రాశిస్తాన్ని ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేందర్‌శర్మ వారికి వివరించారు. సూర్య, విష్ణు ఆలయాల చరిత్ర నాట్యమండపం, స్తంభాలపై వెంట్రుక పట్టే అటువంటి రంధ్రాలు, జిట్టెడు ఆంజనేయ స్వామి, తలకిందులచాప తలకిందుల మనిషి, అష్టదిక్పాలకులు గాయత్రిమాత, కళ్యాణ మండపం విశేషాలను వారికి వివరించారు. వారు అద్భుతమైన శిల్పకళా అని తెలంగాణ రాష్ట్రంలో ఉండడం మనకు గర్వకారణమన్నారు. కాకతీయులు భారత సంస్కృతిని సాంప్రదాయాన్ని ప్రతిబింబించేవిధంగా అద్భుత శిల్పకలని అందించారని ఆయన పేర్కొన్నారు. వారసత్వ సంపదలను సమాజం కాపాడుకోవాలన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్‌శర్మ, సందీప్‌శర్మ, మణికంఠశర్మ ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలను నిర్వర్తించారు. వారికి ఆలయ సిబ్బంది మధుకర్, రజిత,రామకృష్ణ సేవలందించారు. సెలవుదినం కావడంతో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చారు.

# వంతెన నిర్మాణ పనుల్లో అలసత్వం

- గడువులోగా వంతెన పూర్తికాకపోతే పైనుంచి దూకుతా
- కాంట్రాక్టర్‌ను బెదిరించిన అధికారి



**లక్నో (జనంసాక్షి) :** వంతెన నిర్మాణం పనులపై ప్రభుత్వ ఉన్నతాధికారి ఆగ్రహం వ్యక్తం చేశాడు. గడువులోగా నిర్మాణం పూర్తికాకపోతే ఆ కాంట్రాక్టర్‌తో కలిసి వంతెన పైనుంచి దూకుతానని బెదిరించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని లలిత్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జాతీయ రహదారి 44లోని కైల్‌గువాన్ కూడలి వద్ద ఓవర్ బ్రిడ్జీని నిర్మిస్తున్నారు. అయితే మూడేళ్లుగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. దీంతో వాహనాలు పక్క నుంచి మళ్లడంతో ప్రతిరోజూ హైవేపై గంటల తరబడి ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నది. ఈ నేపథ్యంలో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. శుక్రవారం ఉదయం డివిజనల్ కమిషనర్ విమల్ కుమార్ దూబే తన సిబ్బందితో కలిసి ఆ వంతెన వద్దకు చేరుకున్నారు. పనులను తనిఖీ చేశారు. కాంట్రాక్టర్‌ను కూడా పిలిపించారు. వంతెన నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారని అడిగారు. అయితే ఆ పనుల పూర్తిపై కాంట్రాక్టర్ స్పష్టత ఇవ్వలేదు. దీంతో జనవరి 15 నాటికి వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారి విమల్ కుమార్ దూబే ఆదేశించారు. జనవరి 15న తాను మళ్ళీ వచ్చి తనిఖీ చేస్తానని తెలిపారు. అప్పుడు వంతెన పని అసంపూర్తిగా కనిపిస్తే తాను కారు దిగి కాంట్రాక్టర్‌తో పాటు వంతెన పైనుంచి దూకుతానని ఆయన హెచ్చరించారు. మరోవైపు ఝాన్సీలోని గ్వాలియర్ రోడ్డులో కూడా ఇలాంటి ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్నదని ఆ అధికారి తెలిపారు. డిసెంబర్ 30 నాటికి పని పూర్తి కావాలని ఆ కాంట్రాక్టర్‌కు అల్టిమేటం ఇచ్చినట్లు చెప్పారు. ఆ గడువు నాటికి పని పూర్తి కాకపోతే ఆ వంతెనపై నుంచి దూకుతానని బెదిరించినట్లు ఆయన వెల్లడించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు

- ప్రేమించి పెళ్లి చేసుకున్నా.. నిత్యం అనుమానమే
- పెట్రోల్ పోసి భార్యకు నిప్పటించిన దుర్మార్గుడు



**హైదరాబాద్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలోని నల్లకుంటలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను అనుమానంతో ఓ కిరాతకుడు దారుణంగా హత్య చేశాడు. అది కూడా పిల్లల ముందే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. భార్యపై విచక్షణారహితంగా దాడి చేయడమే కాకుండా ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో తీవ్రంగా గాయపడిన మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. అడ్డువెళ్లిన కూతురును కూడా మంటల్లోకి తోయగా ఆమె తృటిలో తప్పించుకుంది. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. నల్గొండ జిల్లా హుజురాబాద్‌కు చెందిన దంపతులు వెంకటేశ్, త్రివేణి నల్లకుంటలో నివాసం ఉంటున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వీరికి ఓ కూతురు, కుమారుడు ఉన్నారు. అయితే ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను వెంకటేశ్ తరచూ అనుమానిస్తుండే వాడు. ఈ విషయంపై భార్యను తీవ్రంగా వేధించేవాడు. వారి మధ్య తరచూ గొడవలు జరిగేవి. తాజాగా భర్త వేధింపులు తాళలేక భార్య త్రివేణి పుట్టింటికి వెళ్లింది. దీంతో అక్కడికి వెళ్లిన వెంకటేశ్.. తాను మారానని, ఇకపై బాగా చూసుకుంటానంటూ నమ్మించి త్రివేణిని హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు. అయితే తీసుకొచ్చిన కొద్దిరోజులకే ఆమెను అతి దారుణంగా చంపేశాడు. ఎప్పటిలాగే అనుమానంతో భార్యతో గొడవకు దిగి విచక్షణ మరిచి ఆమెపై దాడి చేశాడు. అంతటితో ఆగకుండా త్రివేణిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అడ్డుకున్న కూతురినీ మంటల్లో తోసేసిన వెంకటేశ్ అక్కడి నుంచి పరారయ్యాడు. అరుపులు, కేకలు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసి ఇద్దరినీ స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే త్రివేణి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కూతురు స్వల్పగాయాలతో బయటపడింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలించారు. కేవలం 12 గంటల్లోనే వెంకటేశ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. . బాగా చూసుకుంటానని నమ్మించి తమ కుమార్తెను ఇలా దారుణంగా చంపేశాడంటూ త్రివేణి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అనుమానంతో భార్యను హత్య చేసి భర్త జైలు పాలవడంతో.. ఇద్దరు చిన్నారులు అనాథలుగా మిగిలిపోయారు. తల్లి కోసం చిన్నారులు విలపిస్తున్న తీరు అక్కడి వారిని తీవ్రంగా కలిచివేసింది.


# రాజకీయ ముసుగులో రౌడీయిజం సహించం

- రప్పారప్పా అంటూ జంతుబలులు..రక్తాభిషేకాలా
- ఇలాంటి దుర్మార్గాలను సహించబోం
- జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభంలో చంద్రబాబు



**తిరుపతి, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** హత్య చేసే వారికి పోస్ట్‌మార్టం తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో చేసే నేరాలు అంగీకరించేది లేదన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హయాంలో మళ్ళీ రౌడీయిజం పెరిగిందని... అదే సరైనదని ఇంకా వాళ్ళు నమ్ముతున్నారని మండిపడ్డారు. రప్పా రప్పా... అని పోస్టర్‌లు వేసి బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు. జంతువులను బలి ఇచ్చి, ఆ రక్తంతో పోస్టర్‌పై రక్తాభిషేకం చేయడం చూశానని.. ఇష్టారాజ్యంగా చేస్తే, ఎవరినీ వదిలి పెట్టను అంటూ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు చెలరేగిపోతున్నారని.. దీన్ని అంగీకరించమని స్పష్టం చేశారు. అది ఆమోదయోగ్యం కాదన్నారు. కూటమి వాళ్ళు చేయరని.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంతా అప్రమత్తంగా ఉండాలని.. టీటీడీ, పోలీసులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. తిరుపతిని నేరాలు లేని సిటీగా చూడాలని... తిరుపతి ఒక ఫ్యూచర్ సిటీ అంటూ వెల్లడించారు. ఇక్కడ నోరు పారేసుకున్న, ఇష్టారాజ్యంగా చేసినా వదిలిపెట్టనని వార్న్ చేశారు. ఇక్కడే పుట్టిన తనకు, ఇక్కడి అన్ని విషయాలు తెలుసన్నారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఉండే ప్రాంతమని... ఈ ప్రాంత పవిత్రత కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఇక్కడ కుప్పిగంతులు వేయాలనుకున్నా వారి ఆటలు సాగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## మన్మోహన్ సింగ్‌కు సిఎం రేవంత్ నివాళి



**హైదరాబాద్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మొదటి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఘనంగా నివాళి అర్పించారు. మన్మోహన్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి సిఎం తదితరులు నివాళులు అర్పించారు. ఈ క్రయక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డిలు ఉన్నారు.

## గుజరాత్ కచ్‌లో స్వల్ప భూ ప్రకంపనలు

**గాంధీనగర్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** గుజరాత్‌లోని కచ్ జిల్లాలో భూ ప్రకంపనలు సంభవించాయి. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ప్రకంపనలు వచ్చాయి. ఈ భూ ప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.4 గా నమోదు అయింది. ఈ మేరకు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. ఈ భూ ప్రకంపల కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. 23.65 డిగ్రీల నార్త్ లాటిట్యూడ్, 70.23 ఈస్ట్ లాంగిట్యూడ్ మధ్య 10 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలు సంభవించిన వెంటనే ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ప్రకపంనల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం అందలేదని ఉన్నతాధికారులు వివరించారు. మరోవైపు ఈ కచ్ జిల్లాలో తరచూ భూ ప్రకంపనలు సంభవిస్తున్న సంగతి తెలిసిందే. కానీ స్వల్ప భూ ప్రకంపనలతో ఇక్కడ భూకంపాలు సంభవిస్తున్నాయి. 2001లో గుజరాత్‌లో భారీ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోగా.. లక్షలాది మంది గాయపడ్డారు. ఈ వరుస భూప్రకంపనల కారణంగా.. స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## కేజీబీవీ విద్యార్థినికి అస్వస్థత

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీలో(ఐఉఃఎ బబీబీటవనిబి) 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని భాను గురువారం స్వల్ప అస్వస్థతకు గురైంది. విషయం గమనించిన పాఠశాల నిర్వాహకులు బాలిక కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి దవాఖానలో చికిత్స చేయించి ఇంటికి పంపించారు. విద్యార్థికి డైజేషన్ కాకపోవడంతో స్వల్ప అస్వస్థతకు గురైనట్లు తెలిపారు. అయితే ఇంటికి వెళ్లాక కూడా మళ్లా అస్వస్థతకు గురికాగా.. కుటుంబ సభ్యులు నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించి చికిత్స చేయించగా.. శ్వాస సంబంధ వ్యాధిగా వైద్యులు గుర్తించారు. కాగా, గురువారం ఉదయం అల్పాహారంలో బోండాలు తినడంలో ముగ్గురు విద్యార్థినులు అస్వస్థతకు గురైనట్లు సోషల్ మీడియాతోపాటు, కొన్ని దినపత్రికల్లో వచ్చిన వార్తపై శుక్రవారం కలెక్టర్ సంతోష్ స్పందించారు.

# అమ్మ పిలిచే.. బిడ్డ వచ్చే..

### ఇద్దరు కలిసి మురిసె!

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** అమ్మ పులి పిలిచే,, బిడ్డ పులి వచ్చె రెండు కలిసి ఆనందంగా మురిసిపోయిన దృశ్యం మధ్యప్రదేశ్ అడవిలో కనువిందు చేసింది. వివరాల్లోకి వెళ్తే,,, అనగనగా ఓ చిట్టడవి ఆ అడవిలో ఎన్నో క్రూర మృగాలు జీవిస్తుంటాయి. పిల్లలకు ఆహారం తెచ్చేందుకు వేకువ జామునే పులి తల్లి తన బిడ్డను గుహలో దాచి పెట్టి వేటకు వెళ్ళింది. తిరిగి సాయంత్రం సమయంలో గూహ దగ్గరికి చేరుకునే సమయంలో బిడ్డా నేను వచ్చా బయటికి రా అని పులి తల్లి తన బిడ్డకు గాండ్రింపు చేసింది. అంత సేపు తల్లి కోసం ఎదురు చూస్తున్న పులి బిడ్డ అమ్మ పిలుపు విని హుషారుగా గూహలోంచి బయటకు వచ్చి అమ్మ పక్కకు చేరింది. అమ్మా, బిడ్డలు ఇద్దరు కలిసి ఎంతో మురిసిపోతు గూహాలోకి వెళ్తున్న ఈ అద్భుతమైన దృశ్యాన్ని ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ మధ్యప్రదేశ్‌లో ఉన్న "కన్హా" టైగర్ ఫారెస్ట్ బంధించాడు.





Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370